ఈనాడు
విజయనగరం

గురువారం 31 ఆగస్టు 2017 | 16 పేజీలు

రుసుం కట్టేస్తే భూమి మీదే...!

15 లో

- 500 గజాల్లోపు ఆక్రమిత స్థలాల క్రమబద్ధీకరణకు మార్గదర్శకాలు
- 100 గజాల్లోపు నిర్మాణాలైతే చెల్లించాల్సిన పనే లేదు
- పాత నిబంధనల్ని సడలిస్తూ కొత్తగా ఉత్తర్వు సంఖ్య 388 విడుదల
- 2014 జనవరి 1 లోపు శాశ్వత నిర్మాణాలుంటేనే అవకాశం

నిరుప్రయోగం

- చాలీచాలని పరికరాలు
- ఆచరణాత్మక విద్యకు దూరమవుతున్న విద్యార్థులు

న్యూస్‌టుడే పరిశీలన

కథనం 3లో

వర్ష బీభత్సం

- ఎస్.కోట పట్టణాన్ని ముంచెత్తిన వరద
- 9.56 సెం.మీ. వర్షపాతం నమోదు
- పొంగి పొరలిన పుణ్యగిరిగెడ్డ
- కుల్లుకోనేరుకు గండి
- విశాఖ-అరకు రోడ్డులో మోకాలిలోతు నీరు

16 లో



జలమయం
ఎస్.కోట గాంధీనగర్ రోడ్డుపై నీరు



నిలిచిన రాకపోకలు
పందిరప్పన్న కూడలి సమీపంలో విశాఖ-అరకు రోడ్డుపై కూలిన భారీవృక్షం



విద్యా శాఖలో గందరగోళం

నచ్చినట్లు సర్దుకుంటున్నారు..

విజయనగరం అర్బన్, న్యూస్‌టుడే

విద్యాశాఖలో సర్దుబాటు ప్రక్రియ ఏటా జరుగుతున్నదే. పాఠశాలల్లో ఎక్కువ ఉపాధ్యాయులుంటే వారిని తక్కువున్న చోటికి తీసుకొచ్చి తాత్కాలిక ప్రాతిపదికన ప్రక్రియ ముగిస్తారు. విద్యాశాఖలో క్షేత్రస్థాయిలో ఈ ప్రక్రియ ఇప్పటికే ప్రారంభమైంది. డిసెంబరు, జనవరి నెలల్లో జరిగేది. ఈ విద్యాసంవత్సరంలో పదోతరగతి ఫలితాల నేపథ్యంలో ముందుగానే మేల్కొన్నారు. బదిలీ జరిగిన వారికి రిలీవ్ చేయకుండా సర్దుబాటు చేయడంతో కొందరికీ నష్టం వాటిల్లుతోంది. పూలింగ్‌లో ఉన్న వారిని పదోన్నతి (అప్‌గ్రెడేషను) పోస్టులు, పాఠశాల సహాయకుల పోస్టుల్లో ఉన్నచోట ఇప్పుడు ఖజానాల్లో జీతాల బిల్లులకు అవరోధంగా మారడంతో ఉపాధ్యాయులు గగ్గోలు పెడుతున్నారు. ఉన్నత పాఠశాలలకు (మిగతా 15వ పేజీలో)

రెండు కేజీబీవీల్లో ఇంటర్ విద్య

- విజయనగరం, గజపతినగరం నియోజకవర్గాలకు చెరొకటి కేటాయింపు
- ఈ విద్యాసంవత్సరంలోనే ప్రవేశాలు

విజయనగరం అర్బన్, న్యూస్‌టుడే: జిల్లాలో రెండు కేజీబీవీల్లో ఇంటర్‌విద్య అమలుకు ప్రభుత్వం అనుమతిచ్చింది. విజయనగరం, గజపతినగరం నియోజకవర్గంలో ఏర్పాటుకు చర్యలు తీసుకోవాలని బుధవారం మంత్రి గంటా శ్రీనివాసరావు దూరదృశ్య సమావేశంలో సర్వశిక్షఅభియాన్ అధికారులకు సూచించారు. విజయనగరం కేజీబీవీలో అమలుకు ఇప్పటికే ఎమ్మెల్యే మీసాల గీత ఆమోదం తెలిపారన్నారు. గజపతినగరం నియోజకవర్గంలో మరుపల్లి, బొండపల్లి, దత్తిరాజేరు (షికారుగంజి), గంట్యాడ మండలాల్లో ఎక్కడో ఒకచోట స్థానిక ఎమ్మెల్యే అనుమతి తీసుకుని ఏర్పాటుకు (మిగతా 15వ పేజీలో)

భారత్ విద్యశ్రీ పురస్కారానికి ఎంపిక



మోహనరావు

చీపురుపల్లి, న్యూస్‌టుడే: చీపురుపల్లి బాలుర ఉన్నత పాఠశాలలో సాంఘికశాస్త్రం ఉపాధ్యాయునిగా పనిచేస్తున్న వావిలపల్లి మోహనరావును తూర్పుగోదావరి జిల్లా ఆత్రేయపురం మండలానికి చెందిన భారత్ టాలెంట్ అసోసియేషన్ భారత్ విద్యశ్రీ అవార్డు-17కు ఎంపిక చేసింది. విద్య, సామాజిక రంగంలో చేస్తున్న సేవలకు గాను ఈ అవార్డుకు ఆయన్ను ఆ సంస్థ ఎంపిక చేసింది. సెప్టెంబరు 3న ఆత్రేయపురంలో ఏర్పాటు చేసే ఉపాధ్యాయ దినోత్సవ కార్యక్రమంలో మోహనరావుకు సంస్థ ప్రతినిధులు ఈ అవార్డును ప్రదానం చేయనున్నారు. దీంతో ఆయన్ను చీపురుపల్లికి చెందిన ఉపాధ్యాయులు, స్థానికులు అభినందించారు.

కాళ్లు కదలవు.. చేతులు కదపలేం

● త్రిచక్రసైకిళ్లపై దివ్యాంగుల అసంతృప్తి ● మోటారు వాహనాలు ఇస్తే ప్రయోజనం



దివ్యాంగుల సంక్షేమశాఖ పంపిణీ చేసిన మూడు చక్రాల సైకిళ్లతో లబ్ధిదారులు

న్యూస్‌టుడే, పార్వతీపురం

'ప్రస్తుతం దివ్యాంగుల సంక్షేమశాఖ ఇస్తున్న ట్రైసైకిళ్లు కాళ్లు లేనివారికి నడిపించేవిగా లేవు. ఇవి ఎంత మాత్రం వినియోగానికి పనిరావు. చేతితో చక్రాన్ని తిప్పితే.. ముడుకులు సీటు వెనుక భాగానికి తగిలి కాయలు కాసేస్తున్నాయి. వీటిని మార్చండ'ంటూ కొన్ని రోజుల క్రితం కలెక్టరుకు ఫోను ఇన్ కార్యక్రమంలో పార్వతీపురానికి చెందిన ఒక దివ్యాంగుడు విన్నవించుకున్నాడు.

దివ్యాంగుల సంక్షేమశాఖ ఆధ్వర్యంలో సోమవారం పార్వతీపురంలో త్రిచక్రసైకిళ్లను పంపిణీ చేశారు. ఇవి దివ్యాంగులకు ఉపయోగపడేది తక్కువేనని వాటిని స్వీకరించేందుకు వచ్చిన లబ్ధిదారులు పెదవి విరిచారు. గతంలో ఇచ్చిన సైకిళ్లు ప్రయోజనకరంగా ఉండేవని వారు అభిప్రాయపడుతున్నారు. మోటారుసాయంతో నడిచే వాహనాలు ఇస్తే.. కొంత ప్రయోజనకరంగా ఉంటాయని చెబుతున్నారు. విశాఖపట్నంలో దివ్యాంగులకు అక్కడి పార్లమెంటు సభ్యుని సహకారంతో మోటారుతో నడిచే త్రిచక్రవాహనాలు అందించారని గుర్తు చేస్తున్నారు. అటువంటి కార్యక్రమం ఇక్కడ చేపడితే.. బావుంటుందని దివ్యాంగులైన లబ్ధిదారులు ఆశాభావం వ్యక్తం చేస్తున్నారు. త్రిచక్రసైకిళ్ల పంపిణీకి లక్షలాది రూపాయలు ఖర్చుపెడుతున్నా వీటిపై దివ్యాంగుల్లో అసంతృప్తి మిగిలే ఉంటుంది.

చిన్నపిల్లల కొలతతో తయారవుతున్నాయా?

ఇప్పుడు అందిస్తున్న త్రిచక్ర సైకిళ్లు చదువుకుంటున్న దివ్యాంగులైన పిల్లల నిమిత్తం రూపొందించిన కొలతలతో తయారుచేసినవని లబ్ధిదారులు అభిప్రాయపడుతున్నారు. దీనివల్ల సైకిలును ముందుకు నడిపేందుకు చేతితో చక్రాన్ని తిప్పితే.. మోచేతులు సీటుకు, సీటువెనుక భాగానికి తగులుతున్నాయని వారు ఫిర్యాదు చేస్తున్నారు. ఇదే విషయం కలెక్టరు దృష్టికి ఓ లబ్ధిదారుడు తీసుకువెళ్లారు. పార్వతీపురం డివిజను పరిధిలోని నాలుగు నియోజకవర్గాల్లో దివ్యాంగులకు పంపిణీచేసిన 198 త్రిచక్రసైకిళ్లు కూడా ఇదే తరహాలో ఉన్నాయి. ఏమాత్రం వేగం పెంచినా సైకిళ్లు ప్రమాదానికి గురవుతాయని అంటున్నారు. ఈ విషయాన్ని గతంలోనే అధికారులకు తెలిజేసినా.. అటువంటివే అందిస్తున్నారని లబ్ధిదారులు అసంతృప్తి చెందుతున్నారు. ఈవిషయాలను దివ్యాంగుల సంక్షేమశాఖాధికారుల దృష్టికి తీసుకువెళ్లే ప్రయత్నం చేసిన వారు పట్టించుకున్న దాఖలాలు లేవు.

చేతులకు దెబ్బలు తగులుతున్నాయి



ఈ ట్రైసైకిళ్లు నడిపితే చేతి ముడుకులు దెబ్బతింటున్నాయి. చేతితో చక్రాన్ని తిప్పిన ప్రతీసారి మోచేతికి రెండు దెబ్బలు తగులుతున్నాయి. ఇటువంటి వాహనాలు ఇస్తుండడం వల్ల ఇబ్బందులు తప్పడంలేదు. గతంలోనే ఈ విషయాన్ని అధికారుల దృష్టికి తీసుకువెళ్లాం. అయినా.. వాహనాలు మారడంలేదు.

- అసిరినాయుడు, దివ్యాంగుడు

పడిపోయే ప్రమాదం ఉంది



ఈ సైకిళ్లపై వెళ్తే కొద్దిపాటి వేగానికే అదుపుతప్పి పడిపోయే పరిస్థితి ఉంది. ఇవి పెద్దలకు సరిపడే కొలతల్లో లేవు. మార్పు చేయాలని అధికారులకు కోరాం. యంత్ర సాయంతో నడిచే వాహనాలు ఇవ్వాలని విన్నవించాం. వస్తాయని చెబుతున్నారు. ప్రస్తుతం ఇస్తున్న ట్రైసైకిళ్లకు నిధులు ఖర్చు తప్ప ఉపయోగం తక్కువే. అధికారులు పునరాలోచన చేయాలి.

- పోలాచారి, కొమరాడ

అధిక ధరలకు ఇసుక విక్రయిస్తే చర్యలు

గొల్జాం, మార్లాపల్లి(లక్కవరపుకోట), న్యూస్‌టుడే: గృహాలు, మరుగుదొడ్ల నిర్మాణాలలో ఇసుక సమస్య కనిపిస్తుందని, అధిక ధరలు వసూలు చేస్తున్నారని, ఇదే రీతిన ఇష్టారాజ్యంగా వ్యవహరిస్తే కఠిన చర్యలు తీసుకుంటామని కలెక్టరు వివేక్‌యాదవ్ హెచ్చరించారు. బుధవారం ఆయన అదనపు సంయుక్త కలెక్టరు నాగేశ్వరరావు, గృహనిర్మాణ శాఖ సంచాలకులు రమణమూర్తితో కలిసి మండలంలోని గొల్జాం, మార్లాపల్లి గ్రామాల్లో పర్యటించారు. గొల్జాంలో నిర్మించిన శ్మశానవాటిక పనులు పరిశీలించి ఆవరణలో మొక్కలు నాటారు. మార్లాపల్లిలో గృహ నిర్మాణాలు, మరుగుదొడ్ల నిర్మాణాలు పరిశీలించారు. గృహాలు, మరుగుదొడ్ల నిర్మాణాలకు ఇసుక సమస్య వేధిస్తుందని, వాహనదారులు ఇష్టారాజ్యంగా డబ్బులు వసూలు చేస్తున్నారని గ్రామస్థులు పలువురు ఆయన దృష్టికి తీసుకెళ్లారు. ఈ విషయమై ఆయన తహసీల్దారు జె.రాములమ్మ, డీఈఈ గౌరీశంకర్, ఎంపీడీఓ జీవీ రమణమ్మను ప్రశ్నించారు. ఇంత ఎక్కువగా డబ్బు వసూలు చేస్తే కఠిన చర్యలు తీసుకోవాలని సూచించారు. ఇదే పద్ధతి కొనసాగితే ఇసుక రేవుల వద్దకు అటువంటి వాహనాలు మరి వెళ్లవని హెచ్చరించారు. వాహనదారులు ఇష్టారాజ్యంగా వ్యవహరిస్తే కఠిన చర్యలు తీసుకుంటామన్నారు. గ్రామానికి ముఖద్వారం వద్ద, ఇళ్లముందు, రోడ్డుకి ఇరువైపులా మొక్కలు నాటాలని సూచించారు. పలు శాఖల అధికారులు, జడ్పీటీసీ సభ్యుడు కరెడ్ల ఈశ్వరరావు, సర్పంచి గోగాడ సత్యం పాల్గొన్నారు.



మార్లాపల్లిలో ఇళ్ల నిర్మాణాల గురించి డీఈఈని వివరాలు అడుగుతున్న కలెక్టరు

ఐటీడీఏ పరిధిలోని పలు పాఠశాలలను పరిశీలించగా..

● గుమ్మలక్ష్మీపురం మండలం కేడీ కాలనీ ఆశ్రమ పాఠశాలలో 352 మంది విద్యార్థులు ఉన్నారు. మైక్రోస్కోప్ ఒకటి ఉన్నా పనిచేయడంలేదు. రసాయనాలు లేవు. స్టాండ్లు ఒక్కటీ లేదు. గాజు గ్లాసులు పాడైపోయాయి. ఏడేళ్ల కిందట కొనుగోలు చేసిన పరికరాలు పూర్తిగా పాడై కనిపిస్తున్నాయి. దర్శనమిస్తున్నాయి. శిథిలావస్థకు చేరిన గదిలో ప్రయోగ పరికరాలు ఉంచారు.

● కొమరాడ మండలం కెమిశీల ఆశ్రమ పాఠశాలలో ప్రయోగ పరికరాలు పూర్తిగా లేవు. చినఖేర్జిల పాఠశాలకు ఏడేళ్ల కిందట పరికరాలు అందజేసినప్పటికీ కానరావడంలేదు. గతంలో పనిచేసిన ఉపాధ్యాయుడు సొంత నిధులతో కొనుగోలు చేసిన పరికరాలనే వినియోగిస్తున్నారు. కొమరాడ ఆశ్రమపాఠశాలలో ప్రయోగ పరికరాలు పూర్తిగా లేవు.

● జియ్యమ్మవలస గిరిజన సంక్షేమ ఆశ్రమ పాఠశాలలో 100 మంది విద్యార్థులు ఉన్నారు. ప్రయోగపరికరాలు కొనుగోలు చేయకపోవడంతో బోర్డులపైనే బోధన సాగుతోంది. ప్రత్యేక గదులు కూడా లేవు. దీంతో విద్యార్థులకు ప్రయోగాలపై అవగాహన కొరవడుతుంది. వనజ ఆశ్రమ పాఠశాలలో ప్రయోగశాలకు ప్రత్యేకంగా గది లేదు. శుద్ధజల పరికరం ఉన్న గదిలోనే నిర్వహిస్తున్నారు. రసాయనాలు, ప్రయోగ పరికరాలు పూర్తిస్థాయిలో లేవు.

● సాలూరు మండలం మామిడిపల్లి బాలికల ఆశ్రమ పాఠశాలలో ప్రయోగశాలే లేకపోవడం శోచనీయం. కనీసం ఒక్క పరికరం కూడా సమకూర్చలేదు. దీంతో విద్యార్థులకు విషయ పరిజ్ఞానం కొరవడుతుంది. రసాయనశాస్త్రం ఉపాధ్యాయులు లేకపోవడంతో గణిత ఉపాధ్యాయురాలే బోధిస్తున్నారు. కొత్తవలసలో పదేళ్లకిందట కొనుగోలు చేసిన పరికరాలనే వినియోగిస్తున్నారు. కురికుట్టి ఆశ్రమ పాఠశాలకు టేబుల్ నిరుపయోగంగానే ఉంది.

● మండల కేంద్రం కురుపాం గిరిజన సంక్షేమ ఆశ్రమ పాఠశాలలో ప్రయోగ పరికరాలు అందుబాటులో ఉన్నప్పటికీ పూర్తిస్థాయిలో బోధనకు చాలడం లేదు. కొన్ని పాఠ్యాంశాల బోధనకు సంబంధించిన ప్రాథమిక అంశాల ప్రయోగాలకు మాత్రమే పరికరాలు ఉపయోగపడుతున్నాయి. పాఠశాల నిధుల నుంచి రెండేళ్ల కిందట కొనుగోలు చేశారు. రసాయనశాస్త్రం ప్రయోగాలు నిర్వహించేందుకు ఏర్పాటుచేసిన ప్రత్యేక టేబుల్‌కు విద్యుత్తు సౌకర్యం లేకపోవడంతో వృథాగా ఉంది.

నిరుప్రయోగం



ఈ చిత్రం చూడండి.. ఇది ప్రయోగశాలంటే నమ్ముతారా.. గుమ్మలక్ష్మీపురం మండలం కొత్తగూడ ఆశ్రమ పాఠశాలలోని ప్రయోగశాల ఇది. అరకొర పరికరాలే విద్యార్థులకు దిక్కు. ఐదు మైక్రోస్కోపులకు ఒకటి ఉంది. అదీ మరమ్మతుకు గురైంది. గాజు గ్లాసులు 50 సెట్లు అవసరం. ఇక్కడ మాత్రం 15 మాత్రమే కనిపిస్తున్నాయి. స్టాండ్లు 20 ఉండాలి. కేవలం ఒక్కటే ఉంది. రసాయనాలు లేవు. అంతెందుకు ప్రయోగాలు చేసుకోవడానికి ప్రత్యేకంగా గది కూడా లేదంటే చూడండి..

● చాలీచాలని పరికరాలు
● ఆచరణాత్మక విద్యకు దూరమవుతున్న విద్యార్థులు

న్యూస్‌టుడే పరిశీలన

విద్యార్థులకు పాఠ్యాంశాలను బోధించడం కంటే ప్రయోగాత్మకంగా చూపించడం ద్వారా సులువుగా అర్థం చేసుకుంటారు. వారిలోనూ సృజనాత్మక శక్తి పెరుగుతుంది. భవిష్యత్తులోనూ నూతన ఆవిష్కరణలకు బాటలు పడతాయి. ఐటీడీఏ పరిధిలోని గిరిజన సంక్షేమ ఆశ్రమ పాఠశాలల్లో మాత్రం ప్రయోగశాలలు పేరుకే అన్నట్లుగా ఉన్నాయి. అరొకర పరికరాలు, అసౌకర్యాలు విద్యార్థులను వెంటాడుతున్నాయి.

– న్యూస్‌టుడే బృందం, గుమ్మలక్ష్మీపురం

పార్వతీపురం ఐటీడీఏ పరిధిలోని మొత్తం 55 గిరిజన సంక్షేమ ఆశ్రమ పాఠశాలల్లో 13,200 మంది విద్యార్థులు విద్యనభ్యసిస్తున్నారు. వీరిలో 6 నుంచి 10 తరగతుల వరకు సుమారు 8 వేల మంది ఉన్నారు. వీరందరికీ పాఠ్యాంశాల బోధనతో పాటు ప్రయోగ పరీక్షలు నిర్వహించాల్సి ఉంది. చాలీచాలని పరికరాలతో ప్రయోగాలు చేయించే పరిస్థితి ఎక్కడా కనిపించడం లేదు. ప్రత్యేకంగా గదులు లేకపోవడంతో పరికరాలు, రసాయనాలు బీరువాలకే పరిమితమవుతున్నాయి.

కొన్ని పాఠశాలలకు ఏడేళ్ల కిందట పరికరాలు అందించినా అవి చూడడం తప్ప వాడింది లేదు. పాఠశాల అభివృద్ధికి రాజీవ్ విద్యామిషన్ మంజూరు చేస్తున్న అభివృద్ధి నిధులతో కొన్నిచోట్ల పరికరాలు కొనుగోలు చేస్తున్నా ఎటూ చాలడం లేదు. దీంతో విద్యార్థులు ప్రయోగాలపై పట్టు సాధించలేకపోతున్నారు.

పొంతన లేని చదువులు: వంద అక్షరాల కన్నా ఒక చిత్రం గొప్పది. సైన్సు ఉపాధ్యాయులు విద్యార్థులకు ప్రయోగాత్మకంగా బోధిస్తేనే శాస్త్రవేత్తల లక్ష్యం నెరవేరుతుంది. విద్యార్థులు కూడా సులువుగా దీర్ఘకాలం గుర్తుంచుకుంటారు. సబ్జెక్టు పుస్తకానికి సరిపడే సైన్సు కిట్ల సరఫరా లేకపోవడం, మారుతున్న పాఠ్యపుస్తకాలకు అనుగుణంగా తరగతి గదిలో పాఠ్యాంశాల బోధన అనంతరం నేరుగా ప్రయోగాల ద్వారా చూపించడం లేదు. ప్రస్తుతం గిరిజన సంక్షేమ ఆశ్రమ పాఠశాలల్లో మాత్రం ఉపాధ్యాయులు చెప్పిన పాఠ్యాంశాలకు విద్యార్థుల చదువులకు పొంతన లేకపోతుంది. ప్రయోగాలు సైతం కేవలం బోర్డులు, చార్డులపైన చేస్తుండడంతో సరిగా అర్థం కాని పరిస్థితి.

నిండుకున్న రసాయనాలు : ప్రయోగశాలల్లో పరికరాలు అరకొరగానే ఉన్నాయి. చాలాచోట్ల రసాయనాలు నిండుకున్నాయి. కొత్తగా కొనుగోలు చేయడానికి ప్రత్యేకంగా నిధులంటూ లేవు. వందలాది మంది ఉన్నచోట కూడా ఒక్కో మైక్రోస్కోపులే ఉన్నాయి. పరికరాలు సరిగా పని చేయవు. గ్యాస్, స్టాండ్లు, గాజు గ్లాసులు వంటివి సరిపడా లేవు. ఈ కారణంగా ప్రయోగాలు చేయించడం లేదు.

లక్ష్యం నెరవేరాలంటే..

★ గదిలోకి గాలి, వెలుతురు సక్రమంగా రావడంతో పాటు విద్యుత్తు సౌకర్యం ఉండాలి. గదిలో ప్రథమచికిత్స కిట్‌ను అందుబాటులో ఉంచుకోవాలి. ★ ప్రతి 40 మంది విద్యార్థులకు ఐదు మైక్రోస్కోపులను తప్పనిసరిగా అందుబాటులో ఉంచాలి. ★ పాడైన పరికరాలను ఎప్పటికప్పుడు మరమ్మతులు చేయించడంతో పాటు వాటిని భద్రపరిచేందుకు అల్మారాలు, బీరువాలు ఉండాలి. ★ విద్యార్థులతో చేయించాల్సిన ప్రయోగాల వివరాలను ప్రయోగశాల వద్ద ప్రదర్శించాలి. చేయబోయే ప్రయోగంపై వివరించాలి. ★ ప్రయోగ పరీక్షలు రాసిన తరువాత వాటి ఫలితాన్ని సంబంధిత ఉపాధ్యాయుడు క్షుణ్నంగా పరిశీలించి ప్రగతిపై విద్యార్థితో చర్చించాలి. ★ ప్రధాన పరీక్షల్లో రాదగ్గ ప్రయోగాలపై విద్యార్థులతో ముందుగానే చేయించి మంచి మార్కులు వచ్చేలా ఉపాధ్యాయులు శ్రద్ధ చూపాలి.



సాలూరు మండలం కొత్తవలస ఆశ్రమపాఠశాలలో పదేళ్లకిందట కొనుగోలు చేసిన పరికరాలు

ఎందుకు అమర్చారో..: రసాయన శాస్త్రం ప్రయోగ పరీక్షలు నిర్వహించేందుకు ఐటీడీఏ పరిధిలోని 26 ఉన్నత పాఠశాలలకు ప్రత్యేకంగా టేబుళ్లు ఏర్పాటు చేశారు. ఒక్కో టేబుల్ ధర రూ. 25,800లు కాగా మొత్తం రూ. 6. 70 లక్షలు వెచించారు. వీటి వినియోగంపై అవగాహన లేకపోవడంతో కొన్నిచోట్ల పక్కన పెట్టేశారు. టేబుళ్లకు లోపలి నుంచి విద్యుత్తు సదుపాయం కల్పించి పరికరాలు బిగించాలి. చాలాచోట్ల ఈ పనులు ఎక్కడా చేయలేదు.



ఈ టేబుల్ ఖరీదు ఎంతో తెలుసా.. రూ.25,800లు. ప్రయోగాల కోసం కొనుగోలు చేశారు. అయితే మంచిదే కదా అనుకోవచ్చు. కాదని ఎవరూ అనడం లేదు. ఇంత ఖర్చు పెట్టి కొనుగోలు చేసిన టేబుల్ ఇలా వృథాగా వదిలేశారు. కురుపాంలోని ఆశ్రమ పాఠశాలలో పరిస్థితి ఇది. ఈ ప్రత్యేక టేబుల్‌కు విద్యుత్తు సౌకర్యం కల్పించకపోవడంతో రసాయన శాస్త్ర ప్రయోగాలకు ఉపయోగపడాల్సిన ఇది దిష్టిబొమ్మలా మారింది.

పరికరాలు సమకూర్చుతాం



ఆశ్రమ పాఠశాలల్లో ప్రయోగ పరికరాలు ఐటీడీఏ ఆధ్వర్యంలో కొనుగోలు చేయాల్సి ఉంది. ఇప్పటికే రసాయన శాస్త్ర ప్రయోగాలకు టేబుళ్లు అందించాం. త్వరలో వాటిని వినియోగంలోకి తెస్తాం. అన్ని పాఠశాలలకు పూర్తిస్థాయిలో పరికరాలు అందేలా చర్యలు తీసుకుంటాం.

– నారాయనుడు, గిరిజన సంక్షేమ ఉప సంచాలకులు, పార్వతీపురం

నిందితులను వెంటనే అరెస్టు చేయాలి

వివాహిత రాజేశ్వరిని హత్య చేశారని బంధువుల ఆరోపణ



నెల్లిమర్ల పోలీసుస్టేషన్ వద్ద ధర్నా నిర్వహిస్తున్న రాజేశ్వరి బంధువులు

నెల్లిమర్ల, న్యూస్‌టుడే: నెల్లిమర్ల నగర పంచాయతీ పరిధిలో ఇటీవల వివాహిత కారుకొండ రాజేశ్వరిని అత్త కారుకొండ మారమ్మ, అడపడుచు పైడిరాజు, భర్త రామారావులు దారుణంగా హత్యచేసి కిరోసిన్ పోసి తగలబెట్టారని ఆమె బంధువులు ఆరోపించారు. బుధవారం రాజేశ్వరి బంధువులు, గ్రామస్థులు పోలీసుస్టేషన్, రహదారిపై ధర్నా చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రాజేశ్వరి మృతి చెంది వారంరోజులవుతున్నా ఇంత వరకు నిందితులపై ఎలాంటి చర్యలు చేపట్టకపోవడం విడ్డూరంగా ఉందన్నారు. నిందితులను శిక్షించకుండా పోలీసుస్టేషన్‌లో ఇన్ని రోజులు ఉంచడంపై ఏమిటని ప్రశ్నించారు. పథకం ప్రకారమే హత్య చేసి ఇంటి వద్ద ఉన్న మరుగుదొడ్డిలో కిరోసిన్ పోసి అత్త, అడపడుచు, భర్త, మేనల్లుడు హతమార్చారని ఆరోపించారు. నిందితులను కఠినంగా శిక్షించి బాధితులకు న్యాయం చేయాలని కోరారు. ఈమేరకు పోలీసుస్టేషన్, రహదారిపై గంట పాటు ఆందోళన చేశారు. వెంటనే పోలీసులు వారికి నచ్చజెప్పి ఆందోళనను సద్దుమణిగించారు. రాజేశ్వరి మృతదేహంపైనున్న బంగారు ఆభరణాలను ఆమె తల్లికి పోలీసులు అప్పగించారు. దీనిపై డీఎస్పీ ఏవీ. రమణ మాట్లాడుతూ ఈ సంఘటనపై ఎఫ్ఐఆర్ నమోదు చేశామన్నారు. పోస్టుమార్టం నివేదిక ఇంకా రాలేదని, వచ్చిన వెంటనే నిందితులపై చర్యలు తీసుకుంటామన్నారు. కార్యక్రమంలో సీఐ డి.లక్ష్మణరావు, విజయనగరం గ్రామీణ ఎస్సై ఎస్ఎస్. నాయుడు, నెల్లిమర్ల ఇంఛార్జి ఎస్సై ఎస్. రవి, సీఐటీయూ జిల్లా ఉపాధ్యక్షుడు టి. జీవ తదితరులు పాల్గొన్నారు.

రైలు కిందపడి గుర్తుతెలియని వ్యక్తి మృతి

చీపురుపల్లి, న్యూస్‌టుడే: చీపురుపల్లి రైల్వేస్టేషను నుంచి శ్రీకాకుళం జిల్లా జి.సిగడాం వెళ్లే మార్గంలో గుర్తుతెలియని వ్యక్తి రైలు కిందపడి మృతి చెందినట్లు జీఆర్పీ పి.ప్రకాశరావు విలేకర్లకు తెలిపారు. ఆత్మహత్య చేసుకున్నాడా, రైలు నుంచి ప్రమాదవశాత్తు జారిపడి మృతి చెందాడా అన్నది తెలియరావడం లేదన్నారు. మృతుడికి దాదాపు 30 నుంచి 35 ఏళ్లలోపు వయసు ఉంటుందన్నారు. ఆకుపచ్చ, నీలంరంగు గళ్ల చొక్కా, తెలుపు, నీలం, గులాబి రంగులతో కూడిన లుంగీ ధరించి ఉన్నాడన్నారు. మృతదేహాన్ని చీపురుపల్లి సామాజిక ఆసుపత్రికి పోస్టుమార్టం కోసం తరలించినట్లు తెలిపారు. కుటుంబ సభ్యులు ఎవరైనా ఉంటే 7989727874 చరవాణి నెంబరులో సంప్రదించాలని కోరారు.

చికెన్ ధరలు బ్రాయిలర్ (బ్యాగ్) లైవ్: 100; డ్రస్డ్: 170; స్కిన్‌లెస్: 180; **వెన్‌కాబ్:** లైవ్: 100; డ్రస్డ్: 140; స్కిన్‌లెస్: 165, **సుగుణ:** లైవ్ 97; డ్రస్డ్: 141; స్కిన్‌లెస్: 165.

గుట్కా నిల్వలు స్వాధీనం

రామభద్రపురం, న్యూస్‌టుడే: రామభద్రపురంలోని శ్రీరామ్‌నగర్ కాలనీ వద్ద ఎస్ఐ డి.డి.నాయుడు ఆధ్వర్యంలో బుధవారం పోలీసులు కాపుకాసి గుట్కాలను పట్టుకొని ఇద్దరు వ్యక్తులను అదుపులోనికి తీసుకున్నారు. మెంటాడ మండలం పోరాం గ్రామానికి చెందిన పొట్టా గుణేశ్వరరావు ఒడిశా రాష్ట్రం సుంకిలో వ్యాపారి శ్రీను వద్ద గుట్కాలు కొనుగోలు చేసి లారీపై తరలించి అక్కడి నుంచి ఆటోలో రూ. 80 వేలు విలువ చేసే 3 బస్తాలను పోరాం తరలిస్తుండగా రామభద్రపురంలో పోలీసులు స్వాధీనం చేసుకున్నారు. వ్యాపారి గుణేశ్వరరావు, సాలూరుకు చెందిన ఆటోడ్రైవర్ నడిపల్లి శ్రీనివాసరావును అరెస్ట్ చేసి కేసు నమోదు చేసినట్లు తెలిపారు.



గట్కాలుపట్టుకున్న ఎస్ఐ డిడినాయుడు,పోలీసులు

శృంగవరపుకోట

అన్న సమారాధనలు

సోంపురం, సింగరాయి(వేపాడ), న్యూస్‌టుడే: వినాయక నవరాత్రులు సందర్భంగా మండలంలోని సోంపురం, సింగరాయి, వేపాడ గ్రామాలలో బుధవారం మధ్యాహ్నం అన్న సమారాధనలు ఏర్పాటు చేశారు. వేపాడలో రామ కృష్ణా యువజన సంఘం ఆధ్వర్యంలో, సింగరాయి ఎస్సీకాలనీలో యువకుల సౌజన్యంతో, సోంపురం రైల్వేగేటు వద్ద ఈ కార్యక్రమాలు జరిగాయి.

రేపు విద్యుత్తు సరఫరాకు అంతరాయం

కుమరాం(జామి), న్యూస్‌టుడే: కుమరాం విద్యుత్తు ఉపకేంద్రం పరిధిలో గల కుమరాం, అట్టాడ, కోరుకొండ సైనిక్ పాఠశాల, మొకాస కొత్తవలస, బలరాంపురం గ్రామాల్లో శుక్రవారం ఉదయం 8 నుంచి 12 వరకు విద్యుత్తు సరఫరా నిలిపివేయనున్నట్లు ఆ శాఖ ఎ.ఇ. బి.శ్రీనివాసరావు బుధవారం తెలిపారు. వినియోగదారులు ఈ అంతరాయానికి సహకరించాలని కోరారు.

విద్యార్థులకు ఎమ్మార్ టీకాలు


విద్యార్థులకు టీకాలు వేస్తున్న వైద్యసిబ్బంది

అప్పన్నపాలెం(కొత్తవలస), న్యూస్‌టుడే: వియ్యంపేట ప్రాథమిక ఆరోగ్య కేంద్రం పరిధిలోని అప్పన్నపాలెం పంచాయతీలో గల జిందాల్ భారతి, వీరభద్రపురంలోని సూర్యోదయ, దేవాడలోని అమరావతి పాఠశాలల విద్యార్థులు మొత్తం 245 మందికి బుధవారం తట్టు-రుబెల్లా టీకాలు వైద్యసిబ్బంది వేశారు. సంబంధిత పాఠశాలల ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయుల సమక్షంలో ఈ కార్యక్రమం నిర్వహించారు. ప్రభుత్వ, ప్రైవేటు పాఠశాలల్లో 15 సంవత్సరాల వయసులోపు విద్యార్థులు ఎవరైనా ఇంకా ఈ టీకా వేసుకోకుండా ఉంటే వెంటనే వేయించుకోవాలని ఎంపీహెచ్‌ఈవో ప్రసాద్ కోరారు. ఎంపీహెచ్‌ఈవో మనోరమ, పీహెచ్‌ఎన్ శేషుకుమారి, ఆరోగ్య సహాయకులు సత్యారావు, ఏఎన్ఎంలు, అంగన్‌వాడీ, ఆశా కార్యకర్తలు పాల్గొన్నారు.

ఓడీఎఫ్‌కి అంతా సహకరించాలి

ముసిరాం(కొత్తవలస), న్యూస్‌టుడే: మండలంలోని ముసిరాం, దేవాడ పంచాయతీలను బహిరంగ మలవిసర్జన రహిత పంచాయతీలుగా తీర్చిదిద్దడానికి అంతా సహకరించాలని మండల ప్రత్యేక అధికారి డాక్టరు సింహాచలం సూచించారు. ఈ రెండు పంచాయతీల్లో వ్యక్తిగత మరుగుదొడ్ల నిర్మాణ ప్రగతిని క్షేత్రస్థాయిలో బుధవారం ఆయన పరిశీలించారు. మరుగుదొడ్లు ఇంకా నిర్మించుకోలేని వారితో మాట్లాడి కారణాలు తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఆయా పంచాయతీల్లో వ్యక్తిగత మరుగుదొడ్ల నిర్మాణ ప్రగతిని అధికారులు, ప్రజా ప్రతినిధులతో సమీక్షించారు. ఎంపీడీవో పి.నారాయణరావు, ఈవో పీఆర్‌ఆర్‌డీ ఎన్.అప్పలనాయుడు, ఉపాధిహామీ ఏపీవో రత్నమాల, వెలుగు ఏపీఎం ఉమామహేశ్వరరావు, సంబంధిత పంచాయతీల కార్యదర్శులు, ఉపాధిహామీ పథకం క్షేత్రసహాయకులు పాల్గొన్నారు.


ముసిరాంలో సమీక్ష నిర్వహిస్తున్న ప్రత్యేక అధికారి సింహాచలం

నంద్యాల ఫలితం జగన్‌కు గుణపాఠం: ఎమ్మెల్యే

లక్కవరపుకోట, న్యూస్‌టుడే: చాలామంది ప్రజాప్రతినిధులు, రాజకీయ నాయకులను చూస్తున్నామని ప్రతిపక్ష నేతగా ఇటువంటి వ్యక్తిని ఎన్నడూ చూడలేదని జగన్‌ని ఉద్దేశించి ఎమ్మెల్యే కోళ్ల లలితకుమారి విమర్శించారు. కాకినాడ నుంచి వచ్చిన ఆమె బుధవారం లక్కవరపుకోటలో విలేకరుల సమావేశం నిర్వహించి మాట్లాడారు. ప్రతిపక్షంలో ఉన్నప్పుడైనా అధికార పక్షంలో ఉన్నప్పుడైనా ప్రజాసంక్షేమాన్ని కోరుకుని మాట్లాడే నాయకులను చూశామని వైకాపా నేత జగన్ లాంటి వ్యక్తిని ప్రతిపక్షంలో ఇంతవరకు చూడలేదన్నారు. నంద్యాల ప్రజలు నీతికి, నిజాయతీకి పట్టం కట్టారన్నారు. పాలనా దక్షత కలిగిన వ్యక్తి ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు అని ప్రజలు విశ్వసించారని చెప్పారు. కాకినాడ ఎన్నికలలో కూడా అదే రకమైన ఫలితం వెలువడుతుందని అభిప్రాయం వ్యక్తం చేశారు. నంద్యాల ఉప ఎన్నిక జగన్ వ్యవహరిస్తున్న తీరుకి గుణపాఠమన్నారు. సీనియరు తెదేపా నాయకులు శ్రీనాదు పెదబాబు, ఎస్.కోట మండల తెదేపా అధ్యక్షులు జీఎస్ నాయుడు, ఎల్.కోట ప్రాథమిక ఆరోగ్యకేంద్ర ఛైర్మన్ కొట్యాడ ఈశ్వరరావు, జిల్లాస్థాయి తెదేపా నాయకులు మల్ల రామకృష్ణ, పలువురు సర్పంచులు, ఎంపీటీసీ సభ్యులు ఉన్నారు.

వినాయక నిమజ్జనం

భీమసింగి(జామి) న్యూస్‌టుడే: భీమసింగి సహకార చెక్కెర కర్మాగార పరిధిలో గల కార్మికులు ఏర్పాటు చేసిన వినాయక విగ్రహ నిమజ్జన కార్యక్రమం బుధవారం ఘనంగా నిర్వహించారు. ఇందులో భాగంగా మధ్యాహ్నం భారీ అన్నదాన కార్యక్రమాన్ని కర్మాగార ఎండీ డి.నారాయణరావు చేతుల మీదుగా ప్రారంభించారు. కర్మాగార కార్మికులు, అధికారులు పాల్గొన్నారు.

శృంగవరపుకోట

విద్యుత్తు స్తంభాలను ఢీకొన్న లారీ

శృంగవరపుకోట, న్యూస్‌టుడే: మండలంలోని కొత్తూరు క్వారీరోడ్డులో బుధవారం మధ్యాహ్నం ఓ లారీ విద్యుత్తు స్తంభాలను ఢీకొంది. డ్రైవరు లారీని గేరువేసి ఎగువన ఆపాడు. వేసిన గేరు వదిలేయడంతో లారీ వెనక్కి వచ్చింది. దీంతో అక్కడున్న విద్యుత్తు స్తంభాన్ని ఢీకొంది. దీంతోపాటు మరో స్తంభాన్ని కూడా ఢీకొంది. ఈ సమయంలో ఎవరూ లేకపోవడంతో పెద్ద ప్రమాదం తప్పింది.

సాగులో మెలకువలు పాటించండి



నర్సంపేటలో రైతులతో మాట్లాడుతున్న లీలావతి

నర్సంపేట(లక్కవరపుకోట), న్యూస్‌టుడే: సాగులో రైతులు మెలకువలు పాటించాలని వ్యవసాయశాఖ సంయుక్త సంచాలకులు లీలావతి సూచించారు. పొలం పిలుస్తోంది కార్యక్రమంలో భాగంగా బుధవారం నర్సంపేట గ్రామంలో రైతులతో సమావేశమయ్యారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ముదురు నారు, యాజమాన్య పద్ధతులు, సస్య రక్షణ తదితర అంశాల గురించి పూర్తి అవగాహన కలిగి ఉండాలన్నారు. దీనివల్ల ఉత్తమ దిగుబడులు సాధించవచ్చని వివరించారు. కౌలు, సాగుదారులు ధ్రువీకరణ పత్రాలు పొందిన వారు రుణాలు పొందవచ్చని సమస్యలు ఉంటే తెలియజేయమని చెప్పారు. వ్యవసాయ శాస్త్రవేత్త శ్రీనివాస్ మాట్లాడుతూ వెద పద్ధతిపై దృష్టి కేంద్రీకరించాలన్నారు. పలు అంశాల గురించి భూసంరక్షణశాఖ ఏడీఏ చంద్రశేఖర్‌బాబు, ఏడీఏ మహరాజన్, భూసార పరీక్ష కేంద్ర అధికారి ఎల్.శివమోహన్‌రెడ్డి, ఉద్యానశాఖ నుంచి సత్యనారాయణరెడ్డి, పశువైద్య అధికారి నాయుడు, ఎల్.కోట ఏఓ శ్రీనివాస్, జడ్పీటీసీ సభ్యుడు కరెడ్ల ఈశ్వరరావు, సర్పంచి అన్నపూర్ణ, వ్యవసాయ శాఖ సిబ్బంది, రైతులు పాల్గొన్నారు.

కొత్తవలస, న్యూస్‌టుడే: వరినారు ముదురు పోతుంది. నాట్లు వేద్దామంటే తగిన నీరు లేదు. వర్షాలు సరిగా లేక సాగునీరు కోసం కొత్తవలస మండలంలో రైతులు అల్లాడుతున్నారు. వీరభద్రపురం రెవెన్యూలో భూములున్న వియ్యంపేట రైతులు కొందరు సమీపంలోని గెడ్డలు, చెరువుల్లో ఉన్న కొద్ది పాటి నీరును ఆయిల్ ఇంజన్లతో తోడుకుని నాట్లు వేస్తున్నారు. సుదూర ప్రాంతాలకు పైపులు వేసుకుని నీటిని తరలించి పొలం దుక్కిచేసి నాట్లు వేయడానికి పడరాని పాట్లు పడుతున్నారు.

బీఎస్సెన్నెల్ అంతర్జాల సేవల్లో ఇక్కట్లు

కొత్తవలస, న్యూస్‌టుడే: బీఎస్సెన్నెల్‌కి చెందిన అంతర్జాల సేవలు సోమవారం సాయంత్రం నుంచి సరిగా అందక వినియోగదారులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొన్నారు. బుధవారం సాయంత్రం వరకు పరిస్థితి మెరుగుపడలేదు. దీంతో ప్రభుత్వ కార్యాలయాల్లో అంతర్జాల ఉత్తర, ప్రత్యుత్తరాలు నిలిచిపోయాయి. స్థానికంగా ఎటువంటి సమస్య లేదని, విజయనగరంలోనే సాంకేతికపరమైన సమస్య తలెత్తినట్లు బీఎస్ఎన్ఎల్ ఉద్యోగులు చెబుతున్నారు. అదీ పాతబోర్డులో సాంకేతిక లోపం ఏర్పడిదాని పరిధిలోని అంతర్జాల కనెక్షన్లకి మాత్రమే సమస్య ఏర్పడిందని అంటున్నారు. దీనిని సరిదిద్దేందుకు ప్రయత్నిస్తున్నట్లు చెప్పారు. ఈ సమస్యను ఎస్.కోట ఏఈ జె.వెంకటేశ్వరరావు దృష్టికి 'న్యూస్‌టుడే' తీసుకువెళ్లగా ఒక బోర్డులో నెలకొన్న సాంకేతిక సమస్యను తొలగించడానికి శాఖాపరంగా కృషి చేస్తున్నట్లు తెలిపారు.

మరుగుదొడ్ల నిర్మాణాలు పరిశీలన

జన్నివలస(జామి), న్యూస్‌టుడే: మండలంలోని జన్నివలస గ్రామాన్ని మండల ప్రత్యేకాధికారి పి.ఎస్.వి.లక్ష్మీనారాయణ బుధవారం సందర్శించారు. మరుగుదొడ్ల నిర్మాణం గురించి అడిగి తెలుసుకున్నారు. మొత్తం 104 మరుగుదొడ్లు మంజూరు కాగా 73 పూర్తయినట్లు సర్పంచి వేమలి అప్పలనాయుడు తెలిపారు. మరొక 17 నిర్మాణం జరుగుతున్నాయని, ఇంకా 6 ప్రారంభించలేదని వివరించారు. అనంతరం జామిలో కొత్తలి అప్పారావు మామిడి తోటను పరిశీలించారు. వెలుగు ఏపీఎం శ్రీనివాసరావు పాల్గొన్నారు.

అభ్యర్థులకు రాత పరీక్ష

నరపాం(కొత్తవలస), న్యూస్‌టుడే: కొత్తవలస మండలంలోని శారద మెటల్స్ అండ్ అల్లాయిస్ పరిశ్రమలో ఏడాది పాటు అప్రెంటిస్ శిక్షణ కోసం నరపాంలో గల క్వెస్ట్ ఇంజినీరింగ్ కళాశాలలో ప్రిన్సిపల్ డ్యాని.ఆర్.కె.నరసింహరాజు ఆధ్వర్యంలో బుధవారం రాత పరీక్ష నిర్వహించారు. విజయనగరం, విశాఖపట్నం, శ్రీకాకుళం జిల్లాల నుంచి బీటెక్ ఈఈఈ, మెకానికల్ విభాగాలకు చెందిన 25 మంది విద్యార్థులు హాజరైనట్లు కళాశాల శిక్షణ-ఉపాధి కల్పన అధికారి డ్యాఅడపా శ్రీనివాస్ విలేకరులకు తెలిపారు. రాత పరీక్షలో ఉత్తీర్ణత సాధించిన వారికి సాంకేతిక విభాగంలో ముఖాముఖి ఉంటుందని, ఎంపికైన వారికి ఏడాది పాటు రూ.5 వేల వేతనంతో పరిశ్రమలో శిక్షణ ఉంటుందని వెల్లడించారు. ఎంపికైన అభ్యర్థుల వివరాలు రెండు రోజుల్లో ప్రకటిస్తామని తెలిపారు. రాత పరీక్షను పరిశ్రమ హెచ్ఆర్ ప్రబంధకులు ఎస్.సూర్యనారాయణమూర్తి, శంకరరావు, మెకానికల్ విభాగం ప్రబంధకులు వెంకటరావు, ఎలక్ట్రికల్ విభాగం దీపక్‌కుమార్ చంద్రాకర్ పర్యవేక్షించారు.

పాడిరైతుల్లో స్పందన

కంటకాపల్లి(కొత్తవలస), న్యూస్‌టుడే: రాష్ట్రీయ కృషి వికాస్ యోజన కింద గాలికుంటు వ్యాధి నివారణ కోసం పశుసంవర్ధకశాఖ ఆధ్వర్యంలో పశువులకు ఉచితంగా వేస్తున్న టీకాల కార్యక్రమానికి పాడి రైతుల నుంచి స్పందన లభిస్తోంది. కంటకాపల్లిలో బుధవారం దెందేరు పశువైద్యాధికారి డాక్టరు కోరాడ గాయత్రి శిబిరం ఏర్పాటు చేసి టీకాలు వేశారు. గ్రామానికి చెందిన రైతులు అధిక సంఖ్యలో పాడి పశువులను శిబిరానికి తీసుకువచ్చి టీకాలు వేయించారు. ఈ సందర్భంగా ఈ వ్యాధి లక్షణాలు, తీసుకోవాల్సిన జాగ్రత్తలు, నివారణ చర్యల గురించి రైతులకు వైద్యాధికారి అవగాహన కల్పించారు.

బాధిత కుటుంబానికి ఆర్థికసాయం

శృంగవరపుకోట, న్యూస్‌టుడే: ఎస్.కోట మండలం రేవళ్లపాలెం గ్రామంలో ఇటీవల మృతి చెందిన గ్రామ తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు, పాలకేంద్రం అధ్యక్షులు గేదెల సత్యారావు కుటుంబాన్ని బుధవారం ఉదయం ఎమ్మెల్యే కోళ్ల లలితకుమారి, నియోజకవర్గ సమన్వయకర్త కోళ్ల రాంప్రసాద్‌లు పరామర్శించారు. ఎమ్మెల్యే సొంత మొత్తం రూ.25 వేలు, పార్టీ నాయకులు అందజేసిన మొత్తం రూ.50 వేలు వెరసి రూ.75 వేలు రామలక్ష్మికి ఎమ్మెల్యే అందజేశారు. ముఖ్యమంత్రి సహాయనిధి నుంచి ఆర్థికసాయం తీసుకువస్తానని హామీ ఇచ్చారు. మండల పార్టీ అధ్యక్షులు జి.ఎస్.నాయుడు, ఎల్.కోట ఎంపీపీ కె.రమణమూర్తి, విశాఖ డెయిరీ డైరెక్టరు కాటమయ్య, చంద్రశేఖర్, గోగాడ జగన్నాథంనాయుడు పాల్గొన్నారు.

మధ్యాహ్న భోజనాల పరిశీలన

వల్లంపూడి(వేపాడ), న్యూస్‌టుడే: మండల కేంద్రానికి సమీపంలోని వల్లంపూడి ప్రాథమిక పాఠశాలలో మధ్యాహ్న భోజనాల నిర్వహణను సమూహ కార్యదర్శి ఎం.జె.వర్మ బుధవారం పరిశీలించారు. విద్యార్థులకు అందిస్తున్న భోజనం రుచి చూశారు. పాఠశాల దస్త్రాలను తనిఖీ చేశారు. ఆకులసీతంపేట పాఠశాలను సోంపురం సమూహ కార్యదర్శి ఆదిత్యలో తనిఖీలు చేశారు. ఈ కార్యక్రమంలో ఆయా పాఠశాలల ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

మద్యం, గుట్కాలు స్వాధీనం

గొల్జాం(లక్కవరపుకోట), న్యూస్‌టుడే: మండలంలోని గొల్జాం గ్రామంలో అక్రమంగా అమ్మకాలు చేస్తున్న మద్యం, గుట్కాలను ఎస్.ఐ. ఎం.శ్రీనివాసరావు, సిబ్బంది దాడిచేసి పట్టుకున్నారు. ఆయన అందించిన వివరాల ప్రకారం.. గొల్జాం గ్రామానికి చెందిన హనుమాలశెట్టి వెంకట సన్యాసిరావు దుకాణంలో మద్యం గొలుసు దుకాణం రహస్యంగా నిర్వహిస్తున్నాడు. గుట్కాల అమ్మకాలు సాగిస్తున్నాడు. ఈ దుకాణంపై దాడి చేసి 37 మద్యం సీసాలను, రూ.1200 విలువ చేసే గుట్కాలను స్వాధీనపరుచుకున్నట్లు తెలిపారు. అమ్మకందారుడ్ని అదుపులోకి తీసుకున్నట్లు చెప్పారు.

ఎన్టీఆర్ వైద్యసేవలపై అవగాహన

కుమరాం(జామి), న్యూస్‌టుడే: కుమరాం జిల్లాపరిషత్ ఉన్నత పాఠశాలలో బుధవారం సాయంత్రం ఎన్టీఆర్ ఆరోగ్యశ్రీ వైద్యసేవల గురించి జిల్లా డివిజన్ టీంలీడర్ ఎ.భానుప్రసాద్ ఆధ్వర్యంలో విద్యార్థులకు అవగాహన సదస్సు నిర్వహించారు. ఆరోగ్యశ్రీ ద్వారా అందిస్తున్న వైద్యసేవలు వివరించారు. ఇంటివద్ద తల్లిదండ్రులకు ఈ పథకం గురించి వివరించాలని సూచించారు. ప్రధానోపాధ్యాయుడు ధనియాల సీతారామయ్య, ఆరోగ్యమిత్రలు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

జిల్లాస్థాయి పోటీలకు ఎంపిక

శృంగవరపుకోట, న్యూస్‌టుడే: ఈ నెల 24వ తేదీన విజయనగరం రాజీవ్‌గాంధీ క్రీడా మైదానంలో జరిగిన జిల్లాస్థాయి ఎంపికల్లో ఎస్.కోట సర్వేపల్లి విద్యానికేతన్‌కు చెందిన అయిదుగురు విద్యార్థులు హ్యాండ్‌బాల్ పోటీలకు ఎంపికయ్యారని కరస్పాండెంటు పి.హెచ్.సన్యాశిరావు తెలిపారు. అండర్-14కి వి.శాంతిప్రియ, ఎం.మౌనిక, ఎం.సిద్ధు, అండర్-17కి బి.సాయిగిరి, ఇ.మేఘనలు ఎంపికయ్యారన్నారు. సెప్టెంబరు నెలలో కర్నూలులో జరగబోయే రాష్ట్రస్థాయి పోటీల్లో వీరు పాల్గొంటారన్నారు. ప్రిన్సిపల్ పి.పైడిరాజు, వ్యాయామ ఉపాధ్యాయుడు జె.గోవిందను కరస్పాండెంటు అభినందించారు.



ప్రిన్సిపల్, శిక్షకునితో జిల్లాస్థాయికి ఎంపికైన విద్యార్థులు

కలెక్టర్ వస్తారని ఎదురు చూపులు

వియ్యంపేట(కొత్తవలస), న్యూస్‌టుడే: కలెక్టరు వివేక్‌యాదవ్ కొత్తవలస మండలంలోని వియ్యంపేట, దేవాడ పంచాయతీల పర్యటనకు బుధవారం వస్తున్నట్లు అధికారులకు సమాచారం అందడంతో ఆయన రాకకోసం ఉదయం 11 గంటల నుంచి మధ్యాహ్నం 1.30 వరకు వియ్యంపేట ఆజనేయస్వామి గుడివద్ద అంతా ఎదురు చూశారు. ఎస్.కోట, లక్కవరపుకోట మండలాల్లో పర్యటించే వరకు కలెక్టర్ వస్తారనే సమాచారం వచ్చింది. తీరా లక్కవరపుకోట పర్యటన పూర్తయ్యాక కొత్తవలస మండలానికి రావడం లేదని సమాచారం అందడంతో అధికారులు నిరుత్సాహపడ్డారు. వియ్యంపేట పంచాయతీలోని కొటానవాని పాలెంలో మూడు ఎకరాల విస్తీర్ణంలో ఉపాధిహామీ పథకంలో చేపడుతున్న పండ్లతోటల పెంపకం, దేవాడలో రహదారి పక్కన మొక్కల పెంపకం కార్యక్రమాలను కలెక్టర్ పరిశీలిస్తారని సమాచారం వచ్చింది. దీంతో మండల ప్రత్యేక అధికారి డాక్టరు సింహాచలం, ఎంపీడీవో పి.నారాయణరావు, ఉప తహసీల్దారు అప్పలనాయుడు, ఈవో పీఆర్ ఆర్డీ ఎస్. అప్పలనాయుడు, ఉపాధిహామీ ఏపీవో రత్నమాల, ఎంఆర్ఐ తిరుపతిరావు, మండల పశువైద్యాధికారి డాక్టరు అరుణ, వియ్యంపేట తాత్కాలిక సర్పంచి ఎన్.చిన్నంనాయుడు, వీఆర్వోలు, పంచాయతీ కార్యదర్శులు ఎదురు చూశారు.

గోవధ జరగకుండా చూడాలి

విజయనగరం వ్యవసాయ విభాగం, న్యూస్‌టుడే: బక్రీదు సందర్భంగా పట్టణంలో గోవధ జరగకుండా చర్యలు చేపట్టాలని గోసంరక్షణ సమాఖ్య సభ్యులు బుధవారం పురపాలక సంఘ కమిషనర్ ఎస్.డి అనితకు వినతిపత్రం అందజేశారు. సెప్టెంబరు 2న బక్రీదు సందర్భంగా పురపాలక సంఘ పరిధిలో పశువధ జరిగే ప్రదేశాలు గుర్తించి జరగకుండా తమ సిబ్బందికి, పోలీసులకు ఆదేశాలు జారీచేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో సంఘ రాష్ట్ర అధ్యక్షులు రామకృష్ణ, రవిశంకర్, పాకా ప్రమీలారాణి తదితరులు పాల్గొన్నారు.

రేపు క్రీడా ఎంపికలు లేవు

విజయనగరం క్రీడలు: సెప్టెంబరు ఒకటిన మిలియన్ మార్చ్ ఉన్నందున ఆ రోజు నిర్వహించాల్సిన వాలీబాల్-17, కబడ్డీ-17 స్కూల్ గేమ్స్ క్రీడా ఎంపికలు వాయిదా వేయడం జరిగిందని స్కూల్‌గేమ్స్ కార్యదర్శి కోరాడ ప్రభావతి తెలిపారు. తదుపరి ఎంపికల తేదీలను ప్రకటించడం జరుగుతుందని ఆమె పేర్కొన్నారు.

CLASSIFIEDS

PERSONAL CLASSIFIEDS

BIRTHDAY GREETINGS



REAL ESTATE

FLAT FOR SALE

3BHK with Car Parking, North facing, 1220 Sft, 4th Floor, 401 Flat for Sale at Sai Balaji Residency, Srinivasa Nagar, Ring Road, VZM. 9441223861, 9441511986.

PLOT FOR SALE

పెదతాడివాడ మెర్సీమిషన్ స్కూల్ నుండి కి॥మీ॥ దూరంలో ఇండ్లస్థలంలు మరియు దుప్పాడ (అష్టలక్ష్మి గుడి దగ్గర) అన్ని సదుపాయాలతో ఇండ్ల స్థలంలు అమ్మకంనకు కలవు. సం॥ 9985376926.

విజయనగరం, రైల్వేస్టేషన్ ప్రక్కన, రైల్వే న్యూకాలనీ దగ్గరలో 150, 200 గజాలు ఇండ్ల స్థలములు అమ్మకమునకు కలవు. వివరాలకు సంప్రదించండి. సెల్స్: 7702392889, 9110309746.

విజయనగరం టౌన్, సింగపూర్ సిటీ జగన్నాథనగర్‌లో ఉడా అప్రూవల్ ప్లాట్స్ అమ్మకమునకు కలవు. 8897751115.

JOBS

శ్రీకాకుళం, విజయనగరంలో ప్రముఖ రియల్‌ఎస్టేట్ సంస్థలో పనిచేయుటకు మార్కెటింగ్ ఏజెంట్స్, టీం లీడర్స్ కావలెను. Cont: 8501009403, 8096122522.

BUSINESS SERVICES

GST Rigistration, GST Return Filing. Income Tax Return Filing. Pan Card & Book keeping. Bank Loans చేయబడును. Ph: 9160261743.

BUSINESS OFFER

నెలకు రూ.20 వేలు పైగా ఆదాయం. ప్లాస్టిక్ వస్తువులు తయారుచేయు మెషిన్లు అమ్మకం. ముడిసరుకు ఇచ్చి తయారైన సరుకు కొంటాం. రేవతి: ✆ 91339 39826 & 91339 44326.

పేపర్ & థర్మాకోల్ ప్లేట్స్, తయారు చేయు హైడ్రాలిక్ & ఆటోమెటిక్ మెషిన్లు ఆఫర్ రేట్లలో అమ్మకం. ముడిసరుకు ఇచ్చి తయారైనది కొంటాం. అగ్రిమెంట్ కలదు. శ్రీ సాయిలక్ష్మి, ✆ 79957 43512.

ప్లాస్టిక్ పరిశ్రమ - మెషిన్లు అమ్మకం. ఇంటివద్దనే సరుకు తయారీ, ముడిసరుకు ఇచ్చి తయారైనది కొంటాం. నెలకు 20 వేలు పైగా ఆదాయం. 5 సం॥ బై బ్యాక్ అగ్రిమెంట్. RJ ఎం॥ ప్రై॥ ✆ 95818 55164.

తక్కువ పెట్టుబడితో ఇంట్లోనే ఉంటూ పేపర్ ప్లేట్స్ తయారుచేసే మెషిన్లు కలవు. ముడిసరకు ఇస్తాం, తయారైనవి మేమే కొంటాం, అగ్రిమెంట్ కలదు, Govt. రిజిస్ట్రేషన్. సాయి విఘ్నేష్ ఏజెన్సీస్, ✆ 99630 02088.

తక్కువ పెట్టుబడితో ఇంట్లో ఉంటూ ప్లాస్టిక్ వస్తువులు (మూతలు) చేయండి. తయారైనవి మేమే కొంటాం, అగ్రిమెంట్ కలదు. Govt. రిజిస్ట్రేషన్. రాజమండ్రి, సెల్: 90302 68788.

ప్రముఖ కంపెనీ Health, న్యూట్రినల్ ప్రొడక్టులకు జిల్లా స్థాయిలో Stock పాయింట్ కావలెను. మార్కెటింగ్, సేల్స్ అవసరం లేదు. పెట్టుబడి 3 లక్షలు. ✆ 97058 99295.

తక్కువ పెట్టుబడితో ఇంటి వద్ద ఉండి పేపర్ ప్లేట్స్, టీకప్స్, అగర్‌బత్తిలు తయారుచేయుటకు మెషిన్లు కలవు. బై బ్యాక్ అగ్రిమెంట్ కలదు. శ్రీ విజయసాయి కుటీర పరిశ్రమ. ✆ 7993759171.

EDUCATION

Bharathiar University MBA, MCA, M.Sc (CS&IT) M.A, M.Com, M.Sc (All Sub), Ph.D, M.Phil, B.Tech, M.Tech, LLB, Diploma, ITI, B.A, B.Com., BBA, BCA, B.Sc (CS&IT) BLisc, MLisc, CLisc, 10th, Inter. NOBLE Institute of Education, Dwaraka Nagar, Vizag-16. Ph: 0891-2543786, 80083 03655

HEALTH CARE

బొల్లి, తెల్లమచ్చలు, సోరియాసిస్‌లకు ఎటువంటి పత్యంలేని చికిత్స కలదు. మందులు ఉచితముగా ఇవ్వబడును. సంప్ర॥ 96030 55647,79953 92747.

ఇళ్లు, ప్లాట్లు, స్థలాలు, పొలాలు స్థిరాస్థులు వెంటనే కొనబడును & లేదా వాటిపై వెంటనే లోన్స్ ఇవ్వబడును. బ్యాంకులోవున్నా కొనబడును/ ఇవ్వబడును. నో బ్రోకర్స్ ✆ 7730908353.

FLAT FOR SALE

VZM, పద్మావతినగర్ 2వ లైను (APGVB బ్యాంకు ప్రక్కన) 2 Bed Room with Car Parking & Lift Flats (రడీ టూ ఆక్యుపే) అమ్మకంనకు కలవు. 9908835343, 9440180787.

LAND FOR SALE

గజపతినగరం మండలం మరుపల్లిలో 15 సెంట్లు 8 మామిడి చెట్లుతో 30 అ॥ల రస్తా కలిగిన N/E కార్నర్ వ్యవసాయ మెట్టు భూమి అమ్మకంనకు కలదు. సంప్రదించండి. 9666927007.

PLOT FOR SALE

విజయనగరం గంటస్థంభంకు 3 కి॥మీ॥ సమీపంలో ఉడా అప్రూవ్డ్ Plots అతి తక్కువ ధరలకే అమ్మబడును. స్పాట్ రిజిస్ట్రేషన్ బ్యాంకు లోన్ కలదు. సంప్రదించండి: 09666622012.

VZM to VSP హైవే ఆనుకొని బెటాలియన్ దగ్గర ఉడా అప్రూవల్ గేటెడ్ కమ్యూనిటీలో అన్ని సదుపాయాలతో ప్లాట్లు, అపార్ట్‌మెంట్స్, ఇండివిద్యువల్ హౌసెస్ కలవు. స్పాట్ రిజిస్ట్రేషన్, లోన్ సౌకర్యం : 9652305133.

100% డెవలప్‌మెంట్స్ పూర్తైన VUDA హౌసింగ్ లేఅవుట్, విజయనగరం 'Y' జం॥ రామనారాయణకు దగ్గర్లో & ఐనాడ జం॥ NH-5 ఫేసింగ్‌తో VUDA ప్లాట్స్, విల్లాస్, డూప్లెక్స్ విల్లాస్, స్పాట్ రిజి/ బ్యాంక్ లోన్‌తో కలవు. ✆ 9394077999.

సంగివలస, రేవిడి, రాజపులోవ "Y" జం॥ దాకమర్రి, ఐనాడ, పోలిపల్లిలో ఉడా అప్రూవల్ ప్లాట్స్ అమ్మకమునకు కలవు. 80% బ్యాంక్ లోన్ సౌకర్యం. స్పాట్ రిజిస్ట్రేషన్. 9160053599.

TO-LET

COMMERCIAL

విజయనగరంలో పాల్‌నగర్ మెయిన్ రోడ్డు, బ్యాంకు, షాపు, ఈ సేవా, ఎనీ కమర్షియల్‌కు అద్దెకి ఇవ్వబడును. Cont: 8008136370.

7,200 Sft గల బిల్డింగ్ స్కూలు లేదా బ్యాంకు లేదా ఆఫీసు లేదా కమర్షియల్ పర్పస్‌కు అద్దెకు కలదు. తోటపాలెం VZM, 7095631132.

JOBS

AADHAR Enrollment Work: Required Qualified Operators/ Supervisors in A.P & T.S ✆ 9334395471/ 9608247907. Mail: aadhaarutl@gmail.com

ST, SC, BC నిరుద్యోగ యువతీ యువకులకు ఉద్యోగ అవకాశాలు, 3 నెలలపాటు ఉచిత భోజనం & హాస్టల్ సదుపాయం కలదు. ఎలక్ట్రికల్, కంప్యూటర్స్, ఇంగ్లీష్‌లో ట్రైనింగ్‌ఇస్తూ జాబ్స్ ఇవ్వబడును. Ph: 7013642382, 9494928364.

సిమెంటు ఫ్యాక్టరీలో పనిచేయుటకు అర్జంటుగా సెక్యూరిటీ గార్డ్స్ కావలెను. మంచి జీతం, రూం ఫ్రీ, క్యాంటీన్ వసతి కలదు. VSS కోదాడ, ✆ 95530 08933, 99516 60117.

ప॥గో॥జిల్లా పాలకొల్లులో ప్రముఖ మల్టీక్యూషన్ రెస్టారెంట్‌లో పనిచేయుటకు ఇండియన్, చైనీస్, తందూరి కుక్స్, క్లీనర్స్, వెయిటర్స్ కావలెను. ✆ 98489 84488.

కొత్తగా ప్రారంభించిన కంపెనీలలో పనిచేయుటకు సూపర్‌వైజర్స్, హెల్పర్స్, టీమ్‌లీడర్స్, అసిస్టెంట్స్ కావలెను. జీతం: 17,000+ OT కలదు. రూం.+భోజనం ఫ్రీ. Cell: 86881 38695.

మీజిల్లాలోని కంపెనీలలో వర్కు చేయుటకు హెల్పర్స్, సూపర్‌వైజర్స్, మేనేజర్స్, ITI (ఆల్ ట్రేడ్స్) వారు కావలెను. జీతం 13 నుండి 16 వేలు, బోనస్ 2 వేలు, రూము+ భోజనం ఫ్రీ. 8886418433.

ప్రముఖ లిమిటెడ్ కంపెనీల్లో స్పాట్ జాయినింగ్. సూపర్‌వైజర్లు, వర్కర్స్, ప్యాకింగ్ బాయ్స్, హెల్పర్స్ కావలెను. జీతం: 13,500 - 19,000, రూం + భోజనం ఫ్రీ. ✆ 70975 23055, 70973 22984.

పార్ట్ / ఫుల్‌టైం (ఇంట్లో ఉంటూ) MLM కంపెనీకి వర్క్‌చేస్తూ వారం వారం అధిక ఆదాయం (నిరుద్యోగులు, గృహిణిలు, విద్యార్థులు) ✆ 8142004925, 7799899869.

అభివృద్ధి వెట్ ఇండియా ప్రైవేట్ లిమిటెడ్ విజయనగరం జిల్లా నందు వెటర్నరీ (ప్రొడక్ట్స్) మార్కెటింగ్ చేయుటకు మెడికల్ రిప్రజెంటేటివ్స్ కావలెను. అర్హత: ఇంటర్/ డిగ్రీ. జీతం: 8000 + TA + ఇన్సెంటీవ్స్. బైకు ఉన్నవారికి ప్రాధాన్యత. Ph: 7674995314/ 9652400051.

ఫైనాన్స్ కం॥లో Sr./Jr. అకౌంటెంట్స్, కంప్యూటర్ ఆపరేటర్స్, డేటా ఎంట్రీ, కలెక్షన్ బాయ్స్, సూపర్‌వైజర్స్ కావలెను. జీ: 13 - 18 వేలు. రూం+మీల్స్ ఫ్రీ. Q: 10th to P.G. బైక్ సౌకర్యం కలదు. M/F. 7097123016, 7097723016.

ప॥గో॥జిల్లా భీమవరం టౌన్ రైల్వేస్టేషన్ దగ్గర ప్రముఖ బార్/రెస్టారెంట్‌లో పనిచేయుటకు స్టెవార్డ్స్, క్లీనింగ్, వెయిటర్స్ కావలెను. జీతం + వసతి, భోజనం. ✆ 99481 01111.

మీ జిల్లాలోని మా కంపెనీలో జాబ్ చేయుటకు సూ॥ వైజర్స్, కం॥ ఆపరేటర్స్, టీంలీడర్స్, ఇంఛార్జెస్, రిసెప్షనిస్ట్ కావలెను. జీ: 13,000 +OT రూం+మీల్స్ ఫ్రీ. ✆ 9949781897

మీ జిల్లాలోని కంపెనీలో జాబ్ చేయుటకు సూ॥వైజర్స్, టీంలీడర్స్, కం॥ ఆపరేటర్స్, సె॥గార్డ్స్, రిసెప్షనిస్ట్, టెలికాలర్స్ కావలెను. జీ: 13,300 +OT. రూం+మీల్స్ ఫ్రీ. ✆ 9550193895.

ప్రముఖ లి॥ కంపెనీలలో సూపర్‌వైజర్లు, హెల్పర్స్, ప్యాకర్స్ వెంటనే కావలెను. జీతం: 13,500/- రూం+ భోజనం ఫ్రీ, Qul: 5th to డిగ్రీ. ✆ 93921 66894, 93921 08176.

వైజాగ్ & చెన్నై MNC మ్యానుఫ్యాక్చరింగ్ & ఆటోమొబైల్ కం॥లలో పనిచేయుటకు బి.టెక్., డిప్లమో (మెక్, EEE, ECE, సివిల్) చేసినవారు బ్యాంక్‌లలో చేయుటకు ఏదైనా డిగ్రీ, ఇంటర్, 10th చేసినవారు (M/F) కావలెను. Sal: 15-25 K ✆ 8977562626, 7842306666.

హైద్రాబాద్/ స్టార్‌హోటల్స్ / కం.లో క్యాటరింగ్ బాయ్స్ జీ॥12000/-; సె॥గార్డ్స్, హెల్పర్స్ జీ॥13,000/-.(ఫ్రీరూం+మీల్స్).ITI/డిప్లొమో / B.Sc.(Che) / B.Tech. 10-18వేలు.✆ 9703006099/77.

మర్చంట్ నేవీలో ఉద్యోగావకాశం. 10th పాస్ లేదా ఫెయిల్, వయస్సు: 17-29 సం॥లు మంచి జీతం, chouguleshippingservice@gmail.com 09206221409.

SECURITY GUARDS

వైజాగ్‌లో స్టీల్‌ప్లాంట్, షిప్‌యార్డు, RK బీచ్, & సాఫ్ట్‌వేర్ కం॥లో పని కొరకు "సెక్యూరిటీగార్డు" 10th పాస్, ఫెయిల్ జీతం: 15,000, 18,000 రూము భోజనం కలదు. Ph: 70953 09700 "వైజాగ్".

TOURS & TRAVELS

13 రో॥ రాజస్థాన్ యాత్ర: జైపూర్, అజ్మీర్, పుష్కర్, జోధ్‌పూర్, జైసల్మీర్, బిక్నీర్, అంబాజీ, ఉదయ్‌పూర్, మౌంటఅబు:- రైల్లో యాత్ర తేది 16-11-2017, మనిషి ఒక్కరికి 17499/- Sreeman Travels, VSP. 9949386768, 9963186928.

గమనిక

క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించుకోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో ఈ వార్తాపత్రికకు ఏవిధమైన సంబంధం లేదు. ప్రకటనదారులు సరుకుల అమ్మకం లేదా అందించిన సేవల విషయంలో తప్పు, ప్రకటనల ద్వారా ప్రజల నుండి ఎట్టి డబ్బును వసూలు చేయరాదు. డబ్బును వసూలుచేసే ప్రకటనకర్తను బ్లాక్- లిస్టులో ఉంచే మరియు/ లేదా అతనిపై చట్టపరమైన చర్య తీసుకునే హక్కు యాజమాన్యానికి కలదు.

అదే జోరు..అదే ఉత్సాహం

ప్రశాంతంగా పాఠశాల క్రీడలకు ఎంపికలు



రాష్ట్ర పోటీలకు ఎంపికైన వాలీబాల్ జట్టుతో నిర్వాహకులు

విజయనగరం క్రీడలు, న్యూస్‌టుడే: స్కూల్‌గేమ్స్‌లో భాగంగా గత వారం రోజులుగా జరుగుతున్న జిల్లా స్థాయి ఎంపికలు ఉత్సాహభరిత వాతావరణంలో జరుగుతున్నాయి. రాజీవ్ క్రీడా మైదానంలో అండర్-14 వాలీబాల్ ఎంపికలు, డీఎస్ఏ ఇండోర్ మైదానంలో అండర్-14, 17 బ్యాడ్మింటన్, ప్రభుత్వ ఆక్వా స్పోర్ట్స్ కాంప్లెక్సులో స్విమ్మింగ్(ఈత) ఎంపికలు నిర్వహించారు. రాష్ట్రస్థాయి వాలీబాల్ పోటీలు ఈస్టుగోదావరిలోను, బ్యాడ్మింటన్ కడపలోను, స్విమ్మింగ్ పోటీలు విశాఖపట్నంలో త్వరలో జరుగుతాయని కార్యదర్శి కోరాడ వెంకట ప్రభావతి తెలిపారు. ఈ సందర్భంగా రాష్ట్ర జట్లుకు ఎంపికైన క్రీడాకారులను అభినందించారు. ఈ కార్యక్రమంలో పలువురు వ్యాయామ ఉపాధ్యాయులు, సీనియర్ శిక్షకులు తదితరులు పాల్గొన్నారు. విద్యార్హత పరిమితి సడలింపు: స్కూల్‌గేమ్స్‌లో పాల్గొనే విద్యార్థులకు విద్యార్హత సడలింపు ఈ నెల 31 నుంచి అమల్లోకి వచ్చినట్లు స్కూల్‌గేమ్స్ కార్యదర్శి కోరాడ వెంకట ప్రభావతి తెలిపారు. అండర్-14 విభాగంలో పుట్టిన వాళ్లు 2004 అయ్యి, పదో తరగతి ఉంటే సరిపోతుందన్నారు. అండర్-17లో వాళ్లు 2001లో పుట్టాలని, పదో తరగతి పాసై ఇంటర్మీడియేట్ చదివే వాళ్లు అర్హులని ఆమె పేర్కొన్నారు.



షటిల్ క్రీడాకారులను పరిచయం చేసుకుంటున్న నిర్వాహకులు

ఉత్సాహంగా విజ్జీ ట్రోఫీ పోటీలు

విజయనగరం క్రీడలు-డెంకాడ, న్యూస్‌టుడే: భారత క్రికెట్ జట్టులో కీలక పాత్ర పోషించిన సర్ విజ్జీ పేరుతో వారం రోజులుగా విజయనగరం వేదికగా క్రికెట్ పోటీలు ఉత్సాహభరిత వాతావరణంలో సాగుతున్నాయి. విజయనగరం, విశాఖపట్నం జిల్లాల్లోని నాలుగు మైదానాల్లో పోటీలు జరుగుతున్నాయి. వచ్చే నెల 18న పోటీలు ముగియనున్నాయి. బుధవారం జరిగిన పోటీల్లో తలపడిన జట్లు ఇవి.

- విజ్జీ మైదానంలో బరోడా, నైరోబి జట్లు మధ్య జరిగిన పోటీలో తొలుత బరోడ బ్యాటింగ్ చేపట్టి 56 ఓవర్లలో నాలుగు వికెట్లు నష్టానికి 221 పరుగులు సాధించింది.
- పీవీజీ రాజు స్పోర్ట్స్ అకాడమీలో ఆంధ్ర వర్సెస్ ఓఎన్‌జీసీ జట్ల మధ్య పోటీ జరిగింది. ఇందులో ఆంధ్ర జట్టు 65 ఓవర్లలో నాలుగు వికెట్లు నష్టానికి 140 పరుగులు సాధించింది.
- ఎంవీజీఆర్ ఇంజినీరింగ్ కళాశాలో ఆంధ్ర ప్రెసెడింట్ లెవన్త్ వర్సెస్ ఐవోసీ జట్లు మధ్య పోటీ జరిగింది. తొలి బ్యాటింగ్ చేపట్టిన లెవన్త్ జట్టు 68 ఓవర్లలో రెండు వికెట్లు నష్టానికి 229 పరుగులు కైవసం చేసుకుంది.
- విశాఖపట్నంలో ఏసీఏ వీడీసీఏ మైదానంలో జరిగిన పోటీలో గుజరాత్ వర్సెస్ హెచ్‌పీసీఏ జట్లు తలపడ్డాయి. తొలి బ్యాటింగ్ చేపట్టిన గుజరాత్ జట్టు 102 ఓవ్లలో నాలుగు వికెట్లు నష్టానికి 299 పరుగులు సొంతం చేసుకుంది.

రేపు వాలీబాల్ జిల్లా సబ్ జూనియర్స్ జట్ల ఎంపిక

కొత్తవలస, న్యూస్‌టుడే: సెప్టెంబరు 1వ తేదీన వాలీబాల్ జిల్లా సబ్ జూనియర్స్ బాలబాలికల జట్ల ఎంపిక నిర్వహిస్తున్నట్లు అసోసియేషన్ అధ్యక్ష, కార్యదర్శులు కె. కృష్ణంరాజు, టి.వి.భగవాన్‌దాస్, సంయుక్త కార్యదర్శి కె.వి.ఎ.ఎన్.రాజు బుధవారం విలేకరులకు తెలిపారు. విజయనగరంలోని రాజీవ్ స్టేడియంలో ఆ రోజు మధ్యాహ్నం 2 గంటల నుంచి ఎంపికలు చేపడుతున్నట్లు వెల్లడించారు. 2002 జనవరి ఒకటో తేదీ తర్వాత పుట్టినవారు హాజరు కావాలని పేర్కొన్నారు. ఎంపికైన వారిని సెప్టెంబరు 23 నుంచి 26వ తేదీ వరకు తూర్పుగోదావరి జిల్లాలో నిర్వహించే ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఛాంపియన్‌షిప్ పోటీలకు పంపుతామని వెల్లడించారు. అండర్-14 విభాగంలో ఇటీవల నిర్వహించిన వాలీబాల్ మినీ బాలుర రాష్ట్ర ఛాంపియన్‌షిప్ పోటీల్లో ఛాంపియన్‌షిప్‌ను సాధించి బంగారు పతకాలు పొందిన జిల్లా జట్టుకు స్పోర్ట్స్ కిట్‌లు అందజేస్తున్నట్లు తెలిపారు. ఛాంపియన్‌షిప్ సాధించిన జిల్లా జట్టు సభ్యులంతా ఈ కార్యక్రమానికి హాజరు కావాలని సూచించారు. డీఎస్‌డీవో సూర్యారావు, జిల్లా వాలీబాల్ అసోసియేషన్ గౌరవ అధ్యక్షులు గొరపల్లి జయప్రకాష్(శివ), వాలీబాల్ జట్ల రాష్ట్ర ఎంపిక కమిటీ సభ్యులు, జాతీయ వాలీబాల్ క్రీడాకారులు గవర సూరిబాబు ఈ కార్యక్రమంలో పాల్గొంటున్నట్లు పేర్కొన్నారు.

ఇక కేంద్రీకృతం

- మారుతున్న మధ్యాహ్న భోజన నిర్వహణ
- ఆసక్తి వ్యక్తీకరణలకు ఆహ్వానం
- జిల్లాను అయిదు క్లస్టర్లుగా విభజన



ప్రభుత్వ పాఠశాలల్లో కొనసాగుతున్న మధ్యాహ్న భోజన పథకాన్ని మరింత సమర్థంగా అమలు చేసేందుకు కేంద్రీకృత వంటశాలల విధానం అమలుకు శరవేగంగా సన్నాహాలు చేస్తున్నారు. దీనికి సంబంధించి ఆసక్తి వ్యక్తీకరణలను ఆహ్వానిస్తూ పాఠశాల విద్యాశాఖ ప్రకటన విడుదల చేసింది. జిల్లావ్యాప్తంగా అయిదు క్లస్టర్లుగా విభజించి వాటి ద్వారా పాఠశాలలకు భోజనాలను సరఫరా చేయనున్నారు.

– చీపురుపల్లి/ గ్రామీణం, న్యూస్‌టుడే

పాఠశాలల్లో బడిబయట పిల్లలను తగ్గించే లక్ష్యంతో 2003 జనవరి 2 నుంచి మధ్యాహ్న భోజన పథకాన్ని ప్రభుత్వం ప్రవేశపెట్టింది. అంతకుముందు ప్రతి విద్యార్థికి పాఠశాలకు వచ్చినా రాకపోయినా మూడు కిలోల బియ్యం అందజేసేవారు. జిల్లాలో మధ్యాహ్న భోజన పథకం డ్వాక్రా సంఘాలు, ఇతర వ్యక్తుల ఆధ్వర్యంలో పథకాన్ని నిర్వహిస్తున్నారు. నిర్వహణ ఖర్చుల బిల్లులను విద్యాశాఖ ఏజెన్సీల బ్యాంకు ఖాతాలకు జమ చేస్తుంది. మారుతున్న కాలానికి అనుగుణంగా దశల వారీగా ఈ పథకంలో ప్రభుత్వం మార్పులు చేస్తూ వస్తోంది. మొదట్లో ఆహార పట్టికలో వారానికి ఒకగుడ్డు ఉండేది. ఆ తరువాత పిల్లల్లో పోషక విలువలు పెంచేందుకు వారానికి రెండు గుడ్లు పెట్టాలన్న నిబంధన తీసుకొచ్చారు.

తాజాగా మూడుగుడ్ల నిబంధన: గత విద్యాసంవత్సరం చివరల్లో వారానికి మూడు గుడ్లు పెట్టాలని ప్రభుత్వం ఉత్తర్వులు ఇచ్చింది. నిర్వహణ నిధులను పెంచి గుడ్లను తప్పనిసరిగా పెట్టాలని ఆదేశాలు ఇచ్చింది. ఇందుకోసం రాష్ట్రవ్యాప్తంగా గుడ్ల సరఫరాకు గుత్తేదారులను నియమించింది. మన జిల్లాకు శ్రీకాకుళం జిల్లాకు చెందిన ఒక గుత్తేదారు జులై 1 నుంచి పాఠశాలలకు నేరుగా సరఫరా చేస్తున్నారు. దీనికి విద్యార్థికి ఇచ్చే మొత్తం భోజన ఖర్చు నిధుల నుంచి రోజుకు ఒక విద్యార్థికి రూ.2.37 చొప్పున మినహాయించి మిగతా డబ్బు ఏజెన్సీలకు చెల్లిస్తారు. గుడ్డు సొమ్ము సరఫరాదారునికి చెల్లిస్తారు. తాజాగా ఈ పథకాన్ని మరింత బలోపేతం చేసేందుకు ప్రభుత్వం నిర్ణయించింది.

ఇదీ పరిస్థితి : జిల్లాలో మొత్తం 2,703 ప్రాథమిక, ప్రాథమికోన్నత, ఉన్నత పాఠశాలల్లో మధ్యాహ్న భోజనం అమలవుతుంది. మొత్తం 2.07 లక్షల మంది విద్యార్థులు లబ్ధి పొందుతున్నారు. పథకం అమలుకు పౌరసరఫరాల శాఖ నుంచి పాఠశాలలకు 626 మెట్రిక్ టన్నుల బియ్యం ప్రతినెలా సరఫరా అవుతుంది. నెలకు రూ.3 కోట్లకు పైగా నిధులు ఖర్చు చేస్తుంది. మొత్తం 2,817 ఏజెన్సీలు పనిచేస్తున్నాయి. ప్రభుత్వం వీరి ఒక్కొక్కరికి నెలకు రూ.వెయ్యి చొప్పున గౌరవ వేతనం చెల్లిస్తుంది. ప్రభుత్వ ప్రస్తుత నిర్ణయంతో ఈ ఏజెన్సీలలో పనిచేస్తున్న మహిళలు ఉపాధిని కోల్పోనున్నారు.

జిల్లాలో క్లస్టర్ల వారీగా గుర్తించిన పాఠశాలలు, వాటిల్లో లబ్ధిపొందే విద్యార్థుల వివరాలు ఇలా ఉన్నాయి.

క్లస్టరు	పాఠశాలలు	విద్యార్థులు
గరివిడి	252	25,410
ఎల్ కోట	274	20,707
పార్వతీపురం	448	27,027
రామభద్రపురం	363	25,119
విజయనగరం	259	28,991

ఉత్తర్వుల జారీ: తాజాగా ఈ పథకాన్ని ప్రైవేటుకు అప్పగించడానికి ప్రభుత్వం నిర్ణయించింది. దీనికి ఉత్తర్వులు జారీ చేసింది. కేంద్రీకృత వంటశాలలు ఏర్పాటు చేసి వేడివేడి భోజనాన్ని పిల్లలకు అందించేందుకు ఏర్పాట్లు చేస్తుంది. స్వచ్ఛంద సంస్థలు, ట్రస్టులు, సంఘాల నుంచి ఆసక్తి వ్యక్తీకరణలను(ఈఓఐ) ఆహ్వానిస్తూ రాష్ట్ర విద్యాశాఖ ప్రకటన విడుదల చేసింది. రెండేళ్ల పాటు భోజనాలను వంటశాలల నుంచి పాఠశాలలకు సరఫరా చేసేందుకు ఖరారు చేయనుంది. రాష్ట్రంలో 13 జిల్లాలో 71 క్లస్టర్లను ఏర్పాటు చేసింది. మన జిల్లాలో 34 మండలాలను 5 క్లస్టర్లుగా విభజించారు. వాటి ద్వారా భోజనాలను పాఠశాలలకు సరఫరా చేస్తారు. ఈ విధానంలో ఆహార పట్టికను పక్కాగా అమలు చేసేందుకు స్పష్టమైన ఆదేశాలు ఇచ్చింది.

అయిదు క్లస్టర్లగా విభజన: జిల్లాను అయిదు క్లస్టర్లుగా విభజించారు. గరివిడి, పార్వతీపురం, రామభద్రపురం, విజయనగరం, ఎస్.కోట క్లస్టర్ల ఏర్పాటుకు విద్యాశాఖ అధికారులు గుర్తించారు. ఆయా క్లస్టర్ల కేంద్రాల నుంచి మధ్యాహ్న భోజనాన్ని పాఠశాలలకు వాహనాలపై సరఫరా చేయనున్నారు. ఏ క్లస్టరు నుంచి ఏఏ పాఠశాలలకు భోజనం పంపనున్నారో గుర్తించారు. కేంద్రీకృత వంటశాలలను 1,500 చదరపు అడుగుల విస్తీర్ణంలో నిర్మించాలి. 20 వేల నుంచి 25 వేల వరకు విద్యార్థులకు భోజనం తయారు చేసేందుకు అవసరమైన అన్నిరకాల సదుపాయాలు ఏజెన్సీలే సమకూర్చుకోవాలి. దీనికి 24 రకాల వసతులు కల్పించాలని విద్యాశాఖ ఉత్తర్వుల్లో పేర్కొంది.

‘వైకాపా అధ్యక్ష పదవికి జగన్ రాజీనామా చేయాలి’

విజయనగరం గ్రామీణం, న్యూస్‌టుడే: వైకాపా అధ్యక్ష పదవికి జగన్మోహన్‌రెడ్డి రాజీనామా చేయాలని అరకు ఎమ్మెల్యే కె.సర్వేశ్వరరావు డిమాండ్ చేశారు. దాదాపు 13 రోజులు నంద్యాల ఉప ఎన్నికల్లో జగన్ అక్కడే ఉన్నా తమ అభ్యర్థిని గెలిపించుకోలేకపోయారని ఆయన ఎద్దేవా చేశారు. ఇటువంటి నాయకుడితో ఆంధ్రప్రదేశ్‌కు నష్టమే తప్పా, లాభం లేదని ఆరోపించారు. బుధవారం విజయనగరం మండలంలోని దుప్పాడలో ఉత్తరాంధ్ర తెదేపా కార్యకర్తల శిక్షణ శిబిరంలో ఆయన మాట్లాడారు. ఎటువంటి రాజకీయ అవగాహన లేని వ్యక్తి దేశంలో మంచి నాయకుడిగా, పరిపాలనాధ్యక్షుడిగా పేరొందిన ముఖ్యమంత్రి చంద్రబాబుని విమర్శించడమా...? అంటూ ఆయన ప్రశ్నించారు. రాష్ట్రంలో ఏ ఎన్నికలు వచ్చిన చంద్రబాబు చేస్తున్న అభివృద్ధిని చూసి ప్రజలందరూ ఓటు వేస్తారని ఆయన చెప్పారు. తెదేపా విజయ దుందుభిని ఎవరూ అడ్డుకోలేరని ఆయన సవాల్ చేశారు. ఆంధ్రప్రదేశ్ విభజన అనంతరం జరిగిన అభివృద్ధిపై బహిరంగ చర్చకు తెదేపా ఎప్పుడూ సిద్ధంగా ఉంటుందని ఆయన చెప్పారు. వైకాపాకు దమ్ముంటే బహిరంగచర్చకు ముందుకు రావాలని ఆయన పిలుపునిచ్చారు. ఏ పార్టీలో లేని గౌరవం తెదేపాలో నాయకులు, కార్యకర్తలకు ఉంటుందని ఆయన చెప్పారు. చంద్రబాబు ఇస్తున్న గౌరవం, హక్కు కారణంగా తన నియోజకవర్గాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి చేసుకోగలుగుతున్నానని ఆయన చెప్పారు. కార్యకర్తలు అధైర్యపడాల్సిన అవసరం లేదని, మనకు ముఖ్యమంత్రి చంద్రబాబు, లోకేష్‌బాబు అండగా ఉన్నారని ఆయన చెప్పారు. శిక్షణ తరగతులు సమన్వయకర్త కలిశెట్టి అప్పలనాయుడు మాట్లాడుతూ రాష్ట్రంలో ఎక్కడ ఎన్నికలు జరిగినా నంద్యాల ఉప ఎన్నికల ఫలితాలే వస్తాయని చెప్పారు. చంద్రబాబును ధైర్యంగా ఎదుర్కొనలేక వైకాపా అసత్య ఆరోపణలు చేస్తుందని ఆరోపించారు. ఏ పార్టీలో కార్యకర్తలకు కల్పించని సంక్షేమ పథకాలను తెదేపా కార్యకర్తలకు మంత్రి లోకేష్ కల్పిస్తున్నారని ఆయన చెప్పారు. సర్వేశ్వరరావు వంటి నాయకులు తెదేపాలోకి రావడం పరిపాలన చేయడం మంచి పరిణామమని ఆయన చెప్పారు. ఈ కార్యక్రమానికి ముందు ఎన్టీఆర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఇచ్ఛాపురం, టెక్కలి, ఆముదాలవలస, పార్వతీపురం, భీమిలీ నియోజకవర్గాల కార్యకర్తలకు ప్రశంసాపత్రాలు అందించారు.



ఎన్టీఆర్ విగ్రహం వద్ద నివాళులర్పిస్తున్న సర్వేశ్వరరావు, అప్పలనాయుడు

వ్యవస్థీకృత మార్పులకు దిక్సూచి

20 ఏళ్ల ఉద్యమ ప్రస్థానం పుస్తకం విడుదల చేసిన నేతలు



సమావేశంలో మాట్లాడుతున్న బాబ్జీ

విజయనగరం రింగురోడ్డు, న్యూస్‌టుడే: దేశంలో, రాష్ట్రంలో ప్రజాస్వామ్యంలోని లోసుగులను ప్రజల భాగస్వామ్యంతో సరిచేయడానికి తన ఐఏఎస్ ఉద్యోగ జీవితాన్ని వదిలిపెట్టి 1997 ఆగస్టు నెలలో లోక్‌సత్తా ఉద్యమ సంస్థను డాక్టర్ జయప్రకాష్ నారాయణ(జేపీ)ఏర్పాటు చేసి ప్రజా ఉద్యమాలకు శ్రీకారం చుట్టారని లోక్‌సత్తా పార్టీ రాష్ట్ర అధ్యక్షుడు భీశెట్టి బాబ్జీ అన్నారు. 20 ఏళ్ల లోక్‌సత్తా ఉద్యమ ప్రస్థానంపై బుధవారం పార్టీ జిల్లా కార్యాలయంలో పార్టీ సీనియర్ నాయకులతో సమీక్షా సమావేశం నిర్వహించారు. ముఖ్య అతిథిగా హాజరైన బాబ్జీ మాట్లాడుతూ డాక్టర్ జేపీ గడిచిన 20 ఏళ్లుగా ప్రజా సమస్యలు, పాలనలో లొసుగులు, హేతుబద్ధమైన, సాక్ష్యాధారాలతో ప్రజల ముందుకు తీసుకువచ్చారన్నారు. జాతీయ స్థాయిలో పరిపాలనలో ఎవరున్నా పాలనాపరమైన సంస్కరణలు వందకు పైగా తీసుకువచ్చి విజయం సాధించారని, అందులో ముఖ్యంగా సమాచార హక్కుచట్టం, గ్రామ న్యాయాలయాలు, మంతి వర్గం కుదింపు, న్యాయ వ్యవస్థలో ప్రమాణాలు, 2జీ స్పెక్ట్రమ్ లైసెన్సులు రద్దు, సహజ వనరుల వేలం పాట విధానం, జాతీయ ఆరోగ్య మిషన్ తదితర అంశాలపై చర్చించి జాతీయస్థాయిలో ఆలోచించేలా కదలిక తెచ్చారన్నారు. ఈ కార్యక్రమంలో భాగంగా 20 ఏళ్ల ప్రస్థానం పుస్తకాన్ని ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో పార్టీ మహిళా విభాగం జిల్లా అధ్యక్షులు ఐ.అనంతలక్ష్మి, ప్రతినిధులు రాయి పద్మావతి, ఆకుల దామోదర్, జి.సత్యనారాయణ, అల్లంశెట్టి నాగభూషణం, ప్రసాద్, అప్పారావు చొక్కాపు తవిటినాయుడు, భాస్కర్, కె.నాగేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

శ్రీదేవికృష్ణకు అంతర్జాతీయ నాట్యమయూరి పురస్కారం



శ్రీదేవికృష్ణ




ఆండాల్ సాయికీర్తన

విజయనగరం కంటోన్మెంట్, న్యూస్‌టుడే: మలేషియా తెలుగు ఫౌండేషన్, ఇంటర్నేషనల్ పిరమిడ్ యోగా అండ్ డ్యాన్స్ అకాడమి సంయుక్తంగా సెప్టెంబరు 2న మలేషియాలోని కౌలాలంపూర్‌లో నిర్వహిస్తున్న నృత్యోత్సవాల్లో పాల్గొనేందుకు విజయనగరం శ్రీమయూరి నృత్యాలయకు ఆహ్వానం వచ్చింది. ఈ నృత్యోత్సవంలో సంస్థ వ్యవస్థాపకరాలు శ్రీదేవికృష్ణకు మలేషియా నాట్య మయూరి బిరుదుతో సత్కరించనున్నారు. నృత్యోత్సవంలో శ్రీదేవికృష్ణ, ఆమె శిష్యురాలు కె.ఆండాళ్ సాయికీర్తన భరతనాట్యం, కూచిపూడి నృత్య ప్రదర్శనలు ఇవ్వనున్నారు. అంతర్జాతీయ స్థాయిలో ఈ బిరుదు తీసుకోవటంతో పాటు ప్రదర్శన ఇవ్వటం ఎంతో ఆనందంగా ఉందని గురుశిష్యులు ఇరువురు పేర్కొన్నారు. వీరిరువురు గురువారం మలేషియా బయలుదేరి వెళ్తున్నారు.

❖ గత నెలలో చీపురుపల్లి మండల పరిషత్తు కార్యాలయంలో డీఆర్‌డీఏ, ఈజీఎం ఆధ్వర్యంలో నిర్వహించిన ఉద్యోగ మేళాకు 600 మందికి పైగా నిరుద్యోగులు హాజరయ్యారు. దీనికి పలు కంపెనీల ప్రతినిధులు 76 మందిని ఎంపిక చేసి అవకాశాలు కల్పిస్తే వారిలో కేవలం 30 మంది మాత్రమే ప్రస్తుతం విధుల్లో ఉన్నారు. అంటే మేళాకు హాజరైన వారిలో కేవలం 5 శాతం మంది మాత్రమే అవకాశాన్ని వినియోగించుకున్నారు.

❖ చీపురుపల్లి మండలానికి చెందిన రాంబాబు డిగ్రీ అర్హతతో గత నాలుగేళ్ల కిందట నల్గొండ జిల్లా మిర్యాలగూడ లోని ఓ కంపెనీలో ఉద్యోగిగా చేరాడు. మొదట్లో రూ.9 వేలు వేతనం వచ్చేది. ఏటా జీతాలు పెరగడంతో ఇప్పుడు రూ.23 వేలకు చేరుకున్నాడు. అప్పట్లో దూరమని ఆ ఉద్యోగంలో చేరకపోతే ఇప్పుడు ఇంత వేతనం తీసుకుని ఉండేవాడిని కాదని అంటున్నాడు.

చీపురుపల్లి, న్యూస్‌టుడే



దూరమని దూరం అవుతున్నారు ...అవకాశాలకు..

☛ ఇతర ప్రాంతాల్లో ఉద్యోగాలకు ఆసక్తి చూపని వైనం
☛ మేళాలు నిర్వహించినా అందిపుచ్చుకోని దుస్థితి

జిల్లా యువతకు ఏమైంది.. వచ్చిన ఉద్యోగావకాశాలను ఎందుకు వినియోగించుకోలేకపోతున్నారు. రాష్ట్ర విభజన తర్వాత అంతంత మాత్రంగానే ఉద్యోగ అవకాశాలు ఉన్న తరుణంలో వచ్చిన ప్రైవేటు అవకాశాల్లో ఎందుకు చేరడం లేదు. డీఆర్‌డీఏ నిర్వహించే ఉద్యోగ మేళాల్లో ప్రైవేటు కంపెనీల్లో అవకాశాలు కల్పిస్తున్నా వాటిని అందిపుచ్చుకోలేకపోతున్నారు. ...

ఎందుకీ పరిస్థితి

అవకాశాలు బోలెడు

ప్రైవేటులోనూ మెరుగే....


... సారించడం లేదు. పొరుగు సేవల్లో ఏటా పెరిగే అవకాశం లేదు. ప్రైవేటు ... చేస్తే జీతం రెట్టింపు అయ్యే అవకాశం ... మిషన్ అధికారులు చెబుతున్నారు.

"యువత అవకాశాలను సద్వినియోగం చేసుకోవాలి. మేళాలకు పెద్ద కంపెనీలే ముందుకొస్తున్నాయి. ఉద్యోగంలో చేరిన ఆరు నెలలకే కంపెనీ ఉద్యోగులుగా పరిగణిస్తారు. తద్వారా జీవితానికి భరోసా ఉంటుంది. ప్రైవేటు సెక్టార్లలో కూడా సరైన వేతనాలు అందుతున్నాయి. దీన్ని గుర్తించాలి. ఉద్యోగ మేళాలను వినియోగించుకోవాలి."
– శ్రీనివాసరావు, జాబ్స్ ప్రబంధకుడు, డీఆర్‌డీఏ, ఈజీఎంఎం

శిక్షణ పొందిన వారే నయం

పదో తరగతి. ఈ పేరు చెబితే అందరిలోనూ ఒక రకమైన ఒత్తిడి. మా పిల్లాడు ఈ ఏడాది ఏం చేస్తాడో.. ఎన్ని మార్కులు తెచ్చుకుంటాడో... ఏ తల్లితండ్రి నోటా విన్నా ఇదే మాట. విద్యార్థులు చదివేది ప్రభుత్వ పాఠశాలైనా... కార్పొరేట్ పాఠశాలైనా ఏదైనా సరే.. పరీక్ష మూడు మాసాల ముందు తీవ్రమైన ఒత్తిడి మధ్య విద్యార్థి నలిగిపోతుంటాడు. దీన్ని దూరం చేయడానికి ఇప్పటి నుంచే ఒక ప్రణాళికతో ముందుకు సాగాలి. అప్పుడే ఒత్తిడి లేని ఫలితాన్ని పది విద్యార్థి అందుకుంటాడు. ఇందుకు కర్నాటక రాష్ట్రం వెళ్లొద్దాం రండి... ఆ బాటను మనమూ అనుసరిస్తే పది విద్యార్థులు సాఫీగా ఉన్నత విద్యకు ముందడుగు వేయడం ఖాయం.

– న్యూస్‌టుడే, విజయనగరం





తెల్లారింది చదవండోయ్...

☛ కర్నాటకలో పది విద్యార్థులకు వేకువజాము చరవాణిలో పలకరింపు
☛ సత్ఫలితాలు ఇస్తున్న ప్రయోగం

గడిచిన విద్యా సంవత్సరంలో జిల్లా వ్యాప్తంగా బాలురు, బాలికలు మొత్తంగా కలుపుకొని 29,456 మంది పరీక్షలకు హాజరయ్యారు. ఇందులో 27,499 మంది ఉత్తీర్ణులయ్యారు. 525 మంది విద్యార్థులకు పదికి పది గ్రేడు పాయింట్లు లభించాయి.

ఎంత సేపు చదివాం అన్నది ముఖ్యం కాదు. ... రాష్ట్రవ్యాప్తంగా అమలు చేస్తోంది.

ఆ రెండు జిల్లాల్లో తొలుత.. తర్వాత రాష్ట్రమంతా: ...

ఒక ఉపాధ్యాయుడు... పది మంది విద్యార్థులు: కర్నాటకలో వేకువజాము ఫోన్‌కాల్ పరిధిలో ఒక ఉపాధ్యాయుడుకు పది మంది విద్యార్థుల బాధ్యతను తీసుకోవాల్సి ఉంటుంది. బాధ్యత తీసుకున్న ఉపాధ్యాయుడు నిత్యం విద్యార్థులకు వేకువజాము ఫోన్‌కాల్ చేయాల్సి ఉంటుంది. ఈ పది మంది విద్యార్థులు ప్రథమ శ్రేణిలో ఉత్తీర్ణత సాధించేలా చూడాల్సి ఉంటుంది. విద్యార్థులకు చెందిన చరవాణి నెంబర్ల సేకరణ సదరు పాఠశాల ఉపాధ్యాయ బృందం చేపడుతుంది. తల్లిదండ్రుల్లో ఒకరి చరవాణి నెంబరును తీసుకుంటారు. విద్యార్థులకు ఫోన్‌కాల్ చేయడం, వారిని చదువులపై ప్రేరేపించడం, ఉత్తీర్ణతకు దోహదం చేస్తుందని చిక్‌మగుళూరుకు చెందిన ఉపాధ్యాయుడు గురుశాంతప్పా చెబుతున్నారు. ఇదే సమయంలో పది విద్యార్థులు చదువులు ఎలా ఉన్నాయో ప్రత్యేక తల్లిదండ్రుల సమావేశం ప్రతి 15 రోజులకొకసారి ఏర్పాటు చేస్తారు. ఉపాధ్యాయులకు చెప్పి వారిని సైతం పిల్లల చదువులపై ప్రత్యేక దృష్టి సారించేలా చేస్తున్నారు.

మన జిల్లాలో ఏం జరుగుతుంది: ప్రస్తుతం మన జిల్లాలో పది విద్యార్థుల ఉత్తీర్ణతకు విద్యాశాఖ సిలబస్ పూర్తయ్యాక దృష్టి సారిస్తోంది. డిసెంబరు నాటికి సిలబస్‌ను పూర్తి చేయడమే లక్ష్యంగా ముందుకు సాగుతోంది. విద్యార్థుల్లో వెనుకబడిన వారిపైన దృష్టి పెడుతుంది. పరీక్షలకు ...

కర్నాటక దారిలో వెళ్దాం:

మన జిల్లాలో పది విద్యార్థుల ఉత్తీర్ణతను పెంచడానికి ప్రస్తుతం పాటిస్తున్న విధానంతో ...





పొలంలో కన్నంనాయుడు

రైతుల పేదరికం పోవాలంటే పాడి దిగుబడి పెంచుకోవడమే మార్గం అంటారాయన. పశు, పశుగ్రాస పెంపకం, పశువుల నుంచి వాటి సామర్థ్యం మేరకు పూర్తిస్థాయిలో పాల దిగుబడి సాధిస్తే రైతు ఇంట సిరులు కురుస్తాయంటారాయన. వృత్తిరీత్యా, స్వభావ రీత్యా కూడా పశువుల ప్రేమికుడు. ప్రస్తుతం ప్రభుత్వం ప్రవేశపెట్టిన ఊరూరా పశుగ్రాస క్షేత్రాలు పథకాన్ని ఆయన ఎప్పుడో అయిదేళ్ల కిందటే ప్రవేశపెట్టారు. గుజరాత్ తరహాలో పశువుల వసతిగృహం ఏర్పాటు చేసి దిగ్విజయంగా నిర్వహిస్తున్నారు పశువైద్యాధికారి టీటీఎం కన్నంనాయుడు.

ఈయన ఎప్పుడో చేసి చూపించారు..

● ప్రభుత్వ పథకానికి ఏనాడో శ్రీకారం
● పశు వసతి గృహం నిర్వహణ
● రైతుల్లో చైతన్యానికి కృషి

శృంగవరపుకోట, న్యూస్‌టుడే

... విజయవంతంగా చూడ కట్టాయి. ఇప్పుడు ప్రతిఏటా 40 నుంచి 60 పశువులను వసతిగృహంలో ఉంచుతారు. 2012లో తన ... ఊరూరా పశుగ్రాస క్షేత్రాలు అమల్లో ఆయన సలహాలు తీసుకొని ముందుకు వెళ్తున్నారు.



"మన దగ్గర ఉన్న పశువుల సామర్థ్యంలో 60 నుంచి 70 శాతం మాత్రమే పాల దిగుబడి సాధిస్తున్నాయి. దీనివల్ల రైతులు నష్టపోతున్నారు. అదే గింజధాన్యాలు, పప్పుధాన్యాలు ఇస్తే దిగుబడి పూర్తిస్థాయిలో వస్తుంది. ఆ దిశగా రైతులు ముందుకు రావాలి."
– డాక్టరు టి.టి.ఎం. కన్నంనాయుడు, పశువైద్యాధికారి, ఎల్.కోట

ఇల్లంత ఎదిగింది..

తోటకూర మొక్క.. మనకు తెలిసి మహా అయితే ఆరడుగుల ఎత్తు పెరుగుతుంది. అంతకు మించి పెరిగితే ఒకింత ఆశ్చర్యాన్ని వ్యక్తం చేస్తుంటాం. కానీ బొండపల్లి మండలం బోడసింగిపేట గ్రామంలోని ఎం.రామకుమారి, సూర్యనారాయణ పట్నాయక్ దంపతుల ఇంటి వద్ద మాత్రం ఏకంగా ఇల్లంత ...



– న్యూస్‌టుడే, గజపతినగరం



ప్రభుత్వ, జడ్పీ, పురపాలక, ద్రవ్య సహాయక పాఠశాలల్లో 8వ తరగతి చదువుతున్న విద్యార్థులకు కేంద్రం ప్రభుత్వం నేషనల్ మీన్స్ కమ్ మెరిట్ ఉపకార వేతనాలు (ఎన్‌ఎంఎంఎస్) మంజూరు చేస్తూ విద్యకు ప్రోత్సాహకం అందజేస్తోంది. దీనికి సంబంధించి విద్యాశాఖ ప్రకటన విడుదల చేసింది. జిల్లాకు చెందిన విద్యార్థులు ఉపకార వేతనాల పరీక్షకు దరఖాస్తు చేసుకుని పరీక్షలో సత్తాచాటితే నాలుగేళ్ల పాటు ఉపకార వేతనాలు పొందే అవకాశం సొంతం చేసుకున్నట్లే. –చీపురుపల్లి, న్యూస్‌టుడే

మీ ప్రతిభ చూపితే.. ఈ సాయం నాలుగేళ్లు

● 9వ తరగతి నుంచి ఇంటర్ వరకు ఉపకార వేతనాలు
● ఎన్‌ఎంఎంఎస్ పరీక్ష నవంబరు 5న నిర్వహణ
● సెప్టెంబరు 15వ తేదీ దరఖాస్తుకు ఆఖరు



కేంద్ర ప్రభుత్వం ప్రతా 8వ తరగతి చదువుతున్న విద్యార్థులకు ... www.bseap.org ...

పరీక్ష ఇలా..... ఉపకార వేతనాలకు విద్యార్థులను పరీక్షలో వచ్చిన మార్కులు ఆధారంగా ఎంపిక చేస్తారు. ...

అన్ని అంశాలపై దృష్టి సారించాలి



విద్యార్థులకు ఎన్‌ఎంఎంఎస్ ఉపకార వేతనాలు మంచి అవకాశం. విద్యార్థులు దరఖాస్తు చేసుకుని కష్టపడి రాస్తే నాలుగేళ్ల పాటు ఉపకార వేతనాలను అందుకోవచ్చు, ప్రధానంగా మనో సామర్థ్యంపై 90 ప్రశ్నలు ఉంటాయి. మిగతా సబ్జెక్టులపై 90 ప్రశ్నలు ఉంటాయి. 7, 8 తరగతులకు సంబంధించి ప్రశ్నలు ఉంటాయి. నవంబరు నెలలో పరీక్ష ఉంది. ఇప్పటి నుంచి ప్రణాళికాబద్ధంగా చదివితే తప్పనిసరిగా ఎంపిక కావచ్చు. అన్ని సబ్జెక్టుల్లో మార్పులు తెచ్చుకునేలా చూసుకోవాలి –మామిడి శ్రీనివాసరావు, ఉపాధ్యాయుడు, బాలుర ఉన్నత పాఠశాల, చీపురుపల్లి

ఇవీ అర్హతలు: విద్యార్థులు ప్రభుత్వ, జడ్పీ, పురపాలక, ద్రవ్య సహాయక, వసతి లేని ఆదర్శ పాఠశాలల్లో ప్రస్తుతం 8వ తరగతి చదువుతున్న వారు అర్హులు. 7వ తరగతిలో ఎస్సీ, ఎస్టీలకు చెందితే 50 శాతం మార్కులు, ఇతరులు 55 శాతం మార్కులు సాధించి ఉండాలి. పిల్లల తల్లిదండ్రుల వార్షిక ఆదాయం రూ.1.50 లక్షలు దాటి ఉండరాదు. ...

Junior Inter
STUDY PLAN
Zoology

In IPE, the Zoology Paper is for 60 marks. Out of the 60 marks, 20 marks are allocated for Very Short Answer Questions [VSAQ : 10 questions × 2 marks], 24 marks are allotted for Short Answer Questions [SAQ : 6 questions × 4 marks] and 16 marks for Long Answer Questions [LAQ : 2 questions × 8 marks]. The syllabus of Zoology is divided into 8 Units. Weightage (approximate) of Marks for each unit is given below:

S. No.	Unit	Marks Allocated
I	Diversity of Living World	06
II	Structural Organisation in Animals	10
III	Animal Diversity - I (Nonchordates)	06
IV	Animal Diversity - II (Chordates)	06
V	Locomotion and Reproduction in Protozoans	08
VI	Biology in Human Welfare	14
VII	*Periplaneta americana* (Type Study)	12
VIII	Ecology and Environment	14

- As there is no choice for VSAQ, all questions should be answered. To answer these questions, all topics are to be understood clearly, read thoroughly and remember the subject matter. Answer for these questions must be direct and brief. For example...

Q. A person is suffering from bowel irregularity and abdominal pain. His stools contains blood and mucus. Based on these symptoms, name the disease and the causative organism.

Ans. a. Disease : Intestinal amoebiasis / Amoebic dysentery.

b. Causative organism: *Entamoeba histolytica*

- Eight SAQ will be given. One has to answer any six in 15-20 lines each. Some questions are related to drawing the diagram and labelling also. Answer for some SAQ may not be in 20 lines and for some, it may be more than 20 lines. Hence, do not count the number of lines. Write the perfect and complete answer. If diagram is asked, draw it with a sharply pointed pencil and label the parts towards right side. If space is not sufficient, write on left side also. Generally diagrams are asked from the units II and VII.
- Regarding LAQ, three questions will be given. You have to answer any two which are familiar to you. Each answer should be in 45-60 lines. Illustrations are also necessary for these questions. This type of questions are selected from the units II, VI, VII and VIII.

Important...

- *Generally for IPE, the questions for public examination are selected from the list of questions given at the end of each unit of BIE / Telugu Akademi Text Book.*
- *While preparing a unit, first read LAQ. They cover some SAQ and VSAQ.*
- *Then read remaining SAQ. They cover some VSAQ. Then read the remaining VSAQ.*

Generally, the aim of a student joined in Intermediate Bi. P. group is to secure a seat in a reputed Medical College to study M.B.,B.S. or other allied Medical Course. To get a seat in M.B.,B.S. one has to face the National Eligibility Entrance Test (NEET) and secure a good rank. Hence, while preparing for Intermediate Public Examination (IPE), critical, analytical and planned study is required.

ప్రతిభ

Tips to tap good score...



Writer:
K. Sreeramulu
Subject Expert

Syllabus and Questions

I. Zoology - Diversity of Living World

- Generally a two marks question will be given from this unit from branches of Zoology, species, nomenclature etc.
- Four marks question is generally given from basic concepts of classification, species concept and biodiversity.

II. Structural Organisation in animals

- From the topics symmetry-types, body cavity-types two and four marks questions are common. From animal tissues, two and four marks, diagram related questions and sometimes eight marks question may be asked.

III. Animal Diversity - I


- This unit is related to the characters and classification of non-chordates. Two and four marks questions are asked from this unit.
- To study the characters, classification; characters of different classes and examples - one has to prepare tables with the help of your text book. Hence, it becomes easy to remember the features and examples.

IV. Animal Diversity - II


- From this unit two and four marks questions are asked from the characters, classification and examples of chordates.
- As in unit III, prepare tables with the help of your text book. So that it becomes easy to remember the things.

V. Locomotion and reproduction in protozoans

- Generally two and four marks questions will be given from this unit.
- Prepare tables regarding locomotory organelles and examples of protozoans and study them.
- Study the mechanisms of locomotion.
- Practice the diagrams of *Euglena* and *Paramoecium*.
- Read the transverse and longitudinal binary fission and definition of conjugation.



Euglena




Paramoecium

VI. Biology in Human welfare


- As more marks are allocated to this unit, concentrate much on this unit.
- Study the types of parasites, hosts, effects of parasites on their hosts thoroughly.
- Keep special attention on structure, life history and pathogenecity of *Entamoeba histolytica, Plasmodium, Ascaris* and *Wuchereria*.
- Also study the symptoms, causative organism and control of typhoid, Pneumonia, common cold and ring worm disease besides TDA abuse.
- All the three types of questions will be given in this unit.

VII. *Periplaneta americana* (Cockroach)

- This unit contains structure, locomotion and body systems of cockroach.
- From the body systems eight marks question may be asked.
- Practice all diagrams thoroughly for a four marks question.
- As this unit is also allocated by more marks, much attention is needed.



Salivary glands of Cockroach



Mouth parts of Cockroach

VIII. Ecology and Environment

- Like units VI and VII, for this unit also more marks are allotted. At the same time, quantity of subject matter is also more.
- As all the topics are related the activities going on around us, understanding these topics is very easy and interesting also.
- Different definitions, abiotic factors in ecosystem and their effects on organisms; population interactions, adaptations, food chains, food web, energy flow, nutrient cycles, pollution etc. need special attention.
- All the three types of questions will be given in this unit.
- While reading concentrate your mind on the Lesson. Victory is yours.

Remember...

- ✓ You have to read more and more. To acquire good knowledge on particular topics you have to read more. Make note of points of what you read. Because it's all about Latin and Greek terms and terminologies in Zoology.
- ✓ Get the latest edition of Zoology Text Book Published by the Telugu Akademi / Board of Intermediate Education for reference and thorough study of the topics.
- ✓ You have to practice a much. Write the answers again and again. It seems laborious and old fashioned but one advantage through practice is you can improve your writing skills and your writing speed increases.
- ✓ An important aspect in Zoology is diagrams. Diagrams are the key factors during your exam preparation. If you study a topic straight, you might not understand it, but with diagram, the same concept can understood well. And during exams, one method which would more appropriate is, draw the diagram first, you can explain the concept easily referring to the diagram, chances of missing the points will be less.
- ✓ Develop patience. Every concept cannot be easily understood. If any concept is taking more time, leave it and begin with easy one. It will build your confidence and you can take on the earlier concept with ease.
- ✓ Start preparing as early as possible. Do not wait till the end. Opening the book at the last moment makes you panic and results in great disappointment.

ప్రతిభ

భారతదేశంలోని ఆర్థిక సంస్కరణలను మూడు ప్రతిపాదనలకు సంబంధించిన అంశంగా పరిగణించాలి. అవి: ప్రయివేటీకరణ, సరళీకృత విధానాల అమలు, ప్రపంచీకరణ. ప్రయివేటీకరణ - ప్రభుత్వరంగ సంస్థలు, విధులను ప్రయివేటు రంగపరం చేయడాన్ని తెలుపుతుంది. సరళీకృత విధానాలు - ప్రభుత్వ ఆంక్షలు, నియంత్రణలను సడలించి పారిశ్రామిక, ద్రవ్య, విత్త, విదేశీ విధానం, విదేశీ పెట్టుబడుల్లో ఉదార వైఖరిని పాటించడాన్ని వివరిస్తాయి. ప్రపంచీకరణ - మూలధనం, సాంకేతిక విజ్ఞానం, వస్తుసేవలు, శ్రామిక గమనశీలతపై ఆంక్షలను తొలగించి స్వేచ్ఛా విధానం ద్వారా 'విశ్వ గ్రామానికి' మార్గం సుగమం చేయడాన్ని సూచిస్తుంది.

ప్రపంచీకరణ అంటే ఏమిటి...?

జనరల్ స్టడీస్
ఇండియన్ ఎకానమీ



రచయిత
సీహెచ్. వెంకట్ రెడ్డి
అసిస్టెంట్ ప్రొఫెసర్

భారతదేశంలో ఆర్థిక సంస్కరణలు

సంస్కరణలకు పూర్వం భారతదేశంలో వృద్ధిరేటు అల్పంగా, అసంతృప్తికరంగా ఉండేది. దీనికి కారణం ప్రభుత్వరంగ సంస్థల అసమర్థత, ప్రయివేటు రంగంపై నియంత్రణలు, విదేశీ మూలధనం, విదేశీ పెట్టుబడులపై ఉన్న ఆంక్షలు. ఇలాంటి పరిస్థితుల నేపథ్యంలో 1991 ప్రారంభంలో భారతదేశం తీవ్రమైన ఆర్థిక సంక్షోభాన్ని ఎదుర్కొంది. 1980 దశకంలో భారత ప్రభుత్వం అమలు చేసిన సురక్షితంకాని స్థూల ఆర్థిక విధానాలే ఆర్థిక అసమతౌల్యానికి దారితీశాయి. 1980-81 లో స్థూల దేశీయోత్పత్తిలో 5.1 శాతంగా ఉన్న కోశలోటు 1990-91 నాటికి 7.8 శాతానికి చేరుకుంది. ఈ లోటు సర్దుబాటు కోసం ప్రభుత్వం దేశీయ రుణ సమీకరణ చేసింది. 1980-81 లో ఈ రుణం స్థూల దేశీయోత్పత్తిలో 30 శాతం కాగా, 1990-91 నాటికి 50 శాతానికి చేరింది. ఇంతేకాకుండా విదేశీ వ్యాపార చెల్లింపుల శేషపు కరెంట్ ఖాతా లోటు 1980-81 లో స్థూల దేశీయోత్పత్తిలో 1.39 శాతం లేదా 2 బిలియన్ డాలర్లు కాగా, 1990-91 నాటికి 3.9 శాతం లేదా 9.7 బిలియన్ డాలర్లకు పెరిగింది. ఈ విపత్కర పరిణామాల కారణంగా భారత ప్రభుత్వ విదేశీ రుణం 1980-81 లో జీడీపీలో 12 శాతం ఉండగా, 1990-91 నాటికి 23 శాతానికి చేరింది. విదేశీ మారక నిధులు కేవలం ఒక వారానికి సరిపడే దిగుమతుల స్థాయికి పడిపోయాయి. ద్రవ్యోల్బణం 1980-81 లో 6.7 శాతం నమోదు కాగా 1990-91 నాటికి 10 శాతానికి చేరుకుంది. దీనికి తోడు 1990 ఆఖరి దశకంలో ఏర్పడిన గల్ఫ్ సంక్షోభం పెట్రోలు ధరల పెరుగుదలకు కారణమై ఆర్థిక సంక్షోభాన్ని మరింత తీవ్ర స్థాయికి చేర్చింది.

ఆర్థిక సంక్షోభాన్ని నివారించి అంతర్గత, బహిర్గత నమ్మకపు స్థాయిని నిలబెట్టుకోవడానికి అప్పటి ప్రధాని పి.వి.నరసింహారావు, ఆర్థిక మంత్రి మన్మోహన్ సింగ్ చొరవతో 1991 లో ఆర్థిక సంస్కరణలను ప్రవేశపెట్టారు. అందుకే వీటిని 'రావు-మన్మోహన్ నమూనా' అని కూడా పిలుస్తారు. ఈ సంస్కరణల ఫలితంగా భారతదేశ ఆర్థిక వ్యవస్థలో చెప్పుకోదగ్గ స్థాయిలో విధానపరమైన మార్పులు చోటు చేసుకున్నాయి. ప్రభుత్వం ప్రపంచస్థాయిలో దేశం శీఘ్రతర ఆర్థికాభివృద్ధి సాధించే దిశగా సరళీకరణ, ప్రయివేటీకరణ, ప్రపంచీకరణ (LPG) విధానాన్ని అమలు చేసింది.

ఆర్థిక సంస్కరణల లక్ష్యాలు

ఎ) కోశ లోటును, రెవెన్యూ లోటును తగ్గించడం.
బి) ప్రభుత్వరంగ పరిధిని తగ్గించి, ప్రయివేటు రంగానికి అప్పగించడం.
సి) పారిశ్రామిక లైసెన్సులు ఎత్తివేయడం.
డి) విదేశీ పెట్టుబడులను ప్రోత్సహించడం, విదేశీ వ్యాపారంలో సుంకాలు, కోటాలు ఎత్తివేయడం.
ఇ) ఆర్థిక వృద్ధిరేటును పెంచడం.
ఎఫ్) సంపూర్ణ ఉద్యోగితను సాధించడానికి ఉపాధిని విస్తరించడం.
జి) పేద, ధనిక వర్గాల మధ్య వ్యత్యాసాలు తగ్గించడం.
హెచ్) దారిద్ర్య రేఖకు దిగువన ఉన్న జనాభాను తగ్గించడం.
ఐ) ప్రాంతీయ అసమానతలు తగ్గించడం.

సంస్కరణల్లోని ముఖ్యాంశాలు

1980 వ దశకం మధ్యలో రాజీవ్‌గాంధీ ప్రభుత్వం విదేశీ వర్తకం, సాంకేతిక పరిజ్ఞాన బదిలీ, విదేశీ మూలధనంపై ఆంక్షలను సడలించడానికి ప్రయత్నించినప్పటికీ, పూర్తిస్థాయి సంస్కరణలు మాత్రం 1991 లోనే జరిగాయి. ఈ నూతన ఆర్థిక సంస్కరణలను రెండు విధాలుగా చెప్పవచ్చు. 1) స్వల్పకాలానికి సంబంధించిన స్థూల ఆర్థిక స్థిరీకరణ చర్యలు, 2) దీర్ఘకాలానికి సంబంధించిన నిర్మాణాత్మక సర్దుబాటు చర్యలు.

స్థూల ఆర్థిక స్థిరీకరణ చర్యలు

ఆర్థిక వ్యవస్థలో వెంటనే సర్దుబాటు చేసేందుకు ఉపయోగించిన ఈ చర్యలనే డిమాండ్ నిర్వహణ చర్యలు అంటారు. దీనిలో భాగంగా ద్రవ్య సప్లయ్‌ని తగ్గించడం ద్వారా ద్రవ్యోల్బణాన్ని తగ్గించడం, కోశ సర్దుబాటు చర్యల్లో భాగంగా రాబడిని పెంచి, వ్యయాలను తగ్గించడం, విదేశీ చెల్లింపుల్లో లోటును తగ్గించేందుకు మూల్యహీనీకరణ లాంటి చర్యలను సూచించారు.

వీటిలో ప్రధానంగా పన్ను రాబడిని పెంచేందుకు 1991, 1998 లలో రాజా చెల్లయ్య కమిటీని, ప్రణాళికేతర వ్యయాన్ని తగ్గించేందుకు 2000 లో గీతాకృష్ణన్ కమిషన్‌ను నియమించారు. ఇవేకాకుండా పన్నేతర రాబడిని పెంచేందుకు నీటిపారుదల, విద్యుత్, రోడ్లు మొదలైన వాటిపై యూజర్ చార్జీలు విధించారు. కోశలోటును తగ్గించేందుకు భారత ప్రభుత్వం 2003 లో 'కోశ సంస్కరణల బడ్జెటరీ నిర్వహణ చట్టాన్ని' (FRBM) ప్రవేశపెట్టింది. దీనిలో భాగంగా అన్ని రాష్ట్రాలు రెవెన్యూ లోటును 2008–09 నాటికి 0 శాతానికి, కోశలోటును 3 శాతానికి తగ్గించగలగాలి. ఈవిధంగా తగ్గించిన రాష్ట్రాలకు కేంద్ర ప్రభుత్వం ప్రోత్సాహకాలను అందిస్తుంది. విదేశీ వ్యాపార చెల్లింపుల్లో లోటును తగ్గించేందుకు 1991 జులై 1, 3 తేదీల్లో రెండు సార్లు మూల్యహీనీకరణ (18% నుంచి 19% మేరకు) చేశారు.

నిర్మాణాత్మక సర్దుబాటు చర్యలు

ఇవి దీర్ఘ కాలానికి చెందినవి. సప్లయ్ ఆర్థిక వ్యవస్థకు సంబంధించినవి. దీనిలో భాగంగానే భారత ప్రభుత్వం సరళీకరణ, ప్రయివేటీకరణ, ప్రపంచీకరణ అనే మూడు విధానాలను ప్రవేశ పెట్టడానికి కృషిచేసింది.

సరళీకరణ (Liberalisation)

ప్రభుత్వం నియంత్రిత, కేంద్రీకృత ఆర్థిక వ్యవస్థకు స్వేచ్ఛను కల్పించడాన్ని 'సరళీకరణ' అంటారు. అంటే ప్రభుత్వ జోక్యం తగ్గించి, మార్కెట్ శక్తులకు స్వేచ్ఛను కల్పించడం. లైసెన్సులు, పెట్టుబడి లాంటి విషయాల్లో సరళీకరణ వైపు మొగ్గుచూపారు. సంస్కరణలకు పూర్వం ఏ పరిశ్రమ స్థాపించాలన్నా ప్రభుత్వం నుంచి లైసెన్సులు పొందాల్సి వచ్చేది. కానీ, 1991 ఆర్థిక సంస్కరణల్లో భాగంగా, సరళీకరణ విధానం ద్వారా 18 రకాల పరిశ్రమలు మినహా మిగతా వాటికి లైసెన్సులు ఎత్తివేశారు. ప్రస్తుతం వీటి సంఖ్యను ఆల్కహాలు, సిగరెట్లు, ప్రమాదకర రసాయనాలు, రక్షణ పరికరాలు, పారిశ్రామిక పేలుడు పదార్థాల్లాంటి 5 పరిశ్రమలకు పరిమితం చేశారు.

విదేశీ పెట్టుబడులపై పరిమితిని సవరించారు. 49 శాతం అనే పరిమితిని ఎత్తివేశారు. చాలా పరిశ్రమల్లో 74 శాతం వరకు, కొన్ని గుర్తించిన పరిశ్రమల్లో 100 శాతం విదేశీ పెట్టుబడులను ఆహ్వానించారు. గనులు, పోర్టులు, టూరిజం, తేయాకు, కాఫీ, రబ్బరు లాంటి తోట పంటలు, కొరియర్ సేవలు లాంటి వాటిలో 100 శాతం విదేశీ పెట్టుబడులను అనుమతించారు.

ఏకస్వామ్యాల నియంత్రణ చట్టం (MRTP) పరిశ్రమల స్థాపన, విస్తరణకు అవరోధంగా మారిందని గుర్తించి సరళీకరణలో భాగంగా దీన్ని సవరించారు. మౌలిక రంగాలను ప్రభుత్వ రంగానికి పరిమితం చేసి, ఇతర పరిశ్రమల్లో ప్రయివేటు పెట్టుబడులను ప్రోత్సహించారు. పారిశ్రామిక తీర్మానాల్లో పరిశ్రమలను అత్యంత ప్రభావితం చేసిన వాటిలో 1991, జులై 24 న ప్రవేశపెట్టిన తీర్మానం ప్రధానమైంది. ప్రపంచీకరణ భావాలు దీనిపై ప్రభావం చూపాయి. ఆర్థిక సంస్కరణల్లో భాగంగా విదేశీ సాంకేతిక పరిజ్ఞానాన్ని దిగుమతి చేసుకోవడానికి విధానాలను సరళతరం చేశారు. 1991 నుంచి విదేశీ మారక నియంత్రణ చట్టాన్ని (FERA) సడలిస్తూ, విదేశాల్లో భారతీయులు జరిపే లావాదేవీల విషయంలో స్వేచ్ఛను పెంచారు. చివరకు FERA ను 1999 లో విదేశీ మారక నిర్వహణ చట్టం (FEMA) గా మార్చారు. FEMA ను 2000 జూన్ 1 నుంచి అమల్లోకి తెచ్చారు.

ప్రయివేటీకరణ (Privatisation)

గత రెండున్నర దశాబ్దాలుగా ఎంతో ప్రాచుర్యం పొందిన పదం ప్రయివేటీకరణ. దీనికి అర్థం ప్రజల జీవన ప్రమాణాలను ప్రభావితం చేసే కార్యకలాపాల నుంచి ప్రభుత్వం వైదొలగి, మార్కెట్ వ్యవస్థను పటిష్ఠం చేయడం. పబ్లిక్ సంస్థల యాజమాన్యం, నిర్వహణ భారాన్ని ప్రయివేటుపరం చేసే ప్రయివేటీకరణ ప్రక్రియను 1969 లో ఆచార్య పీటర్ డ్రకర్ తన 'The Age of Discontinuity' లో ప్రస్తావించారు. 1980 లో మార్గరెట్ థాచర్ ఇంగ్లండ్‌లో పబ్లిక్ రంగ సంస్థలను ప్రయివేటు సంస్థలకు అప్పగించే ప్రక్రియ చేపట్టడంతో ఈ భావన ప్రాచుర్యంలోకి వచ్చింది.

1980 లలో మన దేశంలో కొన్ని రంగాల్లో ప్రయివేటీకరణ ప్రవేశ పెట్టినప్పటికీ ఆశించిన ఫలితాలనివ్వలేదు. ప్రపంచవ్యాప్తంగా రాజకీయ పరిణామాలు, దేశంలో ఏర్పడిన ఆర్థిక సంక్షోభం కారణంగా 1991 లో ప్రవేశపెట్టిన నూతన ఆర్థిక విధానం ప్రయివేటీకరణ ప్రక్రియకు పెద్దపీట వేసింది. పబ్లిక్‌రంగ సంస్థల యాజమాన్యం, ఆస్తులు ప్రయివేటుపరం చేయడం వల్ల సంస్థ యాజమాన్య సామర్థ్యం మెరుగుపడి, ఆర్థిక సమర్థత పెరుగుతుందన్న వాదం బలపడింది.

ప్రయివేటీకరణ ప్రక్రియను మన దేశంలో Disinvestment, ఇంగ్లండ్‌లో Denationalisation, ఆస్ట్రేలియాలో Prioritisations, బొలీవియాలో Industrial transition, బ్రెజిల్‌లో Destatisations, న్యూజిలాండ్‌లో Assets Sales Programme అనే భావనల ద్వారా అమలుచేస్తున్నారు.

1991 లో ప్రయివేటీకరణలో భాగంగా ప్రభుత్వానికి కేటాయించిన పరిశ్రమలను ప్రయివేటు రంగానికి అప్పగించారు. తద్వారా ప్రభుత్వ రంగానికి కేటాయించిన పరిశ్రమలను 8 కి తగ్గించారు. ప్రస్తుతం ఈ పరిశ్రమల సంఖ్యను 2 కి తగ్గించారు. అణుశక్తి, రైల్వే రవాణా మినహా మిగతా అన్ని పరిశ్రమలను ప్రయివేటు రంగంలో స్థాపించుకోవచ్చు.

ప్రయివేటీకరణలో భాగంగానే ప్రభుత్వరంగ సంస్థల్లోని పెట్టుబడుల ఉపసంహరణ విధానాన్ని రూపొందించారు. ప్రభుత్వరంగ సంస్థల్లో ప్రభుత్వానికి ఉన్న వాటాలను ప్రజలకు, సంస్థలకు, మ్యూచువల్ ఫండ్స్‌కు అమ్మివేయడాన్ని 'పెట్టుబడుల ఉపసంహరణ' (Disinvestment) అంటారు. వ్యూహాత్మకంకాని ప్రభుత్వరంగ సంస్థల్లో భారీగా పేరుకుపోయిన ప్రభుత్వ వనరులను సాంఘిక రంగం వైపు మళ్లించడం, మితిమీరుతున్న ప్రభుత్వ రుణ భారాన్ని తగ్గించే లక్ష్యంతో పెట్టుబడుల ఉపసంహరణ విధానాన్ని ప్రవేశపెట్టారు. పెట్టుబడుల ఉపసంహరణ ద్వారా వచ్చిన నిధులను 75 శాతం సాంఘిక సేవలపై, మిగిలిన 25 శాతం లాభాలు వచ్చే ప్రభుత్వ రంగ సంస్థల్లో పెట్టుబడులు పెడతామని ప్రభుత్వం హామీ ఇచ్చింది.

ప్రభుత్వం అనుసరించే సరైన పెట్టుబడుల ఉపసంహరణ వ్యూహాన్ని సూచించమని ప్రొఫెసర్ రంగరాజన్ అధ్యక్షతన 1992 లో కమిటీని నియమించారు. అదేవిధంగా దీర్ఘకాలంలో ఉత్తమమైన పెట్టుబడుల ఉపసంహరణ కార్యక్రమాన్ని సూచించేందుకు జి.వి.రామకృష్ణ అధ్యక్షతన 1996 లో పెట్టుబడుల ఉపసంహరణ కమిషన్‌ను నియమించారు. తర్వాత దీన్ని పునర్ వ్యవస్థీకరించి ఆర్.హెచ్.పాటిల్ అధ్యక్షతన కమిషన్‌ను నియమించారు. పెట్టుబడుల ఉపసంహరణ ప్రక్రియను వేగవంతం చేయడానికి ఎన్డీయే ప్రభుత్వం 2000 లో పెట్టుబడుల ఉపసంహరణ మంత్రిత్వ శాఖను ఏర్పాటు చేసింది.

ప్రపంచీకరణ (Globalisation)

వస్తుసేవలు, మూలధనం, సాంకేతిక విజ్ఞానం, శ్రామికుల ప్రవాహానికి ఎలాంటి అవరోధాలు ఏర్పడకుండా ప్రపంచ ఆర్థిక వ్యవస్థలను అనుసంధానం చేసే ప్రక్రియను ప్రపంచీకరణగా వ్యవహరిస్తారు. ప్రపంచీకరణ నాలుగు అంశాల పరిధిలో జరుగుతుంది.

ఎ) వాణిజ్య అవరోధాలు తగ్గించి, వివిధ దేశాల మధ్య వస్తుసేవల ప్రవాహానికి ఉన్న ఇబ్బందులను తొలగించడం.
బి) సాంకేతిక విజ్ఞాన ప్రవాహానికి అనుకూల వాతావరణాన్ని కల్పించడం.
సి) మూలధన ప్రవాహానికి అనుకూల వాతావరణం కల్పించడం.
డి) శ్రామిక గమనశీలతను పెంచడానికి అనుకూలంగా ప్రోత్సహించడం.

ఆచార్య జగదీశ్ భగవతి 'దేశ ఆర్థిక వ్యవస్థను అంతర్జాతీయ ఆర్థిక వ్యవస్థతో అనుసంధానం చేసి వ్యాపారం, విదేశీ ప్రత్యక్ష పెట్టుబడులు, స్వల్పకాల మూలధనం, మానవ వనరులు, సాంకేతిక విజ్ఞాన ప్రవాహాన్ని కొనసాగించడాన్ని స్వేచ్ఛా ఆర్థిక ప్రపంచీకరణ'గా నిర్వచించారు. 'దేశాల రాజకీయ సరిహద్దులను దాటి ఆర్థిక కార్యకలాపాలను విస్తరించడమే ప్రపంచీకరణ' అని దీపక్ నాయర్ నిర్వచించారు.

ప్రపంచీకరణ లక్షణాలు

ఎ) అంతర్జాతీయ ద్రవ్య వ్యవహారాల్లో వేగవంతమైన వృద్ధి.
బి) వ్యాపార రంగంలో వృద్ధి వేగం సాధించడం, ప్రత్యేకించి బహుళజాతి సంస్థల వ్యాపార వృద్ధి.
సి) బహుళ జాతి సంస్థల ద్వారా విదేశీ ప్రత్యక్ష పెట్టుబడుల్లో పెరుగుదల.
డి) గ్లోబల్ మార్కెట్ల ఆవిర్భావం.
ఇ) రవాణా, కమ్యూనికేషన్ రంగాల శీఘ్రతర వృద్ధి వల్ల సాంకేతిక పరిజ్ఞానాన్ని విస్తరించడం.

ప్రపంచీకరణ దిశగా చర్యలు

భారతదేశం ప్రపంచీకరణ దిశగా మూడు ముఖ్యమైన చర్యలను చేపట్టింది. i) రూపాయి బహిర్గత విలువ సవరణ, రూపాయి పరివర్తనం.
ii) దిగుమతుల సరళీకరణ.
iii) వివిధ దేశీయ ఉత్పత్తి రంగాల్లో విదేశీ పెట్టుబడులను ఆకర్షించడం.

విదేశీ మారక ద్రవ్య మార్కెట్లో ప్రభుత్వ జోక్యం లేకుండా డిమాండ్, సప్లయ్ శక్తుల ద్వారా ద్రవ్యం విలువను నిర్ణయించడాన్ని ప్రపంచీకరణ ప్రక్రియలో అతి ముఖ్యమైన చర్యగా పరిగణిస్తున్నారు. 1991 లో నూతన ఆర్థిక సంస్కరణలు ప్రవేశపెట్టిన తర్వాత రూపాయిని పరివర్తనం చేసే ప్రయత్నం జరిగింది. ఈ దిశగా భారత ప్రభుత్వం రెండు దశల్లో జులై 1, 3 తేదీల్లో రూపాయి విలువను 18-19 శాతం వరకు తగ్గించి, మూల్యహీనీకరణ చేసింది.

ఆ తర్వాత సంపూర్ణ పరివర్తనం (Full Convertability) లక్ష్యాన్ని చేరుకునే ప్రయత్నంలో పురోగమన చర్యలు చేపట్టింది. 1992-93 బడ్జెట్‌లో పాక్షిక పరివర్తనం ద్వారా ద్వంద్వ మారకరేటు విధానాన్ని ప్రవేశపెట్టింది. ఈ పద్ధతిలో 40 శాతం విదేశీ మారక ద్రవ్య సంపాదనలను అధికార రేటు వద్ద, మిగిలిన 60 శాతం విదేశీ మారక ద్రవ్య సంపాదనలను మార్కెట్ నిర్ణయించిన రేటు వద్ద ఎగుమతిదారులు పరివర్తనం చేసుకున్నారు. 1993-94 బడ్జెట్‌లో వాణిజ్య ఖాతా లావాదేవీల ద్వారా పొందిన మారకపు ద్రవ్యాన్ని సంపూర్ణంగా (మార్కెట్ నిర్ణయించిన రేటు వద్ద) పరివర్తనం చేసుకునే అవకాశం కల్పించింది. 1994 ఆగస్టు 19 న వర్తమాన ఖాతా లావాదేవీలకు సంపూర్ణ పరివర్తనాన్ని ప్రవేశపెట్టింది.

ఉద్యోగుల సేవలను క్రమబద్ధీకరించాలి

విజయనగరం కోట, న్యూస్‌టుడే: విద్యుత్తు శాఖలో గుత్త కార్మికులను క్రమబద్ధీకరించాలని కోరుతూ సెప్టెంబరు 1న సమ్మె నోటీసు ఇస్తున్నట్లు యునైటెడ్ ఎలక్ట్రిసిటీ కాంట్రాక్టు వర్కర్సు యూనియన్ గౌరవ అధ్యక్షుడు జి.అప్పలసూరి, అధ్యక్షుడు టి.వి.రమణ, ప్రధాన కార్యదర్శి ఎన్.వెంకటఅప్పారావు తెలిపారు. తెలంగాణ ప్రభుత్వం ఇటీవల కాలంలో మంచి నిర్ణయం తీసుకుందని, ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం అదే విధంగా ముందుకు సాగాలని వారు కోరారు. సమాన పనికి సమానవేతనం తీర్పును అమలు చేయాలని వారు కోరారు.

యువత మొక్కలు పెంచి సంరక్షించాలి

విజయనగరం అర్బన్, న్యూస్‌టుడే: మొక్కలు పెంచి సంరక్షించాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిపైనా ఉందని ఆంధ్ర విశ్వవిద్యాలయం విజయనగరం ప్రాంగణం ప్రత్యేకాధికారి జి.యోహన్‌బాబు తెలిపారు. బుధవారం ప్రాంగణంలో వనం-మనం కార్యక్రమంలో మాట్లాడారు. విద్యార్థులు ఒక ఉద్యమంలా ఈ కార్యక్రమాన్ని ముందుకు తీసుకెళ్లాలన్నారు. భావితరాలకు మంచి బతుకునివ్వాలన్నారు. జాతీయసేవా పథకం అధికారి డా.ఎన్.వి.ఎస్.సూర్యనారాయణ మాట్లాడుతూ మొక్కలను బహుమతిగా ఇవ్వడం అలవాటుగా మారాలన్నారు. మొక్కలు నాటే కార్యక్రమాన్ని స్వచ్ఛందంగా చేపట్టాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో అధ్యాపకులు శీర హేమలత, పొదిలాపు హనుమంతరావు, లక్ష్మయ్య, హిమబిందు, ప్రసాద్ పాల్గొన్నారు.



ఏయూ ప్రాంగణంలో మొక్క నాటుతున్న ప్రత్యేకాధికారి

ఈటీవీలో ఈనాడు

ఉదయం

05-45: **ఆరాధన:** శతక శంఖారావం ముగింపు మహోత్సవం... 06-30: **అన్నదాత,** 07-00: **ఈటీవీ న్యూస్,** 07-30: **శుభమస్తు:** విద్యాగణపతి ప్రత్యేకత ఏమిటి? వ్యాపారం పెరగడానికి గణేశ శ్రీవాస్తురీత్యా ఏం చేయాలి?, 08-30: **టాలీవుడ్ టైమ్,** 09-00: **ఈనాడు సినిమా: పాడుతా తీయగా...** (వినీత్, హీరా).

మధ్యాహ్నం

12-00: **అభి'రుచి':** ఘుమఘుమలు **'వంకాయ బజ్జీ కూర',** మీచేతి వంట **'పెసల పులావ్', 'మేథి క్యారెట్ ఫ్రై',** జస్ట్ ఎ మినిట్ **'బేసిన్ బర్ఫీ'** తయారు చేసే విధానం, ఇంటింటి వంటింటి చిట్కాలు.., 01-00: **స్టార్ మహిళ** (మెగా గేమ్ షో), 02-00: **అభిషేకం** (డైలీ సీరియల్), 02-30: **అత్తారింటికి దారేది** (డైలీ సీరియల్), 03-00: **సీతమ్మ వాకిట్లో సిరిమల్లె చెట్టు (విధి 2)** (డైలీ సీరియల్), 03-30: **ఆడదే ఆధారం** (డైలీ సీరియల్).

సాయంత్రం

04-00: **వసంతం** (డైలీ సీరియల్), 04-30: **జీన్స్-2** (రిపీట్), 05-30: **ఆడాళ్ళా మజాకా:** రావులపాలెం అతివలు ఉత్సాహంగా పాల్గొన్న గేమ్ షో..., 06-00: **శ్రీ భాగవతం** (భక్తి రసాత్మక దృశ్య కావ్యం) (డైలీ సీరియల్), 06-30: **ఒకరికి ఒకరు** (డైలీ సీరియల్)

రాత్రి

07-00: **సావిత్రి** (డైలీ సీరియల్), 07-30: **మనసు మమత** (డైలీ సీరియల్), 08-00: **స్వాతిచినుకులు** (డైలీ సీరియల్), 08-30: **నా పేరు మీనాక్షి** (డైలీ సీరియల్), 09-00: **ఈటీవీ న్యూస్,** 09-30: **జబర్దస్త్:** మనసారా నవ్వుకోవడానికి మంచి సమయం..., 10-30: **జబర్దస్త్ జల్సాటైం...**

ఈటీవీ ప్లస్

ఉదయం 11:00 కిక్ రిపీట్
మధ్యాహ్నం 12:00 జబర్దస్త్ రిమిక్స్
01:00 ఆనందోబ్రహ్మ రిపీట్
01:15 డిజె రిపీట్
01:30 పటాస్ రిపీట్
02:00 అల్లరే అల్లరి రిపీట్
02:30 సరదాగా కాసేపు రిపీట్
03:00 తారక్ మామా అయ్యోరామ రిపీట్
03:30 ఈ-జంక్షన్ రిపీట్
సాయంత్రం
04:30 ఎక్స్‌ప్రెస్ రాజా
05:00 జిల్ జిల్ జిగా
06:00 అమృతం రిపీట్
06:30 ఎక్స్‌ప్రెస్ రాజా
రాత్రి
07:30 తారక్ మామా అయ్యోరామ
08:00 పోవే..పోరా
09:00 పటాస్
09:30 మైకేల్ మదన్ కామరాజు
09:45 ది బ్రేకప్ కన్సల్టెంట్
10:00 ఆనందోబ్రహ్మ
10:15 డిజె
10:30 ఎక్స్‌ప్రెస్ రాజా రిపీట్
11:00 పటాస్ రిపీట్
11:30 ఎక్స్‌ప్రెస్ రాజా రిపీట్

ఈటీవీ లైఫ్

- ★ మానస (ఉ.6:00, సా. 6.00, రా. 11.00)
- ★ డా. ఈటీవి (ఉ. 6:30, 11:00, మ. 3:30. రా. 7:30)
- ★ యోగమంత్ర (ఉ.7:00, సా.5:30, రా.11:30)
- ★ గెట్‌సెట్‌ఫిట్ (ఉ. 7:30, సా. 5:00, రా. 10:30)
- ★ అమృతం (ఉ.8:00, మ.12:30, రా. 8:00)
- ★ హెల్దీ & టేస్టీ – (ఉ.8:30, మ.01:00, రా.8:30)
- ★ ఆరోగ్యమస్తు (ఉ.09:00, 10:30, మ.3:00, రా.09:00)
- ★ జీవనరేఖ చైల్డ్ కేర్ - (ఉ.09:30, మ.2:00, సా.04:00, రా. 7:00)
- ★ బాడీ మైండ్ & సోల్ - సుఖజీవనం (ఉ.10:00, మ.2:30, రా. 9:30).
- ★ విహారి (మ.12:00, సా.6:30, రా.10:00)
- ★ హెల్దీ డయాబెటిక్ (మ.1:30)

ఈటీవీ సినిమా

ఉదయం: 6-00: మధురిమలు, 7-00: సన్‌రైజ్ సినిమా: మిస్ 420 (అశ్వని నాచప్ప, రాజ్‌కుమార్), 10-00: మార్నింగ్ షో: రాధా కల్యాణం (రాధిక, చంద్రమోహన్), మధ్యాహ్నం: 1-00: మాట్నీ: పోకిరి రాజా (వెంకటేశ్, రోజా), సాయంత్రం: 4-00: ఈవినింగ్ షో: ఖబడ్దార్ (సాయికుమార్, భావన), రాత్రి: 7-00: ఫస్ట్ షో: బుద్ధిమంతుడు (ఏఎన్నార్), 10-00: యువ దర్శకుడు హను రాఘవపూడితో గుర్తుకొస్తున్నాయి...

ఈటీవీ అభిరుచి

ఉ.6.00: బ్రేక్ ఫాస్ట్ షో - ఫ్రైడ్ స్ప్రింగ్ రోల్స్ & కాఫీ బీన్ అండ్ మూంగ్ స్ప్రౌట్స్ దోశ, ఉ.8.00, రా.9:00: బ్రేక్ ఫాస్ట్ షో – ఎగ్ స్ప్రింగ్ రోల్స్ & కాఫీ బీన్ చికెన్ నగ్గెట్స్, ఉ.10.00: పిండివంటలు, ప్రసాదాలు – చిట్టి చెగోడీలు & పులిహోర, ఉ.11.00, రా.10.45: గోరు ముద్దలు – స్వీట్ పన్నీర్ బుర్జీ, ఉ.11.15, రా.8:30: డైట్ మెనూ (డయాబెటిక్ రెసిపీ) – డైజెస్టివ్ డ్రింక్, ఉ.11.30, రా.8:00: గాయత్రీ గోల్డ్ "బాబాయ్ హోటల్" - గన్ పౌడర్ & ఇడ్లీ, మ.12.00: టేస్ట్ ఆఫ్ ఇండియా (తమిళనాడు క్యూసైన్) - డ్రై ఫ్రూట్స్ సుజీయాం, మ.12.15, రా.10:15: మమ్మీస్ కిచెన్ – రామ్ లడ్డూ, మ.12.30, రా.8.45: "కౌ అండ్ కాఫ్" సూపర్ చెఫ్ - బ్రేక్‌ఫాస్ట్ ఉప్మా, మ.12.45: సూప్స్ & స్టార్టర్స్ - ప్రాన్స్ అండ్ బేబికార్న్ కట్‌లెట్, మ.1.00, రా.7.00: వావ్ ఏమి రుచి (మిక్స్‌డ్ క్యూసైన్) – లాంబ్ స్కివర్స్ & జింజర్ గార్లిక్ ఆసియన్, మ.1.30, రా.10.00: చట్‌పట్ (అత్తమ్మ రుచుల స్పెషల్) - చికెన్ మిర్చి బజ్జీ, మ.1.45, రా.7.30: ట్రెండీ ట్రీట్స్ – పెరటి రుచులు, మ.2.15, రా.10.30: డిజైనర్ డిష్ – కోల్హాపూరి పన్నీర్, మ.2.30: చోటా షెఫ్ – చికెన్ చీజ్, మ.5.15: స్నాక్స్ - పన్నీర్ చీజ్ తవ రోటీ.

ఈటీవీ ఆంధ్రప్రదేశ్ కార్యక్రమాలు

ఉదయం: 05-30 తమసోమా జ్యోతిర్గమయ, 06-00 ఘంటారావం, 06-30 ప్రార్థనా సమయం, 07-00 అంతర్యామి, 07-30 ఈటీవీ 360 ⁰, 08-30 యువ, 09-00 ఘంటారావం, 09-30 సుఖీభవ (రిపీట్), 10-00 ఘంటారావం, 10-30 ఈటీవీ టాకీస్ (రిపీట్), 11-00 ఘంటారావం,11-30 ఇదీ సంగతి!, **మధ్యాహ్నం:** 12-00 ఘంటారావం, 12-30 ప్రత్యేక వాణిజ్య కార్యక్రమం, 01-00 ఈటీవీ 360 ⁰, 02-00 సఖి, 02-30 ఘంటారావం, 02-35 సఖి, 03-00 ఘంటారావం, 03-30 సుఖీభవ: **లాలిజో పాపాయి, సాయంత్రం:** 04-00 ఘంటారావం, 04-30 తీర్థయాత్ర: శ్రీ సిద్ధివినాయక స్వామి మందిరం, ప్రభాదేవి, ముంబయి, 05-00 ఘంటారావం, 05-30 అంతర్యామి, 06-00 ఘంటారావం, 06-30 జై కిసాన్, **రాత్రి:** 07-00 ఘంటారావం,07-30 ఇదీ సంగతి, 08-00 ఈటీవీ 360 ⁰, 09-00 ప్రతిధ్వని, 09-30 యువ, 10-00 ఘంటారావం, 10-30 ఈటీవీ టాకీస్, 11-00 ఘంటారావం,11-30 ఇదీ సంగతి (రిపీట్)

ఈటీవీ తెలంగాణ కార్యక్రమాలు

ఉదయం: 05-30 తమసోమా జ్యోతిర్గమయ, 06-00 ఘంటారావం, 06-30 యువ (రిపీట్), 07-00 అంతర్యామి, 07-30 ఈటీవీ 360 ⁰, 08-30 యువ, 09-00 ఘంటారావం, 09-30 ఈటీవీ టాకీస్, 10-00 ఘంటారావం, 10-30 సుఖీభవ (రిపీట్), 11-00 ఘంటారావం, 11-30 ఇదీసంగతి!, **మధ్యాహ్నం:** 12-00 ఘంటారావం, 12-30 కమర్షియల్ స్లాట్, 01-00 ఈటీవీ 360 ⁰, 02-00 సఖి, 02-30 ఘంటారావం, 02-35 సఖి, 03-00 ఘంటారావం, 03-30 తీర్థయాత్ర: శ్రీ అష్టవినాయక దర్శనం, మహారాష్ట్ర, **సాయంత్రం:** 04-00 ఘంటారావం, 04-30 సుఖీభవ: **లాలిజో పాపాయి,** 05-00 ఘంటారావం, 05-30 అంతర్యామి (రిపీట్), 06-00 ఘంటారావం, 06-30 జైకిసాన్, **రాత్రి:** 07-00 ఘంటారావం, 07-30 ఇదీ సంగతి, 08-00 ఈటీవీ 360 ⁰, 09-00 ప్రతిధ్వని, 09-30 యువ, 10-00 ఘంటారావం, 10-30 ఈటీవీ టాకీస్, 11-00 ఘంటారావం, 11-30 ఇదీ సంగతి (రిపీట్).

ఏ ఛానల్లో ఏముంది.. 31-08-2017

SVBC (TTD) — **ఉదయం:** 05-30 సుప్రభాత వైభవం, 06-30 శుభోదయం + నిత్య పూజలివిగో, 07-00 విష్ణుసహస్ర నామ స్తోత్రం, 07-30 శ్రీవారి సేవలు (తిరుప్పావడసేవ), 08-00 శతమానంభవతి, 08-30 పూజకు వేళాయే - దత్తాత్రేయుడు, 09-00 ఆధ్యాత్మిక విశేషాలు, 09-30 భక్తిగీత మాలిక, 10-00 ఆధ్యాత్మిక విశేషగలు - కన్నడ, 10-30 లైవ్ పద్మావతి అమ్మవారి కల్యాణం - తిరుచానూరు, 11-30 ప్రత్యేక వార్తలు - ఆముక్త మాల్యద, **మధ్యాహ్నం:** 12-00 లైవ్ కల్యాణోత్సవం, 01-00 ఆధ్యాత్మిక విశేషాలు, 01-30 విష్ణు సహస్ర నామామృతం, లైవ్‌డోలోత్సవం, 02-00 లైవ్ ఆర్జిత బ్రహ్మోత్సవం, 02-30 లైవ్ వసంతోత్సవం, 03-00 అన్నమయ్య పాటకు పట్టాభిషేకం (రీపీట్), **సాయంత్రం:** 04-30 క్షేత్రదర్శిని, 05-00 లైవ్ ఎస్.డి.సేవ + ప్రత్యేక వార్తలు, అళ్వార్ శ్రీసూక్తి, 06-00 లైవ్ నాదనీరాజనం - తిరుమల, **రాత్రి:** 07-30 లైవ్ ఘంటానాధం + శ్రీనివాస గద్యం + లక్ష్మీనరసింహ కరావలంబస్తోత్రం, 08-00 నేను - నాస్వామి, 08-30 ధర్మసోపానాలు - చాగంటి, 09-00 ఆలయదర్శనం - కర్నాటక, 09-30 దేవీ సప్తశతి - సామవేదం, 10-00 ఆధ్యాత్మిక విశేషాలు, 10-30 మహాభారతం అశ్వమేధపర్వం.

భక్తి TV — **ఉదయం:** 06-00 సాయి హారతి, 06-30 సద్గురు స్తోత్రం, 7-00 అర్చన, 7-30 సాయి గీతామృతం, 08-00 గణపతి దర్శనం, 08-30 మహాగణపతిం (లైవ్), 09-00 సంపూర్ణ రామాయణం, 11-00 ధర్మసందే హాలు, **సాయంత్రం:** 04-30 గణపతి దర్శనం, 05-00 శ్రీగణేశస్తోత్రం, 05-30 సాయి గీతామృతం, 06-00 సద్గురు స్తోత్రం, 07-00 భక్తివిశేషాలు, **రాత్రి:** 07-30 అమృతకలశం, 08-00 మహాగణపతిం(లైవ్), 08-30 రామాయణ తరంగిణి, 09-00 జై..జై..గణేశా., 09-30 వినాయక వైభవం, 10-00 ధర్మసందేహాలు, 10-30 భక్తివిశేషాలు.

జీ తెలుగు — **ఉదయం:** 07-30 శుభమస్తు, 08-00 సినిమా: త్రిపుర, 11-00 కామెడి ఖిలాడీలు రిపీట్, **మధ్యాహ్నం:** 12-00 గోల్డ్ రష్, 01-00 బతుకు జట్కా బండి, 02-00 గృహప్రవేశం, 02-30 నా కోడలు బంగారం, 03-00 సూర్యవంశం రిపీట్, 03-30 వారెవా, **సాయంత్రం:** 04-00 కామెడి ఖిలాడీలు, 05-00 జై కృష్ణా ముకుంద మురారి, 05-30 కుంకుమ భాగ్య, 06-00 పక్కింటి అమ్మాయి, 06-30 రామా సీతా.., **రాత్రి:** 07-00 అమెరికా అమ్మాయి, 07-30 ముద్దమందారం, 08-00 దట్ ఈజ్ మహాలక్ష్మీ, 08-30 పున్నాగ, 09-00 కళ్యాణ వైభోగం, 09-30 ముత్యాలముగ్గు, 10-00 సూర్యవంశం, 10-30 ఇన్‌స్పెక్టర్ కిరణ్, 11-00 సినిమా:పంచాక్షరి.

మా — **ఉదయం:** 06-30 సిల్వర్ స్క్రీన్, 07-00 మహాభారతం, 08-00 రాశి ఫలాలు - దిన ఫలం, 08-30 శ్రీవినాయక చరితం, 09-00 సినిమా: రాజా రాణి, **మధ్యాహ్నం:** 12-00 కోడలా కోడలా కొడుకు పెళ్లామా, 12-30 చిన్నారి పెళ్లికూతురు, 01-00 కుంకుమపువ్వు, 01-30 బిగ్ బాస్ రిపీట్, 03-00 సినిమా: అందరివాడు, **సాయంత్రం:** 05-30 ఒకే జాను, 06-00 ఉయ్యాలా జంపాలా, 06-30 చిన్నారి పెళ్లికూతురు, **రాత్రి:** 07-00 లక్ష్మీ కళ్యాణం, 07-30 అష్టాచమ్మా, 08-00 కోయిలమ్మ, 08-30 కుంకుమ పువ్వు, 09-00 మల్లీశ్వరి, 09-30 బిగ్ బాస్, 10-30 బిగ్ బాస్ రిపీట్.

జెమిని — **ఉదయం:** 06-00 టెలీ షాపింగ్, 07-00 సకలసిద్ధి, 07-30 అనుగ్రహం, 08-00 శ్రీ ఆంజనేయం రిపీట్, 08-30 నాటు వైద్యం, 09-00 సినిమా: ఇంగ్లీష్ పెళ్లాం ఈస్ట్ గోదావరి మొగుడు, **మధ్యాహ్నం:** 12-00 నువ్వు నాకు నచ్చావ్ (రిపీట్), 12-30 చక్రవాకం, 01-00 నందిని (రిపీట్), 01-30 మొగలి రేకులు, 02-00 అమ్మ నేను ఓ అమ్మాయి, 02-30 నాగిని 2 (రిపీట్), 03-00 సినిమా: వీడే, **సాయంత్రం:** 06-00 ప్రతిఘటన, 06-30 శ్రీ ఆంజనేయం, **రాత్రి:** 07-00 నాతిచరామి, 07-30 నాగిని-2, 08-00 నువ్వు నాకు నచ్చావ్, 08-30 శనీశ్వరుని దివ్య చరిత్ర, 09-00 నందిని, 09-30 అగ్నిపూలు, 09-30 సినిమా: జేమ్స్‌బాండ్.

కంది సాగులో మెలకువలు

కందిని రబీలో కూడా సాగు చేయవచ్చని అనంతపురం జిల్లా ఏరువాక కేంద్రం ప్రధాన శాస్త్రవేత్త డాక్టర్ సంపత్‌కుమార్ తెలిపారు. పత్తి, మిరప, పొగాకుతో పాటు ప్రత్యామ్నాయ పంటలైన పెసర, మినుము, సోయాచిక్కుడు, వేరుసెనగ వంటి పంటల్లో మిశ్రమ పంటగా సాగు చేయవచ్చు. రబీలో సెప్టెంబరు, అక్టోబరు మాసాల్లో ఏక పంటగా లేదా సహ పంటగా విత్తుకోవచ్చు. రబీలో చీడపీడల బెడద తక్కువ. 5-6 క్వింటాళ్ల దిగుబడి వస్తుంది. చౌడునేలలు, నీటి ముంపునకు గురయ్యే నేలలు పనికిరావు.

ఎరువులు: చివరి దుక్కిలో ఎకరాకు 2 టన్నుల పశువుల ఎరువు వేయాలి. ఖరీఫ్‌లో 8 కిలోలు, రబీలో 16 కిలోల చొప్పున నత్రజనిని అందించాలి. ఈ రెండు కాలాల్లోను 20 కిలోల చొప్పున భాస్వరం వేసుకోవాలి. అంతరపంటగా విత్తినప్పుడు, ఆయా పైరును బట్టి వేసే ఎరువు మోతాదు మారుతుంది. ప్రధాన పైరుకు అంతర పంటకు వేరువేరుగా ఎరువులు వేయాలి.

నీటి యాజమాన్యం: ఈశాన్య రుతుపవనాల ప్రభావం లేని ప్రాంతాల్లో రబీ కందికి 2 తేలికపాటి తడులు ఇవ్వాలి. ఈ తడులు మొగ్గ రాబోయే ముందు ఒకసారి, కాయదశలో మరోసారి ఇవ్వాలి.

కలుపు నివారణ: పెండిమిథాలిన్(30 శాతం) ఎకరాకు 1.0-1.5 లీటర్లు లేక అలాక్లోర్(50 శాతం) ఎకరాకు లీటరు చొప్పున విత్తిన వెంటనే గాని మరుసటి రోజు కాని పిచికారి చేయాలి. విత్తిన 30, 60 రోజులప్పుడు గుంటకతో గాని, గొర్రుతో కాని అంతరకృషి చేయాలి.



ఆకుచుట్టు పురుగు ఆశించిన మొక్క

సస్యరక్షణ: కంది పెరిగే దశలో ఆకుచుట్టు పురుగు ఆశిస్తుంది. ఆకులను, పూతను చుట్టగా చుట్టుకుని లోపల ఉండి గిరి తింటాయి. దీని ఉధృతి ఎక్కువగా ఉంటే, 1.6 మి.లీ. మోనోక్రోటోఫాస్ లేదా 2 మి.లీ. క్వినాల్‌ఫాస్ లీటరు నీటికి కలిపి పిచికారి చేయాలి.

కాయతొలుచు పురుగు: ఈ పురుగు పూత, పిందె దశల్లో కాయలకు రంధ్రాలు చేసి గింజలను తింటూ ఒక కాయ నుంచి మరో కాయను ఆశిస్తుంది. దీని నివారణకు సమగ్ర సస్యరక్షణ చర్యలు తప్పక పాటించాలి.

మరుకా మచ్చల పురుగు: దీని నివారణకు క్లోరిపైరిఫాస్ 2.5 మి.లీ. లీటరు నీటికి కలిపి మందులను మార్చుతూ వారానికొకసారి పిచికారి చేయాలి.

ఎండు తెగులు: ఈ తెగులు సోకిన మొక్కలు పూర్తిగా కాని మొక్కలో కొంతభాగం గాని ఎండిపోతాయి. ఎండిన మొక్కలను పీకి కాండం మొదలు భాగం చీల్చి పరిశీలిస్తే గోధుమ వర్ణపు చారలు కనిపిస్తాయి. ఈ తెగులు నివారణకు ఎలాంటి మందులు లేనందున, పొగాకు లేదా జొన్నతో పంట మార్పిడి చేసుకోవాలి.

వెర్రితెగులు: ఈ తెగులు నల్లి ద్వారా వ్యాపిస్తుంది. నల్లి నివారణకు లీటరు నీటికి 3 గ్రాములు నీటిలో కరిగే గంధకపు పొడి కలిపి వారినికొకసారి చొప్పున రెండు దఫాలుగా పిచికారి చేయాలి.

మాక్రోఫోమినా తెగులు: ఈ తెగులు సోకిన మొక్కలు ఎండిపోతాయి. ఈ పంటను ఎక్కువ కాలం ఒకే పొలంలో వేయకుండా పంటమార్పిడి చేయాలి.

– న్యూస్‌టుడే, అనంతపురం (వ్యవసాయం)

వరిలో జింకు లోపం

వివిధ ప్రాంతాల్లో సాగుచేస్తున్న పైర్లలో ప్రస్తుతం జింకు ధాతు లోపం కనపడుతోంది. రాష్ట్రంలో దాదాపు 65-70 శాతం నేలల్లో జింకులోపం ఉన్నట్లు మచిలీపట్నం వ్యవసాయ పరిశోధనా స్థానం శాస్త్రవేత్తలు తెలిపారు. నల్లరేగడి నేలలు, క్షారభూములు, సున్నం అధికంగా ఉన్ననేలలు, మురుగునీరు నిల్వఉండే భూములు, వరుసగా వరిపంట సాగుచేసే నేలల్లో జింకు లోపాలు ఉంటాయన్నారు. ఈ లోపాన్ని సకాలంలో గుర్తించి నివారణ చర్యలు చేపట్టాలని తెలిపారు.

లక్షణాలు: జింకులోపం ఉన్న వరిలో పైనుంచి 3 లేదా 4 ఆకులో స్పష్టంగా కనిపిస్తుంది. మధ్యఈనె ఆకుపచ్చ రంగును కోల్పోయి పసుపు వర్ణంగా మారి ఆకు చివర్లు మామూలు ఆకుపచ్చ రంగులోనే ఉంటాయి. ఒకోసారి ఈ లక్షణాలు నాటిన 2-4 వారాల మధ్య కనిపిస్తాయి. ఆకు చివర్లలో మధ్య ఈనెకు ఇరుపక్కల తుప్పు లేక ముదురు ఇటుక రంగులాంటి చిన్న మచ్చలు కనిపించవచ్చు. ఈ మచ్చలన్నీ కలిసిపోయి ఆకంతా వ్యాపించవచ్చు. ఈ లక్షణం దుబ్బుల మొదళ్లలోని ముదురు ఆకులమీద సాధారణంగా కనిపిస్తుంది. మురుగునీరు పారుదల లేని భూముల్లో ఇది ఎక్కువగా కనిపిస్తుంది. జింకులోపం ఉన్న ఆకులు చిన్నవిగా, నూలు కండెల ఆకారం కలిగి పెళుసుగా ఉండి, వంచగానే శబ్దంచేస్తూ విరిగిపోతాయి.

నివారణ: ప్రతి మూడు పైర్లకు ఎకరానికి 20 కిలోల జింకు సల్ఫేటును నాటేముందు వేసి జింకులోపాన్ని నివారించవచ్చు. చవుడు భూముల్లో ఎకరానికి 40 కిలోల జింకు సల్ఫేటు వేయాలి. జింకు లోపం పైరుమీద గమనించగానే 2 గ్రా. జింకు సల్ఫేట్‌ను లీటరు నీటికి కలిపి వారం వ్యవధిలో రెండు, మూడుసార్లు పిచికారీ చేయాలి.

– న్యూస్‌టుడే, గొడుగుపేట

అడుగులు అటువైపే...

● మిలియన్ మార్చ్‌కు.. తరలనున్న 'సీపీఎస్' ఉద్యోగులు ● జిల్లా నుంచి హాజరవుతున్న ఉపాధ్యాయ సంఘాల నేతలు
● అయిదు వేల మంది పయనానికి ప్రయత్నాలు ● ఉద్యోగినులకు ప్రత్యేక బస్సు సర్వీసులు



జిల్లాలో ఉద్యోగులను కదలించిన మహార్యాలీ (పాతచిత్రం)

కాంట్రిబ్యూటరీ పింఛను విధానం(సీపీఎస్) రద్దు కోరుతూ తలపెట్టిన మిలియన్ మార్చ్‌కు సీపీఎస్ ఉద్యోగులు సన్నద్ధమయ్యారు. విజయవాడలో తలపెట్టిన కార్యక్రమానికి గురువారం జిల్లా నుంచి వేల సంఖ్యలో ఉద్యోగులు పయనవుతుతున్నారు. 2004 తర్వాత ఉద్యోగులు పింఛను స్థానంలో ప్రభుత్వం తెచ్చిన సీపీఎస్ విధానంపై వ్యతిరేకత నెలకొంది. గడిచిన రెండేళ్లకాలంగా జిల్లాలో ఉద్యోగులు ఆందోళనలు సాగిస్తున్నారు. సెప్టెంబరు ఒకటో తేదీన పది లక్షల మంది ఉద్యోగులతో విజయవాడలో నిర్వహించే మిలియన్‌మార్చ్‌లో పాల్గొననున్నారు.

– విజయనగరం అర్బన్, న్యూస్‌టుడే

జిల్లాలో ఏపీసీపీఎస్ఇఎ (ఆంధ్రప్రదేశ్ కాంట్రిబ్యూటరీ పింఛను పథకం ఉద్యోగుల సంక్షేమ సంఘం) సీపీఎస్ ఉద్యోగుల పక్షాన పోరాటం సాగిస్తోంది. 2016 ఫిబ్రవరిలో సంఘం ఆవిర్భావం చేశారు. ఉద్యోగు సంక్షేమం లక్ష్యంగా కృషి చేస్తూ అనతికాలంలోనే గుర్తింపు పొందింది. జిల్లాలో సుమారు తొమ్మిదివేల మంది ఉద్యోగులతో బలమైన సంఘంగా పేరు తెచ్చుకుంది. చనిపోయిన సీపీఎస్ ఉద్యోగుల కుటుంబాలకు ఆర్థికసాయం అందించే చర్యలు, సామాజిక కార్యక్రమాలు సంఘానికి గుర్తింపు తెచ్చిపెట్టాయి. జిల్లాలో 20 మందికి పైగా ఉద్యోగులు మృతి చెందారు. వీరికి ఒక్కొక్క కుటుంబానికి రూ.15 వేలు చొప్పున తమవంతు సాయంగా అందించారు. ప్రభుత్వపరంగా వారికి సాయమందించేందుకు కృషి చేస్తున్నారు.

వెల్లివిరిసిన ఉద్యమస్ఫూర్తి..: జిల్లాలో ఉద్యమ స్ఫూర్తికి సంఘం మారుపేరుగా నిలిచింది. సమర్థ నాయకత్వం వారికి వెన్నుదన్నుగా నిలిచింది. అహర్నిశలు ఉద్యోగులు, వారి కుటుంబాలతో మమేకమై సీపీఎస్ విధానంపై అవగాహన పెంచేందుకు చేసిన కృషి చైతన్యానికి దారితీసింది. జిల్లాలో 2016లో సెప్టెంబరు 30 చేపట్టిన మహార్యాలీ వారికి ఉద్యమానికి రాష్ట్రస్థాయిలో కీర్తితెచ్చింది. రక్తదానశిబిరాలు సామాజిక బాధ్యతకు అద్దంపట్టాయి. డిసెంబరులో కొవ్వొత్తుల ర్యాలీ, జనవరి 2017లో నిరహారదీక్షలు వారి పోరాట క్రమంలో కీలకంగా నిలచాయి. వీరి ఉద్యమాల ఫలితంగా ప్రభుత్వం గ్రాట్యూటీ, కుటుంబ పింఛను పథకాలు అమలుచేసేలా ఉత్తర్వులు జారీచేసింది. రద్దుచేయాలన్నదే అంతిమ లక్ష్యంగా పోరాటాన్ని సాగిస్తున్నారు.

జిల్లా వేల సంఖ్యలో పయనం: జిల్లా నుంచి మూడు వేల మంది ఉద్యోగులు రిజర్వేషను చేసుకున్నారు. వీరు కాకుండా ఇంకో రెండువేల మంది వరకు వచ్చే తరలివెళ్లే అవకాశముంది. మహిళా ఉద్యోగులు 400 మంది వరకు రైలు రిజర్వేషను చేసుకున్నారు. వీరికోసం ప్రత్యేకంగా జిల్లా నుంచి మూడు బస్సులు వేయడంతో ఎక్కువ సంఖ్యలో హాజరయ్యే అవకాశముంది. సీపీఎస్ ఉద్యోగులకు ఉపాధ్యాయ సంఘాలు మద్దతుగా నిలిచాయి. జాక్టో, ఫ్యాప్టో సంఘాలన్నీ మద్దతు తెలియజేశాయి. ఆయా ఉపాధ్యాయులకు మిలియన్‌మార్చ్‌కు తరలిరావాలని పిలుపునిచ్చాయి. ఇప్పటికే ప్రధాన ఉపాధ్యాయ సంఘాల నాయకులు మిలియన్ మార్చ్‌కు జిల్లా నుంచి తరలివెళుతున్నట్లు ప్రకటనల ద్వారా తెలియజేశారు.

అంతిమ లక్ష్యం కోసమే ఈ పోరాటం: మిలియన్ మార్చ్ విజయవంతం చేయాలి. సీపీఎస్ అంతమే లక్ష్యంగా పోరాడుతున్నాం. అందులో భాగంగా జరుగుతున్న పోరాటానికి ఉద్యోగులు సిద్ధంగా ఉండాలి. ఉపాధ్యాయ, ఉద్యోగ సంఘాలు మద్దతుగా నిలవడం వారికి మా ధన్యవాదాలు. ప్రభుత్వం ఉద్యోగుల పట్ల సానుకూలంగా వ్యవహారించాలి. భద్రత కల్పించాలి.

- గంటా శ్రీనివాసరావు, జిల్లా అధ్యక్షులు

మొక్కల పెంపకంలో భాగస్వాములు కావాలి

● కలెక్టరు వివేక్‌యాదవ్

శృంగవరపుకోట, న్యూస్‌టుడే: రోడ్ల పక్కన మొక్కల పెంపకం కార్యక్రమంలో అందరూ భాగస్వాములు కావాలని కలెక్టరు వివేక్‌యాదవ్ కోరారు. బుధవారం ఉదయం ఎస్.కోట మండలం మూలబొడ్డవర పంచాయతీ శివారు లచ్చందొరపాలెం గ్రామాన్ని ఆయన సందర్శించారు. ఈ సందర్భంగా విలేకరులతో మాట్లాడారు. జిల్లాలో ఈ ఏడాది ఉపాధిహామీ పథకం కింద 727 కిలోమీటర్ల మేర మొక్కలు నాటాలని లక్ష్యంగా పెట్టుకోగా 647 కిలోమీటర్లకు మంజూరు ఇచ్చామన్నారు. ఇందులో 348 కిలోమీటర్లలో గోతులు తవ్వడం, 100 కిలోమీటర్లలో మొక్కలు నాటడం జరిగిందన్నారు. వీటి పెంపకం బాధ్యత స్వయం సహాయక సంఘాలకు అప్పగిస్తామన్నారు. ఎన్టీఆర్ గృహనిర్మాణ పథకం కింద జిల్లాలో 10,900 ఇళ్లు మంజూరయ్యాయన్నారు. ఏ దశలో పని పూర్తయితే ఆ దశకు వెంటనే చెల్లింపులు చేస్తామన్నారు. ఇసుక కొరత కూడా లేదని, జిల్లాలో 35 రేవులు ఉన్నాయని, కొత్తగా మరో 30 వరకు రేవులు గుర్తించడానికి రక్షిత మంచినీటి విభాగం, భూగర్భ జలశాఖ, రెవెన్యూ, గనులుశాఖ అధికారులతో బృందం పరిశీలన చేస్తుందన్నారు. అనుమతి లేని రేవులలో ఇసుక అక్రమ రవాణా చేస్తే కఠిన చర్యలు తీసుకుంటామన్నారు. అక్రమ రవాణాపై గ్రామ, మండల స్థాయిలో కమిటీలను వేశామన్నారు. జిల్లాలో అన్ని గ్రామాలను ఓడీఎఫ్‌గా గుర్తించడం జరిగిందన్నారు. వ్యక్తిగత మరుగుదొడ్ల నిర్మాణంలో అక్రమాలకు పాల్పడితే కఠిన చర్యలు తప్పవన్నారు. చంద్రన్నబీమా నవీకరణ, కొత్తగా చేరదల్చుకున్న వారిని చేర్చుకుంటున్నామని జిల్లా సంయుక్త కలెక్టరు-2, ఇంఛార్జి పీడీ ఎన్.నాగేశ్వరావు తెలిపారు. గ్రామంలో రోడ్డు పక్కన మొక్కలు నాటారు. ఎంపీపీ రెడ్డి వెంకన్న, సర్పంచి పద్మావతి, కొత్తవలస మార్కెట్ కమిటీ వైస్ ఛైర్మన్ ఇందుకూరి సావిత్రమ్మ, సూరప్పారావు, శ్రీనివాసరాజు, సత్యనారాయణరాజ, ఏజేసీ నాగేశ్వర్రావు, గృహనిర్మాణశాఖ పీడీ రమణమూర్తి, డీఈ గౌరీశంకర్, తహసీల్దార్ ఎం.అరుణకుమారి, ఎంపీడీఓ జె.మన్మధరావు, వెలుగు ఏపీడీ మురళీ, ప్రాంతీయ సమన్వయ కర్త కె.శ్రీగౌరి, ఏపీఎం అప్పలనాయుడు, ఉపాధిహామీ పథకం ఏపీడీ శ్రీహరి, ఏపీఓ చినప్పయ్య పాల్గొన్నారు.



లచ్చందొరపాలెంలో గృహనిర్మాణ లబ్ధిదారులతో మాట్లాడుతున్న కలెక్టరు

పైడితల్లి హుండీ ఆదాయం రూ.21.05 లక్షలు

విజయనగరం కంటోన్మెంట్, న్యూస్‌టుడే: పైడితల్లి అమ్మవారి హుండీల ఆదాయం లెక్కింపు కార్యక్రమం బుధవారం స్థానిక అమ్మవారి కల్యాణ మండపంలో నిర్వహించారు. 71 రోజుల హుండీ ఆదాయం రూ.21,05,230 సమకూరింది. చదురుగుడి హుండీ ఆదాయం రూ.17,62,360 కాగా బంగారం 30 గ్రాములు, వెండి 290 గ్రాములు లభించింది. వనంగుడి హుండీ ఆదాయం రూ.3,42,870 సమకూరగా ఒక గ్రాము 500 మిల్లీ గ్రాముల బంగారం లభించగా 135 గ్రాముల వెండి లభించింది. ఆలయ ఈవో భానురాజా ఆధ్వర్యంలో సాగిన లెక్కింపును దేవాదాయశాఖ ఈవో బి.ఎల్.నగేష్ పర్యవేక్షించారు.



హుండీల ఆదాయాన్ని లెక్కిస్తున్న ఆలయ సిబ్బంది, భక్తులు

3న పిల్లల్లో వినికిడి లోపాల నిర్ధరణ శిబిరం

కొత్తవలస, న్యూస్‌టుడే: తితిదేకి చెందిన శ్రీవెంకటేశ్వర శ్రవణం సంస్థకి చెందిన విశాఖపట్నంలోని నాయుడుతోట వద్ద గల శంకర్ ఫౌండేషన్ ఉపకేంద్రం ఆధ్వర్యంలో సెప్టెంబరు 3వ తేదీన కొత్తవలస గ్రామ పంచాయతీ కార్యాలయ ఆవరణలో మూడు సంవత్సరాల వయసు లోపు పిల్లల్లో వినికిడి లోపాల నిర్ధారణ కోసం ఉచిత శిబిరం నిర్వహిస్తున్నటు శ్రవణం ఉపకేంద్రం ఇన్‌ఛార్జి మహాలక్ష్మి బుధవారం 'న్యూస్‌టుడే'కి తెలిపారు. ఆ రోజు ఉదయం 9 నుంచి మధ్యాహ్నం 2 గంటల వరకు ఈ శిబిరం ఉంటుందని చెప్పారు. వినికిడి లోపంతో బాధపడుతున్న చిన్నపిల్లల వినికిడి లోపాన్ని ఆధునిక పద్ధతుల ద్వారా గుర్తించి ప్రత్యేక శిక్షణ ద్వారా భాషాభివృద్ధి చేయడానికి శ్రవణం సంస్థ ఉపకేంద్రంలో చేర్చుకుని మాటలతో పాటు విద్యాబుద్ధులు నేర్పించి వారి భవిష్యత్తు సాధారణ పిల్లల మాదిరిగానే తీర్చిదిద్దడానికి కృషి చేస్తామని వెల్లడించారు. ఆధునిక పరికరాలతో వినికిడి పరీక్షలు చేసి వినికిడి సామర్థ్యాన్ని నిర్ధారించి రెండు చెవులకు తగిన వినికిడి యంత్రాలను అమర్చడం, భాషాభివృద్ధి కోసం అనుభవజ్ఞులైన, ప్రత్యేక శిక్షణ పొందిన ఉపాధ్యాయులపై ప్రత్యేక శిక్షణ ఇవ్వడం, బిడ్డ, తల్లి/సంరక్షరాలికి ఉచిత భోజన, వసతి, వైద్యసౌకర్యాలు కల్పిస్తామని వివరించారు.

ప్రభుత్వ నిర్ణయంపై ఏపీజీడీఏ అభ్యంతరం

విజయనగరం రింగురోడ్డు, న్యూస్‌టుడే: ఆర్ఎంపీ, పీఎంపీలకు చట్టబద్ధత కల్పిస్తూ ధ్రువపత్రాలు ఇచ్చేందుకు ప్రభుత్వం ఉత్తర్వు విడుదల చేయడం పట్ల ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ డాక్టర్స్ అసోసియషన్ (ఏపీజీడీఏ) రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పి.శ్యామ్ సుందర్ అభ్యంతరం తెలిపారు. ఇష్టం వచ్చిన రీతిలో యాంటీబయోటిక్స్ ఉపయోగించి రోగ నిరోధక శక్తి విచ్ఛిన్నానికి కొందరు కారణమవుతుంటే వారికి చట్టబద్ధత కల్పించడం ఎంత వరకు సమంజసమని ప్రశ్నించారు. ప్రభుత్వం నిర్ణయం తీసుకునే ముందు ఒకటికి, రెండుసార్లు ఆలోచించి ఉంటే బాగుండునని ఆయన పేర్కొన్నారు.

పాతవిధానం కొనసాగించాలి

విజయనగరం కోట, న్యూస్‌టుడే: విజయవాడలో సెప్టెంబర్ 1న సీపీఎస్ విధానాన్ని రద్దుచేయాలని కోరుతూ ఉద్యోగులు చేస్తున్న మిలియన్ మార్చ్‌కు పూర్తి మద్దతు ఇస్తున్నట్లు జిల్లా బీసీ, ఓబీసీ ఉద్యోగుల సంఘం అధ్యక్షుడు బీకేవీ ప్రసాదరావు ప్రకటించారు. బుధవారం ఉద్యోగులతో ఆయన సమావేశమయ్యారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ సీపీఎస్‌ను రద్దుచేసి పింఛను విధానాన్ని అమలుచేయాలని ఆయన డిమాండ్ చేశారు. పింఛను లేకపోతే ఉద్యోగులు ఎలా జీవిస్తారని...? ఆయన ప్రశ్నించారు. రాష్ట్ర ప్రభుత్వం రద్దు చేస్తూ తీర్మానం చేయాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో జిల్లా ప్రతినిధులు పి.సురేష్, వి.రామరాజు, ఎ.రవికుమార్, పి.సంతోష్‌కుమార్ తదితరులు పాల్గొన్నారు.

వ్యర్థాలు అరికట్టాలంటూ ఆందోళన

నడిపల్లి(పూసపాటిరేగ), న్యూస్‌టుడే: పూసపాటిరేగ మండలంలోని నడిపల్లి గ్రామానికి చెందిన సర్పంచి బొజ్జ ఈశ్వరమ్మ, తెదేపా నాయకుడు లంకలపల్లి శ్రీనివాసరావు గ్రామస్థులతో కలిసి సమీపంలో ఉన్న వేదా బయోఫ్యూయల్ పరిశ్రమ వద్ద ఆందోళనకు దిగారు. పరిశ్రమకు చెందిన వ్యర్థజలాలు పంట పొలాలతో పాటు గ్రామంలోకి రావడం వల్ల తాము పంటలను పండించలేకపోతున్నామని, గ్రామంలో నివశించలేకపోతున్నామని గ్రామస్థులంతా పరిశ్రమ వద్ద బుధవారం నిరసన వ్యక్తం చేశారు. పరిశ్రమ ప్రతినిధులు తమ సమస్య పరిష్కరించేందుకు గేటు వద్దకు రావాలంటూ నినాదాలు చేయగా యాజమాన్యం నుంచి ఎలాంటి స్పందన రాకపోవడంతో నిరసనకారులు మూకుమ్మడిగా పరిశ్రమలోకి చొచ్చుకుపోయారు. దీంతో పరిశ్రమ ప్రతినిధులకు, గ్రామస్థులకు లోపల కొంత వాగ్వాదం జరిగింది. అనంతరం అంతా కలిసి పంట పొలాలను పరిశీలించారు. ఆ సమయంలో పోలీసులు రంగ ప్రవేశం చేశారు. ఎస్సై కళాధర్, యాజమాన్య ప్రతినిధులను శాంతింపజేసే ప్రయత్నం చేశారు. వ్యర్థాలు అరికడితేగాని తాము పోరాటాన్ని విరమించమని తెదేపా నాయకుడు శ్రీనివాసరావు పట్టుబట్టడంతో ఆయనకు గ్రామస్థులు మద్దతుగా నిలిచారు. దీంతో ఎస్సై కలగజేసుకుని పరిశ్రమ ప్రతినిధులు మూర్తి, మాధవ్, కేవీ.రావులతో మాట్లాడి వ్యర్థాలను పంట పొలాల్లోకి రాకుండా ఎన్నిరోజుల్లో పరిష్కరిస్తారని ప్రశ్నించారు. రెండు రోజుల్లో వ్యర్థాలను అరికట్టేందుకు చర్యలు తీసుకుంటామని, పక్షం రోజుల్లో శాశ్వత పరిష్కారం చూపుతామని చెప్పడంతో అంతా శాంతించారు. అలాగే సమీపంలో ఉన్న చెరువుల్లో ఇప్పటికే వ్యర్థాలు పూర్తిగా చేరినందున బ్లీచింగ్ వేసి చర్యలు తీసుకుంటామని చెప్పడంతో సమస్య సద్దుమణిగింది.



సర్పంచి ఈశ్వరమ్మతో కలిసి నిరసన వ్యక్తం చేస్తున్న గ్రామస్థులు



హాజరైన జేసీ, డీఆర్వో, ఆర్డీఓ

లబ్ధిదారులకు ఇళ్ల పట్టాలు పంపిణీ చేయాలి

● భూ పరిపాలనాశాఖ ముఖ్య కమిషనరు పునేఠా

విజయనగరం అర్బన్, న్యూస్‌టుడే: అర్హులైన లబ్ధిదారులకు ఇళ్ల పట్టాలను పంపిణీ చేయాలని రాష్ట్ర భూపరిపాలనాశాఖ ముఖ్య కమిషనరు అనిల్‌చంద్ర పునేఠా రెవెన్యూ అధికారులను ఆదేశించారు. బుధవారం జిల్లా అధికారులతో దూరదృశ్య సమావేశంలో సమీక్షించారు. ప్రభుత్వ ఉత్తర్వుల ప్రకారం ఆక్రమణలను క్రమబద్ధీకరించాలన్నారు. పరాధీనంలో ఉన్న భూములకు సంబంధించిన కేసులను పరిష్కరించాలన్నారు. రుణ అర్హత పత్రాలను జారీ చేయాలన్నారు. **7,911 మందికి రుణ అర్హత పత్రాలు: జేసీ:** జిల్లాలో రుణ అర్హతపత్రాలకు 8,185 దరఖాస్తులు రాగా 7,911 మందికి పత్రాలు జారీ చేయడం జరిగిందని సంయుక్త కలెక్టర్ శ్రీకేష్ లట్కర్ తెలిపారు. వీరిలో 755 మందికి రుణాలు అందజేయడం జరిగిందన్నారు. 825 మంది కుటుంబాలకు ఇళ్ల పట్టాలు పంపిణీ చేసినట్లు కమిషనరుకు వివరించారు. మీభూమి కార్యక్రమం ద్వారా వచ్చిన దరఖాస్తులను 94 శాతం పరిష్కరించినట్లు చెప్పారు. దూరదృశ్య సమావేశంలో డీఆర్వో ఆర్.ఎస్.రాజ్‌కుమార్, ఆర్డీఓ శ్రీనివాసమూర్తి, సర్వేశాఖ సహాయ సంచాలకులు ఎం.గోపాలరావు, కలెక్టరేట్ ఏఓ రమణమూర్తి, రెవెన్యూ విభాగాల పర్యవేక్షకులు పాల్గొన్నారు.


హాయ్! బుజ్జీ!!

పదసంపద!


రోజుకు రెండు పదాలు చదివితే పదసంపద మీదే!

- Quip = ఎగతాళి
- మాతృక = అసలు గ్రంథం

జీవితం అంటేనే పోరాటం, అది ఎప్పుడూ ధర్మం వైపునే ఉండాలి
– గౌతమ బుద్ధుడు



వడ్రంగి పిట్ట దాని ముక్కుతో చాలా వేగంగా చెట్టుకు రంధ్రం చేసేయగలదు. ఒక్క సెకెనులో అది ఏకంగా 20 సార్లు చెట్టుని పొడిచేయగలదంటే నమ్మగలరా?



పదమూడేళ్ల పిల్లాడు... యోగా గురువయ్యాడు!

■ **ఎవరీ పిల్లాడు? మన పేజీలోకి ఎందుకొచ్చాడు?**

బోలెడు ఆసనాలు నేర్పించే యోగా గురువు. ఇంత వరకే అయితే చెప్పక్కర్లేదు. మన దగ్గర చిన్నారులు యోగా నేర్చుకోవడం మామూలే కావచ్చు. కానీ ఈ అబ్బాయిది మనదేశమే కాదు. అందుకే మన పేజీలోకి వచ్చాడు మరి.

■ **మరి పేరేంటీ? ఊరేంటీ?**

ఈ అబ్బాయి పేరు అడమ్ అవిన్. వయసు పదమూడేళ్లు. ఉండేది అమెరికా ఫ్లోరిడాలోని ఫోర్ట్ లాడెర్‌డేల్.

■ **అసలీ అబ్బాయి యోగా ఎక్కడ నేర్పిస్తాడు?**

పొద్దున్నే టీవీలో యోగా నేర్పించడం చూసే ఉంటారుగా. అలా ఈ పిల్లాడు కూడా ఇక్కడి 'చిల్డ్రన్స్ టెలివిజన్ నెట్‌వర్క్'లో చిన్నారులకు యోగాసనాలు చెబుతుంటాడు. ఈ కార్యక్రమానికి 'వుఫ్ శాంతి' అని పేరు కూడా పెట్టారు. పిల్లలకు బొమ్మలంటే తెగ ఇష్టం కదా... అందుకే అడమ్... పెద్ద కుక్కబొమ్మలాంటి దుస్తులు వేసుకుని టెడ్డీబేర్‌లా వస్తాడు. కెమెరా ముందు అక్కడున్న చిన్నారులకు రకరకాల ఆసనాలు నేర్పిస్తాడు. మంచి మంచి విషయాలు చెబుతుంటాడు. ప్రస్తుతం అక్కడ ప్రసారమయ్యే ఈ యోగా కార్యక్రమానికి ఆదరణ బాగా పెరిగిపోయిందట. అందుకే త్వరలో అమెరికా మొత్తం ప్రసారాలు చేయనున్నారు. ఫ్లోరిడాలో 'అతి చిన్న యోగా గురువు'గా పేరు తెచ్చేసుకుని ఫేస్‌బుక్‌ల్లాంటి వాటిల్లో వేల మంది అభిమానుల్ని తెచ్చేసుకున్నాడీ బుల్లి గురువు. అంతేకాదూ... చిన్నారుల ఆసుపత్రులకు వెళ్లి వాళ్లు సంతోషంగా ఉండటానికి సరదాగా యోగాసనాలు నేర్పిస్తున్నాడట.

■ **ఇంతకీ అడమ్‌కీ యోగాపై ఆసక్తి ఎలా వచ్చింది?**

అడమ్ వాళ్ల తాతయ్య 'నువ్వు నవ్వితే ప్రపంచమూ నవ్వుతుంది', 'నవ్వుతూ కృతజ్ఞతలు చెప్పాలి', 'మంచిగా ఆలోచిస్తే మంచే జరుగుతుంది' అనే మూడు మంత్రాలు చెప్పాడట. వాటి ప్రాముఖ్యతను అందరికీ చెప్పడానికి ఈ అబ్బాయి యోగా నేర్చుకుని పిల్లలకు చెప్పడం మొదలుపెట్టాడట. అడమ్ వాళ్ల అమ్మ రాసిన 'మై గ్రాండ్-డాగ్ వజ్ ఎ యోగా ఇన్‌స్ట్రక్టర్' పుస్తకానికి ఈ బుల్లి గురువు బొమ్మ కూడా వేశాడు. అచ్చం ఆ బొమ్మ వేషంలోనే తయారై టీవీలో యోగా చెప్పేస్తున్నాడన్నమాట.

■ **మరి మనం చూడలేమా?**

చక్కగా చూడొచ్చు. యూట్యూబ్‌లో ఈ కార్యక్రమానికి చెందిన వీడియోలున్నాయి. ఇంకా... త్వరలోనే యాపిల్ టీవీ, అమెజాన్ ఫైర్ టీవీ స్టిక్, సామ్‌సంగ్ స్మార్ట్ టెలివిజన్‌ల్లో ఈ యోగా గురువు కనిపించబోతున్నాడట.

నవ్వుల జల్లులు!

బిట్టు: అక్కా! కంచంలో భోజనంతో పాటు రెండు స్పూన్లు కూడా వేశావెందుకు?

అక్క: నువ్వే కదరా రెండు స్పూన్లు నెయ్యి వెయ్యమన్నావు!

– *డి. శ్రీలత,* హైదరాబాద్

తల్లి: చింటూ! బొంబాయి రవ్వ తీసుకురా ఉప్మా చేసి పెడతా...

చింటు: ఇప్పుడు నేనొక్కడినే బొంబాయి వరకూ ఎలా వెళతానమ్మా!


– *మా.శ్రీ. రాజు,* పాల్వంచ

చిలిపి ప్రశ్న

తెల్లకోడిపుంజు గుడ్డు ఏ రంగులో ఉంటుంది?

– *ఆర్. శ్యామల,* హైదరాబాద్

కవలలేరి?



సుడోకు

ఈ సుడోకును 1 నుంచి 9 వరకు అంకెలతో నింపాలి. ప్రతి అడ్డు, నిలువు వరుసల్లోనూ, 3X3 చదరాల్లోనూ అన్ని అంకెలూ ఉండాలి. ఏదీ రెండుసార్లు రాకూడదు.


2			4					
		6			7			3
	7	3	8	6		4		
4	2				1		3	
3				9				7
	6		2				9	8
		4		2	5	3	1	
6			3			5		
					4			2


రాయగలరా?

ఆధారాలతో ఆంగ్ల పదాలు రాసి రంగు గడుల్లోని అక్షరాల్ని వరుసగా చదివితే ఓ పదం వస్తుంది

ఆధారాలు:
1. హంస 2. కోతి
3. ఎలుక 4. పాము
5. గుడ్లగూబ 6. గాడిద

దారేది?






జవాబు: ఇవన్నీ కూడా... మెల్లగా వీచే గాలిలో ఒక్కసారిగా మార్పులు రావడం ద్వారా గాలి వేగం మోతాదు పెరిగిపోవటం వల్ల తలెత్తే భారీ ప్రకృతి వైపరీత్యాలే. ఇవి పరిసరాల్ని నాగరిక జీవనాన్ని అతలాకుతలం చేస్తాయి. అయితే హరికేన్‌లు, టైఫూన్‌ల మధ్య తేడాని సాధారణంగా గాలి వేగాన్ని బట్టి విడమరుస్తారు. గాలివేగం గంటకు వంద కిలోమీటర్లను మించితే అది హరికేన్. గాలివేగం అంతకన్నా తక్కువగా ఉన్నట్లయితే టైఫూన్లు అంటారు. సైక్లోన్లు అంటే సముద్ర ఉపరితలంలో అల్పపీడన ద్రోణులు ఏర్పడ్డప్పుడు.... గాలి భూభాగం నుంచి సముద్రంలోకి వెళ్లి అక్కడ నీటి ఆవిరిని నింపుకుని తిరిగి తీర ప్రాంతాలకు చేరి ఉధృతమైన వర్షపాతానికి దారి తీస్తుంది. బంగాళాఖాతం, హిందూ మహా సముద్రాల్లో ఇలాంటి ద్రోణులు ఎక్కువగా ఏర్పడుతుంటాయి. గాలిలో పీడనాలు మారినా లేదా సైక్లోన్ల ద్వారా పెనుగాలులు వీచినట్లయితే వాటిని తుపాన్లు అంటుంటారు. శాస్త్రీయంగా ఈ నాల్గింటి మధ్య కచ్చితమైన వ్యత్యాసం లేదు. అమెరికా, మధ్య అమెరికా ప్రజలు అన్ని రకాల గాలి దుమారాల్నీ హరికేన్‌లు, టైఫూన్లు అంటుంటారు. ఆసియాలోని మనం వీటిని తుపానులు, సైక్లోన్‌లు అంటాం.

– **ప్రొ॥ ఎ. రామచంద్రయ్య,** నిట్, వరంగల్; ఎడిటర్, చెకుముకి, జనవిజ్ఞాన వేదిక(తెలంగాణ)

జవాబులు: రాయగలరా: 1. Swan 2. Monkey 3. Rat 4. Snake 5. Owl 6. Donkey వచ్చే పదం: Season
కవలలేరి: a, c

సుడోకు:



2	5	1	4	3	9	7	8	6
8	4	6	1	5	7	9	2	3
9	7	3	8	6	2	4	5	1
4	2	9	7	8	1	6	3	5
3	1	8	5	9	6	2	4	7
5	6	7	2	4	3	1	9	8
7	8	4	6	2	5	3	1	9
6	9	2	3	1	8	5	7	4
1	3	5	9	7	4	8	6	2

మా చిరునామా: హాయ్‌బుజ్జీ విభాగం, ఈనాడు ప్రధాన కార్యాలయం, రామోజీ ఫిలింసిటీ, అనాజ్‌పూర్, అబ్దుల్లాపూర్‌మెట్ మండలం, రంగారెడ్డి జిల్లా 501 512 email : hai@eenadu.net

రుసుం కట్టేస్తే భూమి మీదే...!

- 500 గజాల్లోపు ఆక్రమిత స్థలాల క్రమబద్ధీకరణకు మార్గదర్శకాలు
- 100 గజాల్లోపు నిర్మాణాలైతే రుసుం చెల్లించాల్సిన పనే లేదు
- పాత నిబంధనల్ని సడలిస్తూ కొత్తగా ఉత్తర్వు సంఖ్య 388 విడుదల
- 2014 జనవరి 1 లోపు శాశ్వత నిర్మాణాలుంటేనే అవకాశం

ఈనాడు-విజయనగరం: నిరుపేదలు ఆక్రమించుకుని నిర్మాణాలు చేసుకున్న 500 గజాల్లోపు భూముల్ని క్రమబద్ధీకరించేందుకు ప్రభుత్వం మరోసారి అవకాశం కల్పిస్తూ ఉత్తర్వులు జారీచేసింది. గతంలో ఇచ్చిన ఉత్తర్వుల్లో స్పష్టత లేకపోవడం, రుసుములు బాగా ఎక్కువగా ఉండటంతో ఎక్కువ మంది ముందుకు రాలేదన్న ఉద్దేశంతో నిబంధనల్ని సడలించి కొత్తగా ఉత్తర్వు సంఖ్య 388 విడుదల చేసింది. దీని ప్రకారం పట్టణాల్లోనైనా, పల్లెటూర్లలోనైనా 500 గజాల్లోపు ప్రభుత్వ స్థలాన్ని ఆక్రమించి ఇల్లు కట్టుకున్నవారెవరైనా సరే నిర్ణీత రుసుం చెల్లించి మీసేవలో దరఖాస్తు చేసుకుంటే అధికారుల పరిశీలన తర్వాత దాన్ని క్రమబద్ధీకరిస్తారు. కాకపోతే 2014 జనవరి 1వ తేదీ నాటికే శాశ్వత నిర్మాణం చేసుకున్న వారికి మాత్రమే అర్హులుగా ప్రభుత్వం నిర్దేశించింది. మారిన నిబంధనలతో ఎక్కువ మంది ఆక్రమణదారులు ముందుకొస్తారని జిల్లా అధికారులు భావిస్తున్నారు.

జిల్లాలో ప్రభుత్వ భూముల్ని ఆక్రమించుకుని వేలాది మంది స్థిర నివాసాలు ఏర్పాటుచేసుకున్నారు. గతంలో అలాంటి ఇళ్లని క్రమబద్ధీకరిస్తామంటూ ప్రభుత్వం జీవో నెం.135, జీవో నెం.299 తీసుకొచ్చినా రుసుంలు భారీగా ఉండేవి. గతంలో 100-150 గజాల్లోపు 50 శాతం, 151-250 గజాల్లోపు 75 శాతం, 251-500 గజాల్లోపు 100 శాతం కట్టాలని నిబంధన ఉండేది. పైగా సదరు ఉత్తర్వుల్లో స్పష్టత కొరవడటంతో చాలామంది ముందుకు రాలేదు. ఈ కారణంగా జిల్లావ్యాప్తంగా కేవలం 62 దరఖాస్తులు మాత్రమే వచ్చాయి. వాటిలోను 11 తిరస్కరించగా మరో 51 పరిశీలనతో ఉన్నాయి.

తాజాగా జారీ చేసిన నిబంధనల్లో 1-100 గజాల్లోపు స్థలమైతే పేదలకు ఉచితంగా ఇచ్చేందుకు ప్రభుత్వం నిర్ణయం తీసుకుంది. అదే దారిద్ర్యరేఖన ఎగువన ఉన్నవారికైతే 100 గజాల్లోపు స్థలానికి 7.5 శాతం రిజిస్ట్రేషన్ రుసుంగా కట్టాల్సి ఉంటుంది. 101-250 గజాల్లోపు స్థలమైతే రూ.15 శాతం,. 251-500 గజాల్లోపు స్థలమైతే 30 శాతం ఫీజుల రూపేణా చెల్లించాలని నిబంధన విధించారు. ఏ విభాగంలోనైనా 2013 నాటికి రిజిస్ట్రేషన్ శాఖ నిర్దేశించిన ప్రకారం రుసుం వసూలు చేస్తారు. 500 గజాలు దాటిన స్థలమైతే స్వాధీనం చేసుకుని వేలం నిర్వహించనున్నట్లుగా చెబుతున్నారు. ప్రభుత్వ స్థలంలో ఇళ్ల స్థలాలు మంజూరు చేసి పట్టా ఇవ్వని వారు సైతం ఈ క్రమబద్ధీకరణకు అర్హులుగా ప్రకటించారు. పైగా ఒక కుటుంబానికి ఒకటే అవకాశం.. 2014 జనవరి 1వ తేదీ లోపు నిర్మాణం చేసుకున్నవారుగా నిరూపించుకోవడానికి రిజిస్టర్డు డాక్యుమెంటు, ఆస్తి పన్ను, విద్యుత్తు బిల్లు, నీటి పన్ను రశీదులతో పాటు ఇతరత్రా ఆధారాలుంటే చూపించాల్సి ఉంటుంది. అదీ 120 రోజుల్లోపు దరఖాస్తు చేసుకున్నవారికే అవకాశముంటుందని జిల్లా అధికారులు చెబుతున్నారు.

అక్కడివైతే అనుమతులివ్వరు

మాస్టర్‌ప్లాన్‌లో, రోడ్డు అభివృద్ధి ప్లాన్, జోనల్ అభివృద్ధి ప్లాన్‌ల్లో ఉన్న స్థలాలకు క్రమబద్ధీకరణ కుదరదు. చెరువులు, శ్మశానాలు, కాలువలు, నదీ పరివాహక ప్రాంతాలు, భూసేకరణలో తీసుకున్నవి, రైల్వే ఆస్తులు, ఫుట్‌పాత్‌లు లాంటి స్థలాల్లో ఆక్రమించి ఉంటే ఎట్టి పరిస్థితుల్లోనూ ఒప్పుకోరు. మరోవైపు డీపట్టా భూముల్లో సైతం ఆక్రమిత స్థలాలకూ అనుమతి లేదు. మిగతా ప్రభుత్వ భూముల్లోను శాశ్వత నిర్మాణాలకే తప్ప ఖాళీ స్థలాలకు క్రమబద్ధీకరణ వర్తించదు.. దరఖాస్తును తహసీల్దారు పరిశీలించి స్థలం విస్తీర్ణాన్ని బట్టి డివిజన్ స్థాయి క్రమబద్ధీకరణ కమిటీకి, జిల్లాస్థాయి క్రమబద్ధీకరణ కమిటీకి పంపిస్తారు. ఒక్కసారి స్థలాన్ని కేటాయించాక రెండేళ్ల తర్వాత వాటిని అమ్ముకునేందుకు సైతం హక్కు వస్తుంది.

ప్రభుత్వం మంచి అవకాశమిచ్చింది: 2014 జనవరి 1వ తేదీకి ముందు ప్రభుత్వ స్థలంలో ఇల్లు కట్టుకుని నివసిస్తున్నవారికి ప్రభుత్వం మంచి అవకాశం కల్పించింది. కొత్త మార్గదర్శకాల ప్రకారం రుసుం సైతం భారీగా తగ్గింది. 120 రోజుల్లోపు జీవో ప్రకారం అర్హులు దరఖాస్తు చేసుకోవచ్చు.

-- శ్రీనివాసమూర్తి, విజయనగరం ఆర్డీవో

నత్తనడకన పంట రుణ లక్ష్యం

విజయనగరం వ్యవసాయ విభాగం, న్యూస్‌టుడే: జిల్లాలో ఖరీఫ్ సాగు చివరి దశకు వచ్చినప్పటికీ బ్యాంకుల ద్వారా రైతాంగానికి అందజేయాల్సిన పంట రుణాలు 50 శాతం కూడా జరగలేదు. ఖరీఫ్ పంట రుణాల లక్ష్యం రూ.1295 కోట్లు కాగా ఇప్పటి వరకు రూ.640 కోట్లు మాత్రమే బ్యాంకులు అందజేయడం జరిగింది. జిల్లాలో అన్ని పంటల సాధారణ విస్తీర్ణం 1,92,010 హెక్టార్లకు గాను 1,19,666 హెక్టార్లలో పంటలు సాగయ్యాయి. ఇందులో వరి పంట సాధారణ విస్తీర్ణం 1,18,812 హెక్టార్లకు గాను ఇప్పటి వరకు 67,372 హెక్టార్లలో సాగయ్యింది. పంట రుణాలు 49 శాతం కూడా లేకపోవడంతో కలెక్టర్ వ్యవసాయశాఖ అధికారులతో సమావేశం ఏర్పాటు చేసి బ్యాంకు రుణాలు అందకపోవడానికి కారణాలను క్షేత్ర స్థాయిలో బ్యాంకుల నుంచి సేకరించి అందజేయాలని ఆదేశించారు. దీంతో గురువారం నుంచి శనివారం వరకు మండల వ్యవసాయాధికారులు వారి పరిధిలోని బ్యాంకులను సందర్శించి రైతుల కిచ్చిన రుణాల వివరాలను తెలుసుకోవడంతో పాటు రుణాలు అందించడంలో బ్యాంకుల నుంచి వచ్చే సమస్యలను తెలుసుకుని కలెక్టర్‌కు నివేదించనున్నారు. ఈ మేరకు సంబంధిత ఆదేశాలను జిల్లా వ్యవసాయ శాఖ జేడీ లీలావతి మండల వ్యవసాయాధికారులకు పంపించారు. ఇందుకు బ్యాంకర్లందరూ వ్యవసాయాశాఖ సిబ్బందికి సహకరించాలని జేడీ కోరారు.

తాజాగుడ్లను స్వీకరించండి: డీఈఓ

విజయనగరం బాబామెట్ట, న్యూస్‌టుడే: జిల్లాలోని మధ్యాహ్న భోజన పథకం అమలు జరుగుతున్న పాఠశాలలకు గుడ్లను ఆగస్టు 1వ తేదీ నుంచి రాష్ట్రంలోని ఏజెన్సీల నుంచి సరఫరా చేస్తున్న వాటికి తీసుకొనేముందు నాణ్యమైన,తాజా గుడ్లను మాత్రమే తీసుకోవాలని డీఈఓ ఎస్.అరుణ కుమారి కోరారు. జిల్లాలోని అన్ని మండలాల ఎంఇఓలు, ప్రధానోపాధ్యాయులు ఈవిషయం గమనించాలన్నారు. ఈ మేరకు పూర్తి వివరాలతో కూడిన వర్తమానాలను పంపిస్తున్నట్లు ఆమె తెలిపారు.

నచ్చినట్లు 'సర్దు'కుంటున్నారు..

(మొదటి పేజీ తరువాయి)ఉపాధ్యాయులకు చోటు కల్పించి సబ్జెక్టు ఉపాధ్యాయుల కొరత లేకుండా చేయాలన్నది దీని ఉద్దేశం. మండలాన్ని యూనిట్‌గా చేసుకుని ప్రక్రియను చేపట్టాలి. అప్పటికీ చాలకపోతే సమీప మండలాలకు ఉపాధ్యాయులను కేటాయించాలనే ఉత్తర్వులున్నాయి. ఎంఈఓలు, ప్రధానోపాధ్యాయులకే పూర్తిగా వదిలేశారు. దీనిపై పర్యవేక్షణ లేకపోవడంతో సమస్యలు ఉత్పన్నమవుతున్నట్లు ఉపాధ్యాయులు ఆరోపిస్తున్నారు. ఒక్కొక్కరికో విధంగా చేస్తున్నట్లు ఆరోపణలున్నాయి. వీరి నిర్వాకం వల్ల జీతాలకు ఇబ్బందులు తలెత్తుతున్నట్లు ఉపాధ్యాయులు పేర్కొంటున్నారు. తెలుగు, హిందీ, జీవశాస్త్రం సబ్జెక్టుల్లో పోస్టులు తక్కువ కావడంతో సమస్యకు దారితీస్తుంది. పండిత ఉపాధ్యాయులకు వీరికి బదిలీలు జరిగినా రిలీవ్ చేయకపోవడంతో జీతాలకు నోచుకోని పరిస్థితి ఉంది. రాష్ట్రీయ ఉపాధ్యాయ పండిత పరిషత్తు (ఆర్‌యూపీపీ) నాయకులు బి.గోవిందనాయుడు విద్యాశాఖ దృష్టికి తీసుకొచ్చారు

నిబంధనలివీ..: ● హేతుబద్ధీకరణ నేపథ్యంలో అప్‌గ్రెడేషను జరిగిన యూపీ పాఠశాలల్లో పోస్టులు మంజూరు లేవు. ఇక్కడ ఉపాధ్యాయులు సర్దుబాటు చేయాలి. జిల్లాలో ఇలా 12 పాఠశాలల్ని ఉన్నత పాఠశాలలుగా మారాయి. ఇక్కడ జూనియర్లకు, విల్లింగ్ ఉంటే సీనియర్లకు అవకాశం కల్పించాలి.● ఎస్జీటీల్లో బీఎస్సీ బీఎడ్ ఉన్నా సబ్జెక్టు ఉపాధ్యాయులుగా సర్దుబాటు చేయవచ్చు.

● బదిలీల్లో సబ్జెక్టు ఉపాధ్యాయులు మంచి ప్రదేశాల కోసం యూపీ పాఠశాలలకు వెళ్లిపోయారు. వీరిని ఉన్నత పాఠశాలలకు చేయాలి.

● ప్రక్రియలో ఎనిమిది సంవత్సరాలు పూర్తి, హేతుబద్ధీకరణ, పదోన్నతులు పొందిన వారిని రిలీవ్ చేసిన తరువాతే చేయాలి.

తప్పిదాలివే...: ● డీఈఓ పూల్‌లో ఉన్న పది మంది పండితులు, 26 మంది పీఈటీలను చేశారు. వీరికి చేసిన ప్రదేశాలు పాఠశాల సహాయకులవి కావడంతో ఖజానాలో జీతాలు నిలిచిపోయాయి.● పండితుల కొరతతో కొప్పెర్ల యూపీ పాఠశాల హిందీ పండిత ఉపాధ్యాయినికి ప్రక్రియ క్రమంలో పతివాడ, పశుపాంలో గ్రేడ్-2 గా ఒక్కోపాఠశాలలో మూడురోజుల పాటు చేయాలని నిర్దేశించారు. దత్తి ఉన్నతపాఠశాల ఎల్పీ హిందీ పోస్టు అప్‌గ్రెడేషనులో పోయింది. అక్కడ ఉపాధ్యాయినికి పని విధానంలో రెండు చోట్ల పని చేయాలిని సూచించారు. ప్రస్తుతం ఆమెకు జీతం లేదు.

● పశుపాం పాఠశాలలో ఎల్పీ హిందీ పోస్టు అప్‌గ్రేడ్ అయింది. ఆమె బదిలీల్లో పి.రేగ కోరుకుంది. రిలీవ్ చేయకపోవడంతో ఆమెకు జీతం బిల్లు పెట్టలేదు.. బొబ్బిలి మండలం మెట్టపల్లి పాఠశాలలో ఎల్పీ తెలుగు. పోస్టులో బదిలీ కావాల్సిన ఉపాధ్యాయినిని రిలీవ్‌చేయక పోవడంతో జీతం సమస్యగా మారింది.● గరివిడి మండలం కోనూరు హిందీ ఎల్పీ.ఉపాధ్యాయుడు కుమిలి పాఠశాలలో ప్రదేశాన్ని కోరుకున్నాడు. రిలీవ్ చేయలేదు. జీతం బిల్లు పెట్టలేదు. గరివిడి ఉన్నతపాఠశాలలో ఎల్పీని తోంద్రంగిలో వేశారు. దగ్గర ఉన్న కోనూరు పాఠశాలలో వేసి రిలీవ్‌చేసే అవకాశముంది. చీపురుపల్లి మండలం దేవరపొదిలాం హిందీ పండితుడిని శ్రీకాకుళం సమీపంలో ఉన్న పెదనడిపల్లి పాఠశాలకు నియమించారు.● నెల్లిమర్ల మండలం జర్జాపేట పాఠశాలలో హిందీ పాఠశాల సహాయకులు లేరు. 18 నెలల సర్వీసున్న రెడ్డికంచేరు పాఠశాలకు చెందిన ఉపాధ్యాయిని బదిలీలో కోరుకుంది. ప్రాధాన్యత కేటగిరీలో ఆమెకు అవకాశం వచ్చినా రిలీవ్‌చేయలేదు. ● ఎల్.కోట కల్లెపల్లిరేగలో 420 విద్యార్థులున్నారు. వావిలపాడు ఎస్.ఎ., హిందీ ఉపాధ్యాయుడు ఆ ప్రదేశాన్ని కోరుకున్నాడు. వావిలపాడులో రిలీవ్ చేయలేదు. రేగలో బదిలీ కోరుకున్న ఉపాధ్యాయుడిని ముందుగా రిలీవ్ చేశారు. దీంతో ఎల్పీ కూడా లేనిపరిస్థితి ఏర్పడింది.

పండిత ఉపాధ్యాయుల కొరతతో ఇబ్బంది

పండిత ఉపాధ్యాయుల కొరత ఉంది. దీంతో సర్దుబాటుకు ఇబ్బంది ఉంది. మెరకముడిదాం, మెంటాడ మండలాల్లో శివారు గ్రామాల్లో ఉపాధ్యాయుల కొరత నెలకొంది. ప్రధానోపాధ్యాయులు ఎంఈఓలను సమావేశాల్లో సర్దుబాటు వివరాలు కోరాం. ఇప్పటికే క్షేత్రస్థాయిలో కొన్నిచోట్ల చేసినట్లు మా దృష్టికి వచ్చింది. లోపాలుంటే సరిచేసి చర్యలు తీసుకుంటాం.

- ఎస్.అరుణకుమారి, జిల్లా విద్యాశాఖాధికారిణి.

'స్థాయి మరిచి ఆరోపణలు చేయడం తగదు'

విజయనగరం క్రీడలు, న్యూస్‌టుడే: వ్యాయామ ఉపాధ్యాయులు(పీడీ) వాసుదేవరావు స్థాయి మరిచి ప్రభుత్వ అధికారులపై విమర్శలు, ఆరోపణలు చేయడం తగదని పలు క్రీడా సంఘాల నాయకులు మండిపడ్డారు. బుధవారం కలెక్టరేట్ ప్రాంగణంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో స్కూల్‌గేమ్స్ కార్యదర్శి కోరాడ వెంకట ప్రభావతి మాట్లాడుతూ తొలుత సీతానగరంలో ఆర్చరీ ఎంపికలు కేటాయించడం జరిగిందని, అయితే ఐటీడీఏ పీవో, విద్యాశాఖ అధికారిణి సూచనల మేరకు పార్వతీపురానికి ఆర్చరీ ఎంపికలను మార్చడం జరిగిందన్నారు. ఆర్చరీలో గిరిజన విద్యార్థులు అధికంగా ఉన్నందున వారి సౌలభ్యం కోసం వేదికను మార్చాల్సి వచ్చిందని, అయితే వ్యాయామ ఉపాధ్యాయులు వాసుదేవరావు తన సొంత ప్రయోజనాల కోసం ఉన్నతాధికారులపై వ్యాఖ్యలు చేయడం సరికాదన్నారు. వాసుదేవరావు చేసిన వ్యాఖ్యలపై క్రీడా సంఘాలు సైతం తప్పు పడుతున్నాయన్నారు. ఈ సమావేశంలో వ్యాయామ ఉపాధ్యాయ సంఘం కార్యదర్శి డీటీ గాంధీ, ఒలింపిక్ సంఘం కార్యదర్శి సీహెచ్ వేణుగోపాలరావు, పీడీ తవిటయ్య తదితరులు పాల్గొన్నారు.

రెండు కేజీబీవీల్లో ఇంటర్ విద్య

(మొదటి పేజీ తరువాయి) చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. ఆయా మండలాల్లో ఏర్పాటు విషయమై అధికారులు ఎమ్మెల్యే కొండపల్లి అప్పలనాయుడుకు సంప్రదించనున్నారు. 2017-18 విద్యాసంవత్సరంలోనే ప్రవేశాలు నిర్వహించేందుకు చర్యలు తీసుకోవాలని సూచించినట్లు ఎస్ఎస్ఏ పీడీ లక్ష్మణరావు 'న్యూస్‌టుడే'కు తెలిపారు. ప్రజాప్రతినిదుల ఆమోదం అనంతరం దరఖాస్తులు స్వీకరిస్తామన్నారు.

సీపీఎస్‌ను రద్దు చేయాలి: ఎస్టీయూ



డిమాండ్ చేస్తున్న ఎస్టీయూ నాయకులు

విజయనగరం బాబామెట్ట, న్యూస్‌టుడే : సెప్టెంబరు 1న విజయవాడలో జరగనున్న మిలియన్ మార్చ్‌కు ఏపీ గిరిజన ఉపాధ్యాయ సంఘం మద్దతు ప్రకటించింది. సీపీఎస్ విధానాన్ని పూర్తిగా రద్దు చేయాలన్న ఏకైక డిమాండుతో తలపెట్టిన ఈ మహత్తర కార్యక్రమం విజయవంతం కావాలని ఆకాంక్షిస్తూ మద్దతు తెలుపుతున్నామని జిల్లా అధ్యక్షుడు అడ్డూరి పైడితల్లి దొర తెలిపారు. అమర్‌నాథ్, జయన్న, సత్యన్నారాయణ, అప్పారావు, బంగారుదొర తదితరులు పాల్గొన్నారు.

ఆరోగ్య పథకాలపై విద్యార్థులకు అవగాహన అవసరం



మాట్లాడుతున్న ఎన్టీఆర్ వైద్య సేవ ట్రస్టు జిల్లా ప్రబంధకులు రమేష్‌బాబు

విజయనగరం రింగు రోడ్డు, న్యూస్‌టుడే: ప్రభుత్వం అందిస్తున్న వైద్య ఆరోగ్య పథకాలపై విద్యార్థులు అవగాహన కలిగి ఉండాలని, తద్వారా వ్యాధిగ్రస్తులకు ఆరోగ్య సేవల్లో తోడ్పాటునందించవచ్చునని ఎన్టీఆర్ వైద్య సేవ ట్రస్టు జిల్లా ప్రబంధకులు ఎన్.రమేష్‌బాబు సూచించారు. బుధవారం ప్రభుత్వం ఆధ్వర్యంలో ట్రస్టు పర్యవేక్షణలో అందుతున్న వైద్య సేవలు ఆరోగ్యశ్రీ, ఈహెచ్ఎస్, ఆరోగ్య రక్ష, జరల్నిస్టుల వైద్య చికిత్సలు తదితర అంశాల గురించి విద్యార్థులకు అవగాహన కల్పించారు. ఈ వైద్య సేవలపై ఏమైనా అభ్యంతరాలు ఉంటే 104 టోల్ ఫ్రీ నెంబర్‌లో ఫిర్యాదు చేయవచ్చునని సూచించారు. ఈ కార్యక్రమంలో ఆరోగ్య మిత్ర మహేష్, కళాశాల సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

దివ్యాంగ బాలల పౌష్టికాహారానికి విరాళం

గరివిడి, న్యూస్‌టుడే: గరివిడి ఫేకర్ సంస్థ అధీనంలోని ఉమెన్ అండ్ చైల్డ్ వెల్ఫేర్ సెంటర్ నిర్వహణలో ఉన్న ప్రత్యేక పాఠశాలల్లో చదువుతూ వసతి పొందుతున్న దివ్యాంగ బాలలకు పౌష్టికాహారం కోసం లయన్స్ రీజనల్ ఛైర్మన్ వి.సూర్యనారాయణ(తాళ్లరేవు) తన వంతుగా రూ.లక్ష విరాళాన్ని అందించి ఉదారతను చాటుకున్నారు. ప్రత్యేక పాఠశాలల దివ్యాంగ బాలలకు ఏడాదిలో 13 రోజుల చొప్పున మూడేళ్ల పాటు మంచి పౌష్టికాహారం అందించేందుకు ఈ విరాళం ఇస్తున్నట్టు ఆయన తెలిపారు. ఈ విరాళాన్ని చెక్కు రూపంలో గరివిడి ఫేకర్ సీఈ ఎం.ఎస్.ఎస్.శర్మకు అందజేశారు. సూర్యనారాయణ ఔదార్యాన్ని అభినందిస్తూ శ్రీరాంనగర్ లయన్స్‌క్లబ్ ఆయనను సత్కరించింది. ఈ కార్యక్రమంలో లయన్స్ డిస్ట్రిక్ట్ గవర్నర్ డీఎస్ఎస్‌వీ వర్మ, రీజనల్ ఛైర్మన్ టి.కమలాకరరావు, జోనల్ ఛైర్మన్ ఎంవీఎన్ రాజు, రీజనల్ కార్యదర్శి జి.రామకృష్ణ, శ్రీరాంనగర్ లయన్స్ క్లబ్ అధ్యక్షుడు టి.వి.రమణరావు పాల్గొన్నారు.



రూ.లక్ష చెక్కును అందజేస్తున్న సూర్యనారాయణ



ప్రభుత్వ జూనియర్ కళాశాల ముందు తారురోడ్డుపై పరిస్థితి

ఎస్.కోటను ముంచేసింది

● కుళ్లుకోనేరు గండితో రోడ్డుపైకి చేరిన నీరు ● నిలిచిపోయిన రాకపోకలు



సర్వేపల్లి పాఠశాలలోకి చేరిన వరద నీరు

శృంగవరపుకోట, న్యూస్‌టుడే: శృంగవరపుకోట పట్టణంలో బుధవారం సాయంత్రం కురిసిన భారీ వర్షం పట్టణాన్ని అతలాకుతలం చేసింది. సాయంత్రం 4.30 గంటల ప్రాంతం నుంచి సుమారు గంటన్నర పాటు కురిసిన వర్షానికి వరద నీరు పట్టణాన్ని ముంచెత్తింది. తహసీల్దార్ కార్యాలయం వద్ద 9.56 సెం.మీ. వర్షపాతం నమోదైంది. విశాఖ-అరకు రోడ్డులో మోకాలి లోతు నీరు చేరడంతో రాకపోకలకు తీవ్ర అంతరాయం కలిగింది. పుణ్యగిరిగెడ్డ పొంగి పొర్లడంతో పలు కాలనీలు, వీధులు, రోడ్లు జలమయమయ్యాయి. పుణ్యగిరి గెడ్డ నీరు భారీగా రావడంతో శ్రీనివాసాకాలనీలో రోడ్లపై మోకాలిలోతు నీరు వచ్చింది. ఎరుకులపేట వద్ద గెడ్డనీరు పొంగి రోడ్డు మీదకు రావడంతో ఇళ్లల్లోకి చేరింది. ఈ రోడ్డులో ఉన్న ప్రైవేటు పాఠశాల విద్యార్థులు ఇళ్లకు వెళ్లడానికి తీవ్ర అవస్థలు పడ్డారు. ఈ రోడ్డులో పలు ఇళ్లలోకి నీరు చేరింది. షిర్డీసాయి ఆలయం వెనుక ఉన్న కుళ్లుకోనేరులోకి భారీగా నీరు చేరడంతో గట్టుతెగి విశాఖ-అరకు రోడ్డుపైకి వచ్చింది. ఇక్కడ రాకపోకలు నిలిచిపోయాయి.

కూలిన భారీవృక్షం.. నిలిచిన రాకపోకలు: పట్టణంలో పందిర్పన్న కూడలికి సమీపంలో పాస్పేటు కంపెనీ సమీపంలో విశాఖ-అరకు రోడ్డుపై భారీవృక్షం నేలకూలింది. దీంతో వాహనాల రాకపోకలు నిలిచిపోయాయి. పోలీసులు రంగంలోకి దిగారు. ఈ సమయంలో అనంతగిరి ఘాట్‌రోడ్డులో రోడ్డు ప్రమాదానికి గురైన వ్యక్తిని అంబులెన్సులో తీసుకువస్తున్నారు. రాకపోకలు నిలిచిపోవడంతో ఏం చేయలేక తీవ్ర అవస్థలు పడ్డారు. తహసీల్దార్ ఎం.అరుణకుమారి, ఆర్.ఐ. సన్యాశినాయుడు, పంచాయతీ ఈఓ సత్యనారాయణలు ఎరుకులపేట, విశాఖ-అరకు రోడ్లలో నీరు చేరిన వీధులను, ఇళ్లను పరిశీలించారు. గెడ్డ ఆక్రమణలు తీయకపోవడం వల్ల ఏటా ఇదే అవస్థలు పడుతున్నామని బాధితులు వాపోతున్నారు. సీపీఐ జిల్లా కార్యవర్గ సభ్యుడు మద్ది కృష్ణ మాట్లాడుతూ ఈ గెడ్డ ఆక్రమణలు అప్పటి కేంద్రమంత్రి పురందేశ్వరి, రాష్ట్రమంత్రి బొత్స సత్యనారాయణ, ప్రస్తుత ఎమ్మెల్యే లలితకుమారి, కలెక్టరు, ఆర్డీఓ, సంయుక్త కలెక్టరులు వచ్చి చూసి వెళ్లడం తప్ప ఆక్రమణలు తొలగించలేదన్నారు. భారీవర్షం పడిన ప్రతిసారి బాధితులు ఇబ్బందులు పడుతూనే ఉన్నారు.

కొత్తవలసలో 7.3ఎం.ఎం. వర్షపాతం నమోదు

విజయనగరం అర్బన్, న్యూస్‌టుడే: జిల్లాకు భారీ వర్షాలు, పిడుగులకు సంకేతాలు వచ్చినప్పటికీ రెండు మండలాల్లోనే ఎక్కువ వర్షపాతం నమోదైంది. 16 మండలాల్లో పిడుగులకు హెచ్చరికలు జారీచేసినా ఎక్కడా ఘటనలు చోటుచేసుకోలేదు. జిల్లావ్యాప్తంగా 1.0 ఎం.ఎం. వర్షపాతం నమోదైంది. కొత్తవలసలో గరిష్ఠంగా 7.3, భోగాపురంలో 5.2 ఎం.ఎం. వర్షపాతం నమోదైంది.



ఎరుకులవీధిలో ఇంటిముందు నిలిచిపోయిన నీరు



వృక్షం కూలడంతో నిలిచిపోయిన రాకపోకలు



చెట్టు అవల ఉన్న రోగిని ఇవతలకు మోసుకువస్తున్న స్థానికులు



మోకాలి లోతు నీటిలో వెళ్తున్న విద్యార్థినులు

పురస్కారం



విజయవాడలో తుమ్మలపల్లి కళాక్షేత్రంలో జరిగిన వ్యవహారికభాష దినోత్సవ కార్యక్రమంలో ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు చేతుల మీదుగా గిడుగు రామ్మూర్తిపంతులు స్మారక పురస్కారాన్ని పార్వతీపురానికి చెందిన కథకుడు మల్లిపురం జగదీశ్వరరావు అందుకున్నారు. గిరిజనుడిగా గిరిజనుల సమస్యలను, వారి జీవనాన్ని ఉత్తరాంధ్ర మాండలికంలో అక్షరబద్ధం చేస్తున్నందుకు ఈయనకు ప్రభుత్వం గిడుగు రామ్మూర్తి పురస్కారంతో సత్కరించింది.. చిత్రంలో ఉపసభాపతి మండలి బుద్ధప్రసాద్, సాంస్కృతిక వ్యవహారాల శాఖ మంత్రి అఖిలప్రియ ఉన్నారు.

–న్యూస్‌టుడే,పార్వపురం

పరిశ్రమలకు అనుమతులు వేగంగా మంజూరు చేయాలి

విజయనగరం కోట, న్యూస్‌టుడే: జిల్లాలో పరిశ్రమలకు అనుమతులు వేగంగా మంజూరు చేయాలని కలెక్టరు వివేక్‌యాదవ్ కోరారు. బుధవారం సాయంత్రం తన కార్యాలయంలో ఆయన జిల్లా పరిశ్రమల ప్రోత్సాహక మండలి సమావేశం నిర్వహించారు. ఏకగవాక్ష విధానంలో అన్ని శాఖల అధికారులు అనుమతులు మంజూరు చేయాలని, అనుమతులు ఇవ్వకపోతే ఎందుకు ఇవ్వలేకపోతున్నామో స్పష్టంగా చెప్పాలని కోరారు. గత నెల రోజుల వ్యవధిలో 18 పరిశ్రమల ఏర్పాటుకు అనుమతిస్తున్నట్లు కలెక్టరు ప్రకటించారు. జిల్లాలో మినరల్స్ దరఖాస్తులను వారం రోజుల్లో పరిష్కరించాలని కలెక్టరు రెవెన్యూ అధికారులను ఆదేశించారు. పాలిటెక్నిక్ విద్యార్థులకు పరిశ్రమల్లో ప్రాక్టికల్స్ నిర్వహించేలా ఏర్పాటు చేయాలని ఆయన కోరారు. జిల్లాలో అనుమతులు లేకుండా వెలసిన లేఅవుట్ల వివరాలను వెంటనే అందజేయాలని కలెక్టరు ఉడా అధికారులను ఆదేశించారు. పరిశ్రమల కేంద్రం జీఎం ఉదయ్ భాస్కర్, ఏపీఐఐసీ జీఎం యతిరాజులు, జిల్లా పంచాయతీ అధికారి సత్యనారాయణ, ఆర్డీఓలు శ్రీనివాసమూర్తి, సుదర్శనదొర తదితరులు పాల్గొన్నారు.

రోడ్లకు నిధులెన్నో తేలిపోతుంది

● నేడు ఐటీడీఏ పీవోలు, విభాగాధిపతులతో సమావేశం

పార్వతీపురం, న్యూస్‌టుడే : గిరిజనప్రాంతాల్లో రహదారి సౌకర్యాన్ని మెరుగుపరిచేందుకు వీలుగా జాతీయ గ్రామీణ ఉపాధిహామీ పథకం నిధులు వినియోగించుకొనేందుకు గిరిజనసంక్షేమశాఖ యోచన చేస్తోంది. ఇందులో భాగంగా రాష్ట్రంలోని అన్ని సమగ్ర గిరిజనాభివృద్ధి సంస్థల నుంచి ప్రతిపాదనలు కోరింది. ఎంత మొత్తంలో నిధులు అవసరమో నిర్ధారించి ప్రతిపాదనలు సమర్పించారు. అయితే. . ఇంజనీరింగు ఉన్నతాధికారుల ఆలోచనలకు, డివిజను స్థాయి ఇంజనీరింగు అధికారుల ఆలోచనలకు మధ్య ఈ రహదారులు ఊగిసలాడుతున్నాయి. ఉపాధిహామీ పథకంలో 40శాతం వస్తువినియోగ మొత్తం ఉంటుంది. ఆమొత్తాన్ని మినహాయించి ప్రతిపాదనలు పంపించాలని ఉన్నతస్థాయిలో కోరుతున్నారు. దీంతో పలుసార్లు ప్రతిపాదనలు పంపించడం, మళ్లీ వాటిని మార్పులు చేస్తుండడంతోనే కాలం గడుస్తుంది. వర్షాకాలం కావడం వల్ల పనులు ప్రారంభం కాని పరిస్థితులు కావడం వల్ల ఇబ్బందులు లేవు కానీ, వ్యవసాయపనులు పూర్తయిన తర్వాత రహదారి పనులు ప్రారంభించేందుకు అనువైన వాతావరణం ఉంటుంది. ఎంత మొత్తం అవసరమనే విషయాన్ని నిర్ధారించేందుకు ఐటీడీఏ పీవోలు, గిరిజనసంక్షేమ కార్యనిర్వాహక ఇంజనీర్లతో అమరావతిలో గురువారం సమావేశం జరుగుతుంది. ఏప్రాంతానికి ఎన్నెన్ని నిధులు అవసరమో.. తుదినిర్ణయం తీసుకొనే వీలుందని భావిస్తున్నారు.

వ్యవసాయ రుణ లక్ష్యాలపై ఆరా

లక్కవరపుకోట, న్యూస్‌టుడే: రైతులకు రుణాలు ఇవ్వడంలో లక్ష్యాలను చేరుకోకపోవడం గురించి కలెక్టరు సూచన మేరకు జిల్లా అంతటా గురువారం నుంచి పరిశీలన చేపడుతున్నట్లు వ్యవసాయశాఖ సంయుక్త సంచాలకులు లీలావతి తెలిపారు. బుధవారం ఆమె లక్కవరపుకోట మండలం నర్సంపేట గ్రామం వచ్చారు. ఈ సందర్భంగా విలేకరులతో మాట్లాడారు. రైతులకు ఈ ఏడాది రూ.1295 కోట్ల వ్యవసాయ రుణాలు అందించాలని లక్ష్యంగా చేసుకున్నామని ఇంతవరకు రూ.610 కోట్లు ఇచ్చినట్లు చెప్పారు. లక్ష్యాలు చేరుకోలేకపోవడానికి కారణాలు, సమస్యల గురించి కలెక్టరు పరిశీలన చేయమన్నారని ఈ మేరకు గురువారం నుంచి వ్యవసాయశాఖ అధికారులు, సిబ్బంది అదే పనిలో నిమగ్నమై ఉంటారన్నారు. ప్రతి బ్యాంకు నుంచి వివరాలు సేకరిస్తామన్నారు. నివేదిక వచ్చిన అనంతరం కలెక్టరు ఆదేశాల మేరకు చర్యలు ఉంటాయన్నారు. కౌలు రైతులు, సాగు ధ్రువీకరణ పొందిన రైతులకు రూ.8 కోట్ల రుణాలు ఇచ్చినట్లు చెప్పారు. జిల్లాలో అన్నిరకాల పంటలు కలిపి 1.92 లక్షల హెక్టార్లలో సాగు చేయాల్సి ఉందని ఈ ఏడాది 1.20 లక్షల హెక్టార్లలో సాగు చేస్తున్నారని చెప్పారు. వరి లక్ష్యం 1.18 హెక్టార్లు కాగా 68 హెక్టార్లలో నాట్లు పడ్డాయన్నారు. మరో 30 హెక్టార్లలో నాట్లు పడే అవకాశం ఉందన్నారు. జిల్లాలో 1295 టన్నుల సూక్ష్మపోషకాలు రైతులకు పంపిణీ చేశామన్నారు. రైతులు కోరితే తెలికపాటి విత్తనాలు సరఫరా చేయడానికి సిద్ధంగా ఉన్నామన్నారు.

ఈఎస్ఐ సంచాలకునిగా రామకోటి



రామకోటి

విశాఖపట్నం(మర్రిపాలెం), న్యూస్‌టుడే : విశాఖలోని మర్రిపాలెం వుడాలేఅవుట్‌లోని కార్మిక రాజ్యబీమా సంస్థ ప్రాంతీయ కార్యాలయంలో ప్రస్తుత సహాయ సంచాలకునిగా పని చేస్తున్న బి.రామకోటి సంచాలకునిగా పదోన్నతి పొందారు. ఈ మేరకు బుధవారం అధికారిక ఉత్తర్వులు అందాయని ఆయన తెలిపారు. గతేడాది జూన్ నుంచి ఇక్కడి కార్యాలయంలో ఆయన జేడీగా పని చేస్తున్నారు.

ఊరూరా పశుగ్రాస క్షేత్రాలకు నిధులు

దేవాడ(కొత్తవలస), న్యూస్‌టుడే: జిల్లాలో చేపట్టిన 'ఊరూరా పశుగ్రాస క్షేత్రాలు' కార్యక్రమం కింద పశుగ్రాస క్షేత్రాలు పెంచుతున్న రైతులకు చెల్లింపులు మొదలు అయినట్లు పశుసంవర్ధకశాఖ జిల్లా సంయుక్త సంచాలకులు డాక్టరు సింహాచలం చెప్పారు. ఇప్పటివరకు రూ.46.70 లక్షలు నేరుగా సంబంధిత రైతుల బ్యాంకు ఖాతాలకు జమ అయినట్లు తెలిపారు. కొత్తవలస మండలం దేవాడలోని పశుగ్రాస క్షేత్రాన్ని మండల పశువైద్యాధికారి డాక్టరు అరుణతో కలిసి బుధవారం పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన విలేకరులతో మాట్లాడారు. జిల్లాలో 1291 ఎకరాల్లో పశుగ్రాస క్షేత్రాలు పెంచడానికి ఇంతవరకు అనుమతులు ఇచ్చామని చెప్పారు. ఇందులో 277 ఎకరాల్లో పశుగ్రాస కనుపులు నాటారని తెలిపారు. ఈ సీజన్‌లో మొత్తం 1,500 ఎకరాల్లో క్షేత్రాలు ఏర్పాటు చేయాలన్నది లక్ష్యం కాగా ఇప్పటికి 1,470 ఎకరాలు గుర్తించామన్నారు.

దేవస్థానం ఆక్రమణలు తొలగింపు

విజయనగరం కంటోన్మెంట్, న్యూస్‌టుడే: దేవాదాయ ధర్మాదాయ శాఖ పరిధిలోని విజయనగరం పట్టణంలోని కొత్తపేట మన్నార్‌రాజగోపాలస్వామి ఆలయానికి సంబంధించిన ఆక్రమణల భూములను ఆ శాఖ అధికారులు బుధవారం స్వాధీనం చేసుకున్నారు. ఆలయానికి దక్షిణ ముఖంలోని టి.ఎస్.నెంబరు 944లో 5400 చదరపు అడుగుల స్థలంలో ఉన్న 10 దుకాణాలు, ఒక ఇంటిని ఆక్రమించారు. వీటిని జేసీబీతో కూల్చి స్వాధీనం చేసుకున్నారు. ఈ ఆక్రమణలకు సంబంధించి ప్రభుత్వం ఇచ్చిన సూచనల మేరకు స్వాధీనం చేసుకున్నట్లు ఆ ఆలయ ఈవో రమణ తెలిపారు

